ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 102 పేజీలు: 12 వెల: 6.50

శ్రీనగర్ నుంచి ఇక హజ్ సర్వీసులు

అర్ధరాత్రి పారిపోయిన బంగ్లా మాజీ అధ్యక్షుడు 9లో

# తిరుగులేని సైనిక సత్తా

## శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిన భారత్ ఆర్మీ

## పాక్ మిస్సైల్, డ్రోన్‌లు మనముందు దిగదుడుపే..

## ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్

## ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో సైనికులతో ప్రధాని మోడీ

## ఎస్-400 ముందు నిలబడి సెల్యూట్ చేసిన ప్రధాని



మంగళవారం ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో సైనికులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

**అమృత్‌సర్, మే 13:** భారత్ మాతా కీ జై అనేది కేవలం నినాదం కాదని, దేశం కోసం తమ ప్రాణాలను అంకితం చేస్తామని మన సైనికులు చేసే ప్రతిజ్ఞ అని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. భారత్ మాతా కీ జై అనే నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని అన్నారు. భారత సైనికుల ధైర్య సాహసాల కారణంగా ఆపరేషన్ సిందూర్ విజయం ప్రతిధ్వనులు ప్రపంచ వ్యాప్తంగా వినబడుతున్నాయని మోడీ చెప్పారు. భారత సైనికులు కొట్టిన దెబ్బకు శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయని మోడీ వ్యాఖ్యానించారు. భారత క్షిపణులు, డ్రోన్లు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని, పాక్‌లో ఎక్కడకూడా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని మోడీ అన్నారు. పాక్ సైన్యానికి నిద్రలేని పరిస్థితి సృష్టించామన్నారు. భారత వైమానిక స్థావరాలపై దాడులు చేసేందుకు పాక్ నిరంతరం ప్రయత్నించిందని ఐతే సరిహద్దుల ఆవలే మన త్రివిధదళాలు ఆ దాడులను తిప్పికొట్టాయని తెలిపారు. పంజాబ్‌లోని జలంధర్ జిల్లాలో ఉన్న ఆదంపుర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన ఆయన, సైనికులతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మవిశ్వాసానికి కొత్త ప్రమాణాలను లిఖించిందన్న మోడీ, కేవలం 25 నిమిషాల్లో సరిహద్దు ఆవల ఉగ్ర స్థావరాలను కచ్చితంగా గురిచూసి కొట్టామని తెలిపారు. మన క్షిపణి రక్షణ వ్యవస్థ ముందు పాక్ డ్రోన్లు, క్షిపణులు, విమానాలన్నీ తుడిచిపెట్టుకు పోయాయన్నారు. మన త్రివిధదళాలు చూపిన సామర్థం ప్రపంచాన్ని నివ్వెరపరిచిందని తెలిపారు. మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఇచ్చే సమాధానం ఎలా ఉంటుందో పాక్‌కు అర్థమైందని మోడీ వెల్లడించారు. ఉగ్రదాడి జరిగితే నచ్చిన సమయంలో నచ్చినట్లు భారత్ ప్రతీకార దాడి చేస్తుందని మోడీ స్పష్టం చేశారు. ఉగ్రవాదులు, ఉగ్రవాదానికి మద్దతిచ్చే వారిని వేర్వేరుగా చూడమని అన్నారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్‌కు భారత్ ఎట్టిపరిస్థితుల్లోనూ తలొగ్గదని అన్నారు. త్రివిధదళాలు ఎవరి బాధ్యత వారు అద్భుతంగా నిర్వహించారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో మానవశక్తి, యంత్రశక్తి మధ్య అద్భుతమైన సమన్వయంతో పనిచేసినట్లు చెప్పారు. వీర సైని >>2

# సిబిఎస్ఇ టెన్త్‌లో బాలికల హవా


## మొత్తం 93.66% విద్యార్థుల ఉత్తీర్ణత

## విజయవాడ ప్రాంతంలో మెరుగైన ఫలితాలు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** సిబిఎస్ఇ పదో తరగతి ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఫలితాల్లో 93.66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, బాలికలే పైచేయి సాధించారు. గతేడాదితో పోలిస్తే 0.06 శాతం అధిక ఉత్తీర్ణత పొందారని అధికారులు వెల్లడించారు. 10, 12వ తరగతుల పరీక్షలను ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు సిబిఎస్ఇ విజయవంతంగా నిర్వహించింది. మార్చి 18న 10వ తరగతి పరీక్షలు ముగిశాయి. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు 16 లక్షలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 14 లక్షలకు పైగా విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. విజయవాడ ప్రాంతంలో అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారు. పరీక్షల కోసం సిబిఎస్ఇ భారత్‌తో పాటు విదేశాల్లోనూ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో భారత్‌లో 7,842 కేంద్రాలు, విదేశాల్లో 26 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. పరీక్షలను బోర్డు చాలా పకడ్బందీగా నిర్వహించింది.
రెగ్యులర్ విద్యార్థులు తప్పనిసరిగా స్కూల్ యూనిఫాం ధరించాలని, ప్రైవేట్ అభ్యర్థులు మరోక రంగు దుస్తులను ధరించాలని పలు మార్గదర్శకాలను విడుదల చేసింది. పరీక్షా రోజుల్లో విద్యార్థుల రాకపోకలు పెరిగినందున, దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిఐఎస్ఎఫ్ భాగస్వామ్యంతో ప్రత్యేక సౌకర్యాల చర్యలను తీసుకుంది. పదో తరగతి ఫలితాల్లోనూ విజయవాడ రీజియన్ అద్భుతాన్ని సృష్టించింది. 99.79 శాతంతో విజయవాడతో పాటు తిరువనంతపురం అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో బెంగళూరు 98.9, చెన్నై 98.71, పుణె 96.54 శాతం ఉన్నాయి. 12వ తరగతి ఫలితాలను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్( సిబిఎస్ఇ) విడుదల చేసింది. ఈ ఫలితాల్లో 88.39 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సంవత్సరం 12వ తరగతిలో 91 శాతం మంది >>2

# లిక్కర్ కేసు: బాలాజీ గోవిందప్ప అరెస్టు

**విజయవాడ,మే13 ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న బాలాజీ గోవిందప్పను సిట్ అధికారులు అరెస్ట్‌చేశారు. పక్కా సమాచారంతో మైసూరులో ఆయన్ను అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకు వస్తున్నారు. గోవిందప్ప భారతి సిమెంట్లు పూర్తి కాలపు డైరెక్టర్‌గా ఉన్నారు. మద్యం కుంభకోణం కేసులో విచారణకు హాజరుకావాలంటూ గోవిందప్పతో పాటు సిఎంఒ మాజీ కార్యదర్శి ధనుంజయరెడ్డి, మాజీ సిఎం జగన్ ఒఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డికి మూడు రోజుల క్రితం సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ ముగ్గురినీ విజయవాడ కమీషనరేట్‌లోని సిట్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకవాలని ఆదేశించారు. ఈ ముగ్గురూ నోటీసులను బేఖాతరు చేస్తూ విచారణకు గైర్హాజరయ్యారు. ఇప్పటికే వీరి ముందస్తు బెయిల్ పిటీషన్‌ను హైకోర్టు కొట్టేసింది. సుప్రీంకోర్టు సైతం అరెస్ట్ నుండి వీరికి మధ్యంతర రక్షణ ఇవ్వడానికి నిరాకరించింది. జగన్‌కు బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహనరెడ్డి అత్యంత సన్నిహితులు. మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేయడం, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలతో పాటు ధనుంజయరెడ్డి పాత్రఉంది. ముడుపులుగా ఎంత మొత్తం చెల్లించాలనే దానిపై ఈ >>2



## సాంకేతిక వినియోగంతో పన్ను ఎగవేతకు చెక్

## ఎర్రచందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు

## ఆదాయార్జన శాఖల సమీక్షలో సిఎం చంద్రబాబు

# 1.34 లక్షల కోట్ల ఆదాయం లక్ష్యం

**విజయవాడ,మే13,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఆదాయం మరింతగా పెంచేందుకు ఉన్న అనుకూలతలు, వేగంగా వృద్ధి చెందడానికి గల అవకాశాలపై ఆదాయార్జన శాఖలన్నీ లోతైనఅధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభ్యున్నతి, సంక్షేమం, అమరావతి నిర్మాణం, ప్రాజెక్టుల నిర్మాణ వీటన్నింటిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు కచ్చితంగా ఆదాయ లక్ష్యాలను నిర్దేశించుకోవాల్సి ఉందన్నారు. ఏయే ప్రభుత్వరంగ శాఖలపరంగా ఆదాయాన్ని పెంచుకోవడానికి అవకాశాలున్నాయో నిరంతర అధ్యయనం, అవగాహన అవసరమన్నారు. అంతిమంగా రాష్ట్ర ఆదాయం భారీఎత్తున పెరిగేలా చూడాలని అధికారులకు సిఎం సూచించారు. గడిచిన 30 ఏళ్ల ఆదాయ ఫలితాలను పరిశీలించి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం పెంచుకునేందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, సేవల రంగాలు ఎక్కువగా దోహదం చేస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. మంగళవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో శాఖల వారీ పురోగతిపై చర్చించారు. మరోవైపు బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందున్నప్పటికీ... పన్ను ఆదాయం ఆస్థాయిలో ఎందుకు లేదో అధికారులు దృష్టి పెట్టాలని... పన్ను ఎగవేతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల సమాచారంతో డేటా లేక్ ఏర్పాటు చేయాలని... ప్రతిశాఖకు ఏఐ బృందం ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు ఏఐ టూల్ ద్వారా సేవలు అందించేలా వచ్చే రెండు, మూడు నెలల్లో ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

**మద్యం సరఫరా, అమ్మకాల ట్రాకింగ్**

పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా రాష్ట్రంలో విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మద్యం విక్రయాలు పారదర్శకంగా జరిగేలా సరఫరా దగ్గర నుంచి అమ్మకం వరకు... ప్రతీది రియల్ టైమ్‌లో ట్రాక్ చేయాలని చెప్పారు. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రవాణా శాఖ ఆదాయం పెరుగుతుంటే... ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు తక్కువగా ఆదాయం వస్తోందని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. దీనికి కారణాలు అన్వేషించి వెంటనే, సరైన విధానాలను అవలంభించి ఆదాయం పెరిగేలా చూడాలని చెప్పారు. నెలవారీ లక్ష్యాలను అధిగమించేలా ఆదాయార్జన శాఖలు ప్రయత్నించాలని అన్నారు.

**ఎర్రచందనం నిల్వలపై సమగ్ర అధ్యయనం**

రాష్ట్రంలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వేల కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం మన >>2

# టిటిడిలో రేపటినుంచి మళ్లీ సిఫార్సు లేఖలపై దర్శనాలు

**తిరుమల, మే 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి విఐపి బ్రేక్ దర్శనాలతోబాటు ఆర్జితసేవల దర్శన టిక్కెట్ల జారీకి ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు తిరిగి పునరుద్ధరిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ పునరుద్ధరణ రేపటినుండి (ఈనెల 15వతేదీ) అమలులోకి వస్తుండగా భక్తులకు దర్శనాలు 16వతేదీ శుక్రవారం నుండి పున:ప్రారంభమవుతాయని టిటిడి ప్రకటించింది. అయితే శుక్రవారం శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అభిషేకసేవ నిర్వహించిన అనంతరం ఉదయం 8గంటలకు విఐపి బ్రేక్ దర్శనాలు అనుమతిస్తారు వారంలో గురువారం రోజుకూడా ఇదే సమయం అమలవుతుంది. మిగిలిన రోజుల్లో ఉదయం 5.30 గంటలనుండి 7.30గంటలలోపే విఐపి జనరల్ బ్రేక్ ముగించి ఆ తరువాత సామాన్యభక్తులను అనుమతిస్తారు. ఇక శ్రీవాణి బ్రేక్‌దర్శనాలు ఉదయం 10గంటలకు, దాతల దర్శనాలు ఉదయం 10.30గంటలకు, టిటిడి ఉద్యోగులు వారి కుటుంబసభ్యులు, విశ్రాంత ఉద్యోగులుకు ఉదయం 11గంటలకు బ్రేక్ దర్శనాలు అమలవుతాయి. ఈ నూతన దర్శనాల వేళలు ఈనెల 1వతేదీ నుండి అమల్లోకి >>2



# ఈతకు వెళ్లి ఐదుగురు చిన్నారుల గల్లంతు

## కడపజిల్లా మల్లేపల్లిలో విషాదం

**రాజంపేట అర్బన్, మే13, ప్రభాతవార్త:** వేసవి సెలవులను ఎంజాయ్ చేసేందుకు వచ్చిన ఐదుగురు చిన్నారులు ఓ చెరువులో గల్లంతైన విషాదకర సంఘటన కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం మల్లేపల్లి గ్రామంలో జరిగింది. మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. గల్లంతైన చిన్నారుల కోసం పెద్దఎత్తున గాలింపు జరుగుతోంది. గజఈతగాళ్లతో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని గాలిస్తున్నారు. పోలీసులు ప్రత్యేక యంత్రాన్ని పిలిపించి గాలింపు కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వేసవి సెలవుల కోసం తమ అవ్వగారి ఊరైన మల్లేపల్లికి ఆళ్లగడ్డ మండలం బోధన గ్రామానికి చెందిన చరణ్, (15), పార్థు, (12), జమ్మలమడుగు మండలం ఉప్పలపాడు చెందిన హర్ష( 12), మల్లేపల్లికి చెందిన దీక్షిత్, (12) కాశి నాయన మండలం మల్లేరు కొట్టాల గ్రామానికి >>2




మంగళవారం కల్లి తండాలో మురళి నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జగన్

## జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి

# జగన్ 25 లక్షల సాయం

## యుద్ధవీరులకు రూ. 50 లక్షలు ఇవ్వడం వైసిపి ప్రారంభించినదే

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ సిఎం

**గోరంట్ల మే 13 ప్రభాతవార్త:** పాకిస్తాన్‌పై చేపట్టిన సింధూర్ ఆపరేషన్‌లో దేశం ఒక వీరుణ్ణి కోల్పోయిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వీర జవాన్ మురళీనాయక్ కుటుంబానికి మాజీ సిఎం జగన్ పరామర్శ సందర్భంగా ఆసక్తికర ఘటన జరిగింది. జవాన్ ఫ్యామిలీకి రూ,50 లక్షలు ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి ఆయన థాంక్స్ చెప్పారు. అమర వీరుల కుటుంబాలకు రూ,50 లక్షలు ఇచ్చే కార్యక్రమం వైఎస్సార్సీ ప్రభుత్వం మొదలుపెట్టిందన్నారు. దాన్ని కొనసాగిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తరఫున రూ.25 లక్షలు ప్రకటించిన ఆయన జవాన్ తల్లిదండ్రులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన గోరంట్ల మండలంలోని కల్లి తండాకు చెందిన మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బెంగళూరు విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన గోరంట్ల మండలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మండలములోని జాతీయ రహదారి పాలసముద్రం క్రాస్ వద్ద నుంచి కల్లి తాండ వరకు అడుగడుగునా జగన్మోహన్ రెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో గట్టి బందోబస్తు మధ్య కల్లి తండాకు చేరుకున్న జగన్మోహన్ రెడ్డి మురళి నాయక్ నివాసం ముందుకు చేరుకొని తల్లిదండ్రులను పరామర్శిస్తూ వీరమరణం పొందిన మురళి నాయక్ భౌతికంగా మనకు దూరమైన మా గుండెల్లో గూడు కట్టుకుని నిలిచిపోయాడని మీ కుటుంబానికి మేమంతా ఎల్లవేళలా అండగా ఉంటామని వారిలో మనోధైర్యాన్ని నింపారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుద్ధంలో మృతి చెందిన వీర సైనికులకు 50 లక్షల సాయం చేయాలనే ఆలోచన మా ప్రభుత్వ హయాం నుంచి పుట్టిందని ప్రస్తుత ప్రభుత్వం సైతం ఆ సంస్కృతిని >>2

# రాష్ట్రానికి 91 పెద్ద కంపెనీలు

## వేగవంతంగా యూనిట్ల స్థాపనకు యత్నాలు

## ఐటి, ఎలక్ట్రానిక్స్‌లో 5 లక్షల ఉద్యోగాలు లక్ష్యం

## నెలాఖరుకు 'మనమిత్ర' ద్వారా 400 రకాల సేవలు అందుబాటులోకి: మంత్రి లోకేష్



మంగళవారం ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల అధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా తమ సంస్థలను ఏర్పాటుచేయడానికి ముందుకు వచ్చిన పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరుచేసేందుకు ప్రతికంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటి హబ్ గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షిస్తూ ఇప్పటి >>2

# రాష్ట్రంలో స్థానికేతర కోటా మనకే

## వృత్తివిద్య, ఇంజనీరింగ్, డిగ్రీ కోర్సులకు వర్తింపు

## కీలక ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** వృత్తి విద్య, డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యాకోర్సుల్లో ప్రవేశాలకు ఇప్పటి వరకు అమలవుతున్న 15% స్థానికేతర (నాన్‌లోకల్), జనరల్ కోటా సీట్లను ఇక నుండి పూర్తిగా ఎపి వారికే కేటాయించనున్నారు. ఫలితంగా 2025-26 విద్యా సంవత్సరంలో స్థానికేతర కోటా 15% సీట్లనూ రాష్ట్ర విద్యార్థులే పొందనున్నారు. ఇప్పటి వరకు ఈ సీట్లలో తెలంగాణకు చెందిన వాటికి అవకాశం కల్పిస్తుండగా, ఇక నుండి ఈ సీట్లకు పోటీ పడటానికి తెలంగాణ. ఇతర రాష్ట్రాల వారికి అవకాశం ఉండదు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఉన్నత విద్య వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలు, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిబంధనల్లో స్థానిక, స్థానికేతరను స్పష్టం చేస్తూ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సోమవారం వేర్వేరుగా మూడు ఉత్తర్వుల (జిఓ 20,21,22)ను జారీ చేశారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం అక్కడి వర్సిటీల్లోని 15% కోటాలో ఏపీ వారికి అవకాశం లేకుండా ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం సైతం ఇక్కడి వర్సిటీల్లో >>2

14-5pg2exHMNWJQE.qxd:14-5pg2exHMNWJQE.qxd 01/01/01 9:02 AM Page 1



# 1.34 లక్షల కోట్ల ఆదాయం లక్ష్యం

>> రాష్ట్రానికి మాత్రమే సొంతమని... దీనిని విక్రయించడం ద్వారా పెద్ద ఎత్తున ఆదాయం ఆర్జించవచ్చన్నారు. రాష్ట్రంలో ఎన్ని టన్నుల ఎర్రచందనం నిల్వలు ఉన్నాయి...వాటి విలువ ఎంత అనేదానిపై కమిటీ స్పష్టమైన నివేదిక ఇవ్వాలని చెప్పారు.

**29 శాతం అధికంగా ఆదాయార్జన లక్ష్యం**

వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, గనులు, అటవీ.. ఇలా అన్ని రకాల ఆదాయాలు కలిపి 202526 సంవత్సరానికి రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,34,208 కోట్లు ఆర్జించాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఇది గత ఏడాది కన్నా 29 శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి మే 11 వరకు వాణిజ్య పన్నులు, అటవీ ఆదాయంలో తగ్గుదల కనిపించగా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి అనూహ్యంగా ఆదాయం పెరిగింది. అటు, ఈ ఆర్థిక సంవత్సరం మే 11 వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆదాయం గతేడాది కన్నా 26 శాతం తగ్గింది. 202425లో ఇదే కాలానికి కేంద్రం నుంచి రూ.17,170 కోట్లు రాగా... ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చింది అని అధికారులు వివరించారు.

**కొత్త ఎక్సైజ్ పాలసీతో పెరిగిన ఆదాయం**

రాష్ట్రంలో కొత్తగా తీసుకువచ్చిన ఎక్సైజ్ పాలసీతో ఆదాయంలో వృద్ధి నమోదైంది. 2024-25లో రాష్ట్రానికి ఎక్సైజ్ ఆదాయం రూ.28,842 కోట్లు వచ్చింది. ఇది అంతకుముందు ఏడాది కన్నా 14.84 శాతం ఎక్కువ. అయితే దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్నాటకతో పోల్చుకుంటే ఏపిలో ఎక్సైజ్ ఆదాయం ఇప్పటికీ తక్కువగానే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో రాష్ట్రానికి రూ.2,116 కోట్ల ఆదాయం రాగా, ఈ ఏడాది మొత్తం ఎక్సైజ్ ద్వారా రూ.33,882 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్లు అధికారులు వివరించారు.

**హైదరాబాద్ లేని లోటు పూడ్చుకోవాలి**

తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నుంచే 75 శాతం ఆదాయం వస్తుందని.. మనకు అటువంటి అవకాశం లేనందున ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఏడాది కాలంలో తీసుకువచ్చిన పాలసీలను పటిష్టంగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర ఆదాయం పెరిగేలా చూడాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సొంత ఆదాయ వనరులు పెంచుకుని తన కాళ్లపై తాను నిలబడాల్సిన అవసరం ఉందని...అప్పుడే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు విరివిగా నిథులు ఖర్చు చేయగలం అని సిఎం అన్నారు. కేంద్ర సాయం, అప్పులుఅనేది ప్రాధమికశలో నిలబడేందుకు మాత్రమే ఉపయోగపడతాయని.. మంచి పనితీరు ద్వారా ఆయాశాఖల్లో ఆదాయం పెరిగే ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అధికారులకు స్పష్టం చేశారు. ఒకటి రెండు శాఖలు ఏడాది కాలంలో అనుకున్నంత పురోగతి సాధించలేదని.. ఆయా శాఖల పనితీరు మెరుపడాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు.



మంగళవారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో భేటీ అయిన రక్షణ దళాధిపతి జనరల్ అనిల్ చౌహాన్

# బాలాజీ గోవిందప్ప అరెస్టు

>> ముగ్గురు తరచూ హైదరాబాద్ తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు,డిస్టలరీల యజమానులతో సమావేశమయ్యేవారు అని సిట్ ఇప్పటికే తేల్చింది. మద్యం ముడుపుల సొమ్మును రాజ్ కెసిరెడ్డి వీరికి చేరవేస్తే,వీరు దాన్ని జగన్‌కు అందచేసేవారని ఇప్పటివరకూ అరెస్టైన నిందితులకు సంబంధించిన రిమాండ్ రిపోర్ట్‌ల్లో ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో మైసూరులో బాలాజీ గోవిందప్పను సిట్ అరెస్ట్ చేసింది.

# ఎంపి మిధున్ రెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టునే ఆశ్రయించాలని సుప్రీం కోర్టు ఆయనకు స్పష్టం చేసింది. గతంలో ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. అప్పటికే మద్యం కేసులో మిధున్ రెడ్డిని నిందితుడిగా చేర్చకపోవడం, అరెస్ట్ చేసే ఉద్దేశం లేదని ఏపీ ప్రభుత్వం చెప్పిన క్రమంలో ముందస్తు బెయిల్ పిటీషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

ప్రస్తుతం మిధున్ రెడ్డిని నిందితుడిగా చేర్చిన నేపథ్యంలో మెరిట్స్ ఆధారంగా మళ్లీ తాజాగా వాదనలు విని ముందస్తుబెయిల్‌పై నిర్ణయాన్ని వెల్లడించాలని హైకోర్టుకు సుప్రీం కోర్టు సూచించింది.

# రాష్ట్రంలో స్థానికేతర కోటా మనకే

>> తెలంగాణ వారికి అవకాశం లేకుండా ఉత్తర్వులు జారీ చేసింది. కన్వీనర్ కోటా సీట్లు 70%లో 85% సీట్లను స్థానికులకు కేటాయిస్తారు. స్థానికత ఏపీలో రెండు రీజియన్‌లుగా ఉంటుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం,శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రీజియన్‌లుగా దీన్ని నిర్ణయిస్తారు. ఉమ్మడి ఏపీ,విభజన అనంతరం 10 ఏళ్ళ పాటు ఆంధ్ర శ్రీ వెంకటేశ్వర,ఉస్మానియా రీజియన్లుగా సీట్ల భర్తీ చేపట్టగా..ఇప్పుడు ఉస్మానియా రీజియన్‌ను తొలగించారు. ఇక నుండి ఆంధ్ర,శ్రీవెంకటేశ్వర రీజియన్‌ల వారీగా మాత్రమే ఒట్లను భర్తీ చేయనున్నారు. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా,గుంటూఉ,ప్రకాశం జిల్లాలు,ఆంధ్ర రీజియన్(ఏయూ) పరిధిలో ఉంటాయి. ఇక్కడి విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులను ఏయూ రీజియన్‌కు లోకల్‌గా పరిగణిస్తారు.

స్థానికేతర కోటాకు అర్హులను గుర్తించారు.స్థానికేతర జనరల్‌కోటా 15% సీట్ల కేటాయింపునకు కొన్ని నిబంధనలు విధించారు. అవి ఇలా ఉన్నాయి.ఆంధ్ర వర్సిటీ రీజియన్ అభ్యర్థులు,శ్రీ వెంకటేశ్వర రీజియన్‌లో 15% సీట్లకు పోటీ పడొచ్చు. అలాగే శ్రీ వెంకటేశ్వర రీజియన్ విద్యార్థులు,ఆంధ్ర రీజియన్‌లో 15% స్థానికేతర సీట్లకు అర్హులవుతారు.ఉద్యోగ,ఉపాధి కారణాల రీత్యా తల్లిదండ్రులు ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నా...ఇద్దరిలో ఎవరైనా ఒకరు గతంలో పదేళ్ళ పాటు నివసించిన వారై ఉంటే వారి పిల్లలు పోటీ పడొచ్చు.అభ్యర్థి ఏపీలో కనీసం 10 ఏళ్ళు నివసించి ఉండాలి. రాష్ట్రం బయట చదువుతున్న కాలాన్ని మినహాయించిన తర్వాత పదేళ్ల ఎపిలో ఉండి ఉండాలి. ఎపిలో రాష్ట్ర ప్రభుత్వ,కేంద్ర ప్రభుత్వ,పబ్లిక్ సెక్టార్ కార్పొరేషన్లు,స్థానిక సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఇతర అనుబంధ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలు ఏ రాష్ట్రానికి చెందిన వారైన సరే ఈ సీట్లు పొందేందుకు అర్హులు.రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల జీవిత భాగస్వాములు కూడ అర్హులు.అంటే ఇతర రాష్ట్రాల వారు ఇక్కడ ఉద్యోగిగా ఉంటే వారి భాగస్వామి(భార్య లేదా భర్త)అర్హుడు.స్థానికత ఇలా నిర్ణయిస్తారు.అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులకు గతంలో మాదిరిగానే రీజియన్‌ల వారీగా ఆరు నుండి ఇంటర్మీడియట్ చదువును ప్రామాణికంగా తీసుకుంటారు. ఉదాహరణకు బీటెక్,బీఫార్మసీ,బీఎస్సీ తదితర కోర్సులకు మొదట తొమ్మిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు వరుసగా నాలుగేళ్ల చదువును చూస్తారు.9 నుండి ఇంటర్మీడియట్ వరకు వరుసగా నాలుగేళ్ళు ఆయా రీజియన్‌లో చదవకపోయినా ఏడేళ్ళలో నాలుగు చదివి ఉండాలి. ఏడేళ్ళ కాలంలో ఎక్కువ కాలం చదివిన ప్రాంతాన్ని స్థానికతగా తీసుకుంటారు.ఒకవేళ స్థానిక ప్రాంతంలో ఏ విద్యా సంస్థల్లోనూ నాలుగేళ్ళు చదవకపోయినా...అభ్యర్థి హాజరయ్యే అర్హత పరీక్షకు ముందు నాలుగేళ్ళు ఏ ప్రాంతంలో నివాసం ఉంటే దాన్ని స్థానికతగా పరిగణిస్తారు.రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాంతాల్లో చదివిన కాలం సమానంగా ఉంటే చివరగా చదివిన ప్రాంతాన్ని స్థానికంగా తీసుకుంటారు.రాష్ట్రంలో ఏడేళ్ల ఏ విద్యాసంస్థల్లో చదవకపోయినా...అర్హత పరీక్ష రాయకముందు నుండి ఏడేళ్ళు ఏపీలో నివసించి ఇంటే స్థానిక అభ్యర్థులుగా లెక్కిస్తారు. ఏపీలో ఈ ఏడేళ్లలో ఎక్కడైతే ఎక్కువ కాలం నివసించి ఉంటారో అక్కడ స్థానికులుగా పరిగణలోకి వస్తారు.

# తిరుగులేని సైనిక సత్తా

>> కుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగుతోందని ఆయన తెలిపారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం భారత్ శక్తిసామర్థ్యాలకు ప్రతీక అన్నారు. ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమని ఆయన వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ సైనికులను అభినందించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోడీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోడీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను ఆయన వెన్ను తట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోడీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశామని ప్రధాని మోడీ తెలిపారు. మీరు గురిచూసిన కొట్టిన దెబ్బ శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయన్నారు. భారత త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టి కరిపించాయని చెప్పారు. పాక్ సైన్యానికి స్పష్టమైన సందేశం ఇచ్చామన్నారు. పాక్‌లో ఎక్కడైనా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని వివరించారు. మన డ్రోన్లు, మిస్సైల్స్ పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని తెలిపారు. ఇంకా చెప్పాలంటే.. పాక్ సైన్యానికి నిద్ర లేని పరిస్థితి సృష్టించామన్నారు. పాక్ భూభాగంలో ఏ స్థావరాన్ని అయినా గురి చూసి కొట్టగలమని నిరూపించామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మ విశ్వాసాన్ని కొత్త ప్రమాణాలు లిఖించిందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఇక మన స్థావరాలపై దాడి చేసేందుకు పాక్ ఎంతో ప్రయత్నించిందన్నారు. కానీ పాక్ విమానాలు, మిస్సైల్స్.. మన ముందు చిత్తైపోయాయన్నారు. భారత లక్ష్మణ రేఖ ఇప్పుడు ఎంతో సురక్షితమని పేర్కొన్నారు. మళ్లీ దాడి చేస్తే భారత్ గట్టిగా జవాబిస్తుందని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌ను భారత్ ఏ మాత్రం ఉపేక్షించదని స్పష్టం చెప్పారు. ఉగ్రవాదులు..వారి వెనుకున్నవారిని భారత్ వేర్వేరుగా చూడదని ఆయన కుండ బద్దలు కొట్టారు. కేవలం 15 నిమిషాల్లో సరిహద్దుల ఆవల శక్తులను భగ్నం చేశామని చెప్పారు. ఇదంతా ప్రొఫెషనల్ సామర్థంతోనే సాధ్యమైందని ప్రధాని మోడీ తెలిపారు. భారత్ సైన్యం దాడితో శత్రువు డీలా పడిపోయిందన్నారు. ఎప్పుడు దాడి జరిగిందో కూడా కనిపెట్టలేక పోయిందని ప్రధాని మోడీ చెప్పారు. ఎంతో కచ్చితత్వంతో ఎంతో నైపుణ్యంతో చేసిన దాడి ఇదని ఆయన గుర్తు చేశారు. పౌర విమానాలను అడ్డు పెట్టుకుని పాక్ కుయుక్తులు పన్నిందని ప్రధాని మోడీ చెప్పారు. అంతకుముందు ఆదంపుర్ ఎయిర్‌బేస్‌లో మోహరించిన ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థ ముందు నిలబడి సెల్యూట్ చేశారు ప్రధాని మోదీ. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న వాయుసేన సిబ్బందితో ముచ్చటించిన వారిని అభినందించారు. దాదాపు గంటన్నరకుపైగా వైమానిక కేంద్రంలో గడిపిన ప్రధాని మోదీ, ఆపరేషన్ సిందూర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత వైమానిక దళ సిబ్బందితో కలిసి పెద్దపెట్టున భారత్ మాతాకీ జై, జై జవాన్ నినాదాలు చేశారు.

# రాష్ట్రానికి 91 పెద్ద కంపెనీలు

>> వరకు 91 ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టుబడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయి, వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరుచేయాలి, సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటుచేసేలా సంబంధిత కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలి. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఐటి, ఎలక్ట్రానిక్స్ ఉద్యోగాలు కీలకపాత్ర పోషిస్తాయి, రాబోయే అయిదేళ్లలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ అన్నారు. ఐటి కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలను వెంటనే చెల్లించండి. రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ ఎక్విప్‌మెంట్‌ను ఆధునీకరించండి. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాట్లను వేగవంతం చేయండి.ప్రభుత్వానికి సంబంధించిన పౌరసేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులో ఉంచాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ప్రస్తుతం 317రకాల సేవలు మనమిత్ర యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. నెలాఖరుకు 400రకాల సేవలకు విస్తరించాలి. రెవిన్యూశాఖతో పాటు వివిధరకాల సేవల సమయాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి సర్టిఫికెట్ బ్లాక్ చెయిన్, క్యూఆర్ కోడ్‌తో నిర్ధారించుకునేలా టెక్నాలజీతో అనుసంధానం చేయాలి. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పంచాయితీల్లో పన్నుల బకాయిల వివరాలు వాట్సాప్‌లోవచ్చేలా ఏర్పాట్లుచేయాలి, బకాయిలకు సంబంధించి ఎప్పటికప్పుడు అలర్ట్ మెసేజ్‌లు పంపేలా చూడాలి. ఆర్‌టిజిఎస్‌కు సంబంధించి డేటా పాయింట్లు, కెపిఐలను ఇంటిగ్రేట్ చేయాలి. భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాధాన్య పథకాలనకు సంబంధించి రియల్ టైమ్ సమాచారాన్ని ఆర్ టిజిఎస్‌లో పొందుపర్చాలి. సచివాలయం నుంచి గ్రామస్థాయి కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌ను అనుసంధానం చేయాలి. తుపానులు, వరదలు, పిడుగులు పడటం వంటి వాతావరణ సమాచారాన్ని రియల్ టైమ్‌లో అందించేలా చర్యలు తీసుకోవాలి. జూన్ 9,10 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే ఈగవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయండి. వివిధ శాఖలకు సంబంధించి సమాచారాన్ని అంతటినీ ఏకీకృతం చేసి ఒక వెబ్ సైట్‌లో పొందుపర్చి ఎఐ ఎనేబుల్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మరింత సరళతరం చేసేలా చర్యలు చేపట్టాలి. వివిధ రకాల చిరు వ్యాపారాలు, చిన్న పరిశ్రమలకు సంబంధించి సింగిల్ సర్టిఫికేషన్ ఉండేలా క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అనుసంధానించాలి. ప్రభుత్వానికి సంబంధించి అన్నిరకాల జిఓలు, యాప్ లను సింగిల్ ప్లాట్ ఫాంపైకి తెచ్చి ఒకే వెబ్ సైట్‌లో అందుబాటులోకి తేవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటి అండ్ సి సెక్రటరీ కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఒ సాయికాంత్ వర్మ, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ ఎండి సూర్యతేజ్, ఆర్ టిజిఎస్ సిఇఒ ప్రకార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లభనేనికి బెయిలు మంజూరు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి వ్యవహారంలో కీలక సాక్షి సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైకాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీని మంగళవారం పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.ఈ సందర్భంగా తనకు అనారోగ్యంగా ఉందని కోర్టుకు వల్లభనేని వంశీ తెలియజేశారు. తాను మాట్లాడేందుకు ఊపిరి తీసుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని కోర్టుకు ఆయన వివరించారు.

ఈ నేపథ్యంలో వల్లభనేని వంశీని ఆసుపత్రికి తీసుకు వెళ్లి వైద్య చికిత్స అందించాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. అలాగే వల్లభనేని వంశీ ఆరోగ్య పరిస్థితిపై మెమో దాఖలు చేయాలని అతడి తరపు న్యాయవాదిని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక కోర్టు ఆదేశించింది.

# చిన్నారుల గల్లంతు

>> చెందిన తరుణ్ యాదవ్ (10) ఐదు మంది మల్లేపల్లి చెరువులో ఈతకు దిగారు. వెళ్లిన ఐదు మంది చెరువులో గల్లంతయ్యారు. దీంతో ఈ విషయం బయటికి రాలేదు. చెరువులోకి దిగిన పిల్లల బట్టలు, చెప్పులు చెరువు ఒడ్డునఉన్న విషయాన్ని చూసిన కొందరు పిల్లలు ఏమయ్యారు అని ఆందోళనతో గ్రామంలోకి వెళ్లి చెప్పిన వెంటనే చిన్నారుల కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద ఎత్తున చెరువు వద్దకు తరలివచ్చారు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామం మొత్తం మల్లెపల్లి చెరువు వద్దకు తరలివచ్చింది. చిన్నారుల ఆచూకీకోసం తల్లిదండ్రులు, బంధువులు కన్నీటి పర్యంతమవుతున్నారు. బ్రహ్మంగారిమఠం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బాలికల హవా

>> బాలికలు పాసైనట్లు వెల్లడించారు. ఇది అబ్బాయిల కంటే 5.94 శాతం ఎక్కువ కావడం గమనార్హం. గతేడాదితో పోలిస్తే 0.41 శాతం ఎక్కువ మంది పాసైనట్లు బోర్డు వెల్లడించింది. విజయవాడ రీజియన్‌లో అత్యధికంగా 99.60 శాతం ఉత్తీర్ణత సాధించారు. తిరువనంతపురంలో 99.32, చెన్నైలో 97.39 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. బెంగళూరులో 95.95, ఢిల్లీ వెస్ట్‌లో 95.37, ఢిల్లీ ఈస్ట్‌లో 95.06 శాతం, ప్రయాగ్‌రాజ్‌లో అత్యల్పంగా 79.53 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు పేర్కొంది. ఫలితాలను సంబంధిత వెబ్ సైట్‌లో చూసుకునే అవకాశం కల్పించారు. సిబిఎస్ఇ 10, 12 తరగతుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, శ్రమకు ఈ ఫలితాలే నిదర్శమని చెప్పారు. ఇందులో తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఉన్నత లక్ష్యాలను ఛేదించాలని ఆకాంక్షించారు.

## వారం - వర్జ్యం

తేది : 14-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
విదియ రా.2.27
అనూరాధ ఉ.11.45
వర్జ్యం సా.5.54-7.39
దు.ఉ.11.39-12.31
శుభసమయం : ఉ.9.10-9.40, 2)సా.4.20-5.10
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన పనులు సజావుగా సాగుతాయి. ఆత్మీయుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వాహన సౌఖ్యం.

**మిథునం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.ఉద్యోగాలలో ఇబ్బందులు తొలగుతాయి. వస్తు, వస్త్రాల కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. బంధువుల కలయిక.

**సింహం:** గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో ఒత్తిడులు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలలో అసంతృప్తి పెరుగుతుంది.

**ధనుస్సు:** కుటుంబంలో ఏర్పడే సమస్యలు కొంతవరకు తీరుతాయి. వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది, వస్తు సేకరణ.

**కుంభం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వ్యాపారాలలో ఒటుపోటులు తొలుగుతాయి.

**మీనం :** మిత్రులను కలిసి ఆనందంగా గడుపు తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను సత్కరిస్తున్న సిఎం చంద్రబాబు

# హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను ఆయన నివాసంలో మంగళవారం రాత్రి మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసారు.జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను చంద్రబాబు ప్రభుత్వం తరపున సత్కరించారు.ఆయనకు పుష్పగుచ్చాన్ని,మిఠాయిని అందించారు.కొద్ది సేపు ఇరువురు మధ్య భేటీ జరిగింది.నూతన రాజధాని నిర్మాణంలో భాగం బహుళ అంతస్తుల హైకోర్టు భవనాలు,న్యాయమూర్తులు,న్యాయవాదులకు సంఘటిత ప్రాంగణ గృహాలు తదితరంశాలపై ప్రస్తావన వచ్చినట్లు సమాచారం.ఆపరేషన్ సింధూర నేపథ్యంలో రాష్ట్రంలో తీర, కీలక ప్రాంతాల్లో తీసుకున్న చర్యలను గురించి చంద్రబాబు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌కు వివరించారంటున్నారు.వివిధ ఇష్టాగోష్టి అంశాలు వీరి భేటీలో చోటు చేసుకుంటున్నాయంటున్నారు.

# రైళ్ల నిర్వహణలో భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందే

## రైల్వే భద్రతా సమీక్షా సమావేశంలో జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే,మే 13,ప్రభాతవార్త:** రానున్న వర్షాకాలంలో రైళ్ల నిర్వహణలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఉద్ఘాటించారు. రైలు నిర్వహణలో, భద్రతలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో రైలు కార్యకలాపాల నిర్వహణపై భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. అదనపు జిఎం నీరజ్ అగ్రవాల్ వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతో పాటు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్‌లకు చెందిన డిఆర్ఎంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైళ్ల నిర్వహణ సజావుగా సాగేందుకు ఎప్పటికప్పుడు జారీ చేసిన రైల్వే బోర్డు మార్గదర్శకాల మేరకు భద్రతా నియమాలు, విధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన ఆదేశించారు. రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించడంపై కూడా ఆయన నొక్కి చెప్పారు. ఎటువంటి సత్వర పద్ధతులను అనుసరించవద్దని ఆదేశించారు. విధినిర్వహణలో ఎలాంటి చిన్న పొరపాట్లు కూడా తలెత్తకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రానున్న వర్షాకాలం నేపథ్యంలో రుతుపవనాలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్న విభాగాలు,వంతెనలు,సొరంగాలు, వాటి నిర్వహణ స్థితిపై ప్రాథమిక దృష్టిని పెట్టారు. ట్రాక్‌లపై వరదలురాకుండ రైళ్లు సజావుగాతిరిగేలా సైడ్ వాటర్‌డ్రైయిన్‌లు, జలమార్గాలను శుభ్రపరచడం, నిర్వహణ చేయడం, ప్రత్యామ్నాయ జలమార్గాలను ఏర్పాటు చేయడం వంటి వాటిపై దృష్టి సారించి నిర్ధారించాలని ఆయన ఆదేశించారు.

పరికరాలు సురక్షితంగా పనిచేసే స్థితిని నిర్ధారించుకోవాలని, వర్షాకాలంలో తీసుకోవలసిన అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అగ్నిమాపక భద్రత, సిగ్నలింగ్ వ్యవస్థలకు సంబంధించి జోన్‌లో నిర్వహిస్తున్న వివిధ భద్రతా డ్రైవ్‌ల పురోగతిని కూడా సమీక్షించారు. జోన్ పరిధిలోని డివిజన్‌లలో లోకో పైలట్లు, ఎఎల్‌పిలు వారి కుటుంబ సభ్యుల కోసం చేపడుతున్న సమగ్ర కౌన్సిలింగ్ సెషన్‌ల స్థితిని కూడా ఆయన సమీక్షించారు.

# మళ్లీ సిఫార్సు లేఖలపై దర్శనాలు

>> వచ్చిన విషయం విదితమే. సరాసరి రోజువారీగా 2వేల వరకు బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు జారీఅయ్యాయి. వేసవిసెలవులు ఆరంభంతో సామాన్యభక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో ముందస్తుగా ప్రస్తుత టిటిడి బోర్డు, టిటిడి ఉన్నతాధికారులు జులై 15వరకు పూర్తిగా సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్‌దర్శనాలు, ఆర్జితసేవల టిక్కెట్లు జారీనిలుపుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే గత వారంరోజులుగా తిరుమలలో భక్తుల రద్దీ తగ్గుముఖం పట్టడం వెనుక కారణాలు ఏమైనా సిఫార్సులేఖలు రద్దుచేయడంతోనేననే భావన టిటిడి బోర్డు దృష్టికి చేరింది. దీంతో ప్రభుత్వం నుండి,దేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూడా విఐపి బ్రేక్ దర్శనాలు పునరుద్ధరించాలని టిటిడి అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో చేసేదిలేక టిటిడి అధికారులు కూడా రేపటి నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలు అనుమతించి ,వాటికి విఐపి బ్రేక్ దర్శనాలతోబాటు 300 రూపాయలు ఎస్ఇడి దర్శనాలు,కల్యాణోత్సవం టిక్కెట్లు జారీచేయనున్నారు.

**టిటిడి బోర్డు అత్యుత్సాహమేనా!:**

ఆపదమొక్కులవాడు..అనాధరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ఏడాదంతా సాధారణ రోజుల్లోకూడా 90వేలమంది భక్తుల సంఖ్య తగ్గడంలేదు. ఇక వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో మూడు రోజులు లక్షమందివరకు చేరుకుంటారు. అలాంటిది ప్రతి ఏడాది దేశవ్యాప్తంగా ఏప్రిల్ 15నుండి జులై 15వరకు వేసవిసెలవులు రద్దీ ప్రభావం తిరుమలను తాకుతుంది. రోజుకు లక్షమందివరకు భక్తులు వస్తుంటారు. 50వేలమంది భక్తుల రద్దీ పెరిగితే క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరి కిలోమీటర్లు దూరం వెలుపలే కొనసాగుతాయి.

సామాన్యభక్తులు గంటలగంటలు నిరీక్షణ కనిపిస్తుంది. గతంలో వేసవిసెలవుల రద్దీతో వారాంతం శుక్ర,శని,ఆదివారాల రోజుల్లోమాత్రమే సిఫార్సులేఖలు రద్దుచేసేవారు. అయితే ఈ ఏడాది అందుకు భిన్నంగా టిటిడి బోర్డు నిర్ణయం తీసుకుంది. వేసవిసెలవుల్లో పూర్తిగా జులై 15వరకు సిఫార్సులేఖలు స్వీకరించరాదని, దర్శనాలు జారీ ఉండదని అత్యుత్సాహంతో ప్రకటించారు. అయితే మేనెల 1వతేదీ నుండి భారత్ , పాక్ మధ్య ఉద్రిక్తతలతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య క్రమేణా తగ్గింది. అంతేగాక సామాన్యభక్తులు తిరుపతిలోని ఆఫ్‌లైన్ కౌంటర్లలో జారీచేసే 20వేలవరకు టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకుని అదే రోజు తిరుమలకు వస్తున్నారు. టిటిడి కూడా ఒకడుగు ముందుకేసి నిర్ధేశిత దర్శన సమయానికి క్యూలైన్లోకి చేరుకోవాలని ప్రకటించడం కూడా భక్తుల తగ్గుముఖం పట్టిందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. మేనెల 1వతేదీ నుండి 13రోజులు తిరుమలకు చేరుకన్న భక్తుల సంఖ్యను గమనిస్తే సోమవారం రాత్రివరకు 8,69,784మంది భక్తులు అన్ని రకాల టిక్కెట్లతో దర్శనం చేసుకున్నారు. కానుకల ద్వారా హుండీకి 38.80కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. వేసవిసెలవుల్లో ఈ రద్దీ విపరీతంగా ఉంటుంది. మరీ భక్తుల రద్దీ తగ్గడంతో టిటిడి కూడా అనూహ్యంగా నిర్ణయం తీసుకుని రెండు తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎల సిఫార్సులేఖలపై బ్రేక్ దర్శనాలు జారీ చేస్తామని ప్రకటించింది.

ఇదీ కొంతవరకు భక్తుల్లో ఆనందం కలిగించే విషయం. ఇదిలా ఉండగా ఇప్పుడు వెంకన్న దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులకు సకాలంలో, త్వరగా స్వామివారి దర్శనం కల్పించేందుకు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. సుపథం ప్రవేశ మార్గం, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు క్యూలైన్లు, టైమ్‌స్లాట్ ఎస్ఎస్‌డి, దివ్యదర్శనం క్యూలైన్లులో భక్తులను ఆయా సమయానికి అనుమతించాలనేది ఆలోచన చేస్తున్నారు. వీలైనంత వరకు క్యూలైన్లను నియంత్రించి భక్తులకు సంతోష,సాఫీగా దర్శనం చేయించాలనేది చూడనున్నారు.

# జగన్ 25 లక్షల సాయం

>> కొనసాగించడం అభినంద నీయమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. ఆ కుటుంబానికి అండగా తమ వంతు బాధ్యతగా రూ, 25 లక్షల సాయాన్ని ప్రకటిస్తున్నామని ఆయన తెలిపారు.రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గోరంట్ల మండల పర్యటనకు వచ్చిన నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తమ అభిమాన నేత జగన్మోహన్ రెడ్డిని చూసేందుకు ఎగబడ్డారు. జగన్ పర్యటనను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రత్న, పెనుగొండ డిఎస్పి నరసింగప్ప, గోరంట్ల సిఐ పోయే శేఖర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ఉషశ్రీ చరణ్, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, చాంద్ బాషా, అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తదితర జిల్లా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

VJA 14-05Pg3exHMNWJQEVRP.qxd:14-05Pg3exHMNWJQEVRP.qxd 01/01/01 8:55 AM Page 1



## చార్‌ధామ్ యాత్రలో మోసపోయిన తెలుగు టూరిస్టులు

**విజయవాడ,మే13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాఖండ్ చార్‌ధామ్‌యాత్రలో తెలుగు టూరిస్టులు దారుణంగా మోసపోయారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొంతమంది ప్రయాణికులను హెలికాప్టర్ టికెట్ బుకింగ్ పేరుతో మోసం చేశారు. ఒక్కొక్కరికి అదనంగా రూ.30 వేలు చెల్లించినప్పటికీ టికెట్ బుక్ అవ్వకపోవడంతో మోసపోయామని వారు గ్రహించారు.శ్రీకాకుళం జిల్లా పలాస మండలం కాశీబుగ్గకు చెందిన యాత్రికులు చార్‌ధామ్ యాత్రకు వెళ్లారు. యాత్రలో భాగంగా తొలుత గంగోత్రిని సందర్శించారు. తర్వాత యాత్రికులు కేదార్ లోయకు చేరుకున్నారు. ఒక్కొక్క టికెట్‌కు ముప్పై వేల రూపాయలు చెల్లించినప్పటికీ, వారికి హెలికాప్టర్ టికెట్లు లభించలేదు. దీంతో తాము మోసపోయామని గ్రహించిన భాధితులు, వారు నివాసం ఉంటున్న రత్నార్ గుప్తకాశీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, తామంతా ఒక బృం దంగా ఒక ట్రావెల్ ఏజెన్సీ ద్వారా ఉత్తరా ఖండ్‌లోని చార్‌ధామ్ యాత్రకు బయలు దేరినట్లు చెప్పారు. ప్రయాణ ప్యాకేజీతో పాటు, కేదార్‌నాథ్,ధామ్‌కు హెలికాప్టర్ టికెట్ కోసం ఒక్కొక్కరికి 15,000 చొప్పున డబ్బు కూడా తీసుకున్నారని తెలిపారు.

## గత ఐదేళ్లలో ఇరిగేషన్ వ్యవస్థ అస్తవ్యస్తం

### మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,మే13,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గత అయిదేళ్ళలో నిర్వహణ సరిగ్గా లేనందున ఇరిగేషన్ వ్యవస్థలో పలు సమస్యలు తలెత్తాయని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.సాగునీటి వ్యవస్థల పంట కాల్వల నిర్వాహణ నిర్లక్ష్యం చేసారన్నారు.రూ.వందల వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు నిర్మిస్తే జగన్ ప్రభుత్వం సరైన మెయింటినెన్స్ కూడా చేయకుండా గాలికి వదిలేసిందని ఆరోపించారు. మంగళవారం ఏపీ సచివాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. ఇరిగేషన్ పనుల నిర్వహణ, మరమ్మతుల కోసం సీఎం చంద్రబాబు రూ.344 కోట్లు నిధులు మంజూరు చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గత జగన్ ప్రభుత్వం తప్పిదాలను తమ ప్రభుత్వం సరిచేసుకుంటూ, ఇరిగేషన్ రంగాన్ని



మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

గాడిలో పెడుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జూన్‌లో రూ.90 కోట్లతో, సెప్టెంబర్‌లో అత్యవసర పనులకు గాను రూ.326 కోట్లతో నిర్వహణ పనులు చేశామని అన్నారు. ఇరిగేషన్ అధికారులు కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు స్వీయ పర్యవేక్షణ చేస్తూ, మే చివరి నాటికి పనులు పూర్తి చేయాలని మంత్రి నిమ్మల రామా నాయుడు ఆదేశించారు.తూడు, గుర్రపుడెక్క, పూడికతీత వంటి అత్యవసర పనుల కోసం రూ.10లక్షలు దాటితే కాలయాపన చేయకుండా 7 రోజుల్లోనే పనులు పూర్తయ్యేలా షార్ట్ టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. రూ.10లక్షల్లోపు ఉన్న పనులను, సాగు నీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టాలని... కనీసం కాలువల్లో తట్టమట్టి కూడా తీయకపోగా, షట్టర్లు, డోర్లు, గేట్లకు మరమ్మతులు చేయక పోగా, గ్రీజు కూడా పెట్టలేదని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 2019-2022 బడ్జెట్‌పై అసెంబ్లీ అంచనాల కమిటీ సమీక్ష



ఎంఎల్ఏ వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన అంచనాల కమిటీ సమావేశ దృశ్యం

**విజయవాడ, మే13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ అంచనాల కమిటీ అధ్యక్షులు మండపేట ఎంఎల్ఏ వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన గల ఎస్టిమేట్స్ కమిటీ మంగళవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలోని కమిటీ హాల్లో సమావేశమై 2019 నుండి 2022 వరకూ మూడేళ్ళ కాలంలో సాంఘిక,గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖలతోపాటు పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించిన బడ్జెట్ అంచనాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించింది. తొలిరోజైన మంగళవారం ఉ.11గం.లకు సాంఘిక సంక్షేమశాఖ, మధ్యాహ్నం 2గం.లకు గిరిజన సంక్షేమశాఖ, 3.30.గం.లకు మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖలకు 2019-20,2020- 21,2021- 22 ఆర్థిక సంవత్సరాల్లో ఆయా శాఖలకు సంబంధించిన బడ్జెట్ అంచనాలపై సమీక్ష నిర్వహించారు. అలాగే 14వ తేదీ బుధవారం ఉ.11గం.లకు అసెంబ్లీ కమిటీ హాల్లో పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 2019-22 మూడేళ్ళ కాలంలో బడ్జెట్ అంచనాలపై అసెంబ్లీ అంచనాల కమిటీ అధ్యక్షులు వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన గల కమిటీ సమీక్ష నిర్వహించనుంది.

ఈసమావేశంలో రాష్ట్ర అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు అఖిల ప్రియ, డా.పార్థసారధి, మద్దిపాటి వెంకటరాజు, నిమ్మక జయకృష్ణ, అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజ్ కుమార్, సాంఘిక, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు. మూడు వరుస ఆర్థిక సంవత్సరాల్లో బడ్జెట్ పరిధిలో ఆయా శాఖలకు కేటాయించిన నిధుల వ్యయం ఇతరం శాలపై అంచనాల కమిటీ చర్చిస్తుంది.

### హిందీ సలహాసంఘం సభ్యుడిగా
## ఆచార్య యార్లగడ్డ

**విజయవాడ, మే13,ప్రభా తవార్త ప్రతినిధి:** కేంద్ర వైద్య మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న హిం దీ సలహా సంఘం పున ర్నిర్మాణానికి సం బంధించి కీలక నియామకాలు చోటు చేసుకున్నాయి. పద్మభూషణ్ పురస్కార గ్రహీత, సాహిత్య విమర్శకుడు, ప్రఖ్యాత రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈ సంఘానికి సభ్యునిగా ఎంపిక య్యారు. ఆ సంఘంలో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సభ్యత్వం దక్షిణాది రాష్ట్రాల మేదస్సుకు వచ్చిన గౌరవమే కాక, భాషా సమరసతకు దోహదపడే శుభ సంకే తంగా భావించవచ్చునని భాషా పండితులు అభిప్రాయపడుతున్నారు. ఇందులో మొత్తం పదిహేడు మంది సభ్యులు ఉండగా, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాత్రమే దక్షిణ భార తదేశం నుండి ఎంపిక కావడం ప్రాధాన్యతను సంతరిం చుకుంది.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**ఇ-టెండర్ నం. B/E.EGS/ 03/2025-26 తేది: 12.05.2025** PUB/0549

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారుడు ఈ క్రింది పనుల కోసం క్రింద పేర్కొన్న తేదీ 15-00 గం.ల వరకు ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.సం.: 01 **టెండర్ నం.:** B/E.29/I/ EGS/ 05/25-26 తేదీ. 08.05.2025 **పని పేరు:** 1) BZA డివిజన్:- వీడియో నిఘా కోసం ఎయిర్ కండిషనర్ల సిస్టమ్ (VSS) నియంత్రణ కెమెరాలు A1, A, B, D & E కేటగిరీ రైల్వే స్టేషన్ల కోసం బ్యాలెన్స్ పరిమాణాలు. i) 21 ప్రదేశాలకు వీడియో నిఘా వ్యవస్థ నియంత్రణ కేంద్రం & విద్యుత్ ఏర్పాట్ల కోసం ఎయిర్ కండిషనర్ల ఏర్పాటు. ii) 87 ప్రదేశాలకు విడియో నిఘాకు విద్యుత్ ఏర్పాటు-విద్యుత్ ఏర్పాట్లు. **టెండర్ విలువ (రూ) :** 17,56,323, **బయానా/ బిడ్ సెక్యూరిటీ (రూ):** 35,100/-, **టెండర్ దాక్యుమెంట్ ధర :** లేదు, **పూర్తిచేయు కాలం:** 6 నెలలు, **ముగింపు తేదీ :** 30.05.2025

కాగోరు టెండరుదారులు టెండర్ ముగింపు తేదీకి ముందు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి ఏదైనా టెండర్‌కు ఏవైనా మార్పులు/సవరణను గమనించాలని సూచించడమైనది.

**డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ**

**ఇ-టెండర్ నోటీస్ నం: 04 / 2025-26** PUB/0550

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (నిర్వహణ), గుంటూరు వారు భారత రాష్ట్రపతి తరపున తరపున IREPS పోర్టల్ www.ireps.gov.in ద్వారా కింది E-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 **టెండర్ రెఫ్ నెం.:** GNT-E.04.2025-26, తేదీ. 08.05.2025 **టెండర్ టైటిల్:** GNT డివిజన్: గుంటూరు డివిజన్‌లోని వివిధ ప్రదేశాలలో భారీ సంరక్షణ పరికరాల ఏర్పాటు, పాత సంరక్షణ పరికరాలను కొత్త పరికరాలతో భర్తీ చేయడం, తుప్పుపట్టిన / పాత ప్యానెల్‌లను కొత్త ప్యానెల్‌లతో భర్తీ చేయడం. **సుమారు విలువ (రూ):** 1,84,41,595-07, **బయానా (రూ):** 2,42,200-00, **టెండర్ ఫారం యొక్క ధర:** (తిరిగి చెల్లించబడని) (రూ) : 0

టెండర్ కోసం ఇ-బిడ్స్ ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేదీ మరియు సమయం: 30.05.2025 15.30 గంటల వరకు. ఏదేని తదుపరి సమాచారం/సవరణ www.ireps.gov.in ఇ-పోర్టల్‌లో మాత్రమే ప్రచురించబడుతుంది.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/M/గుంతకల్**

**ఇ-టెండర్ నోటీస్ నం. 43-Dy.CE/ GS/GNT తేది: 09.05.2025** PUB/0551

దిగువ సంతకందారుడు దిగువ పేర్కొన్న పనుల కొరకు **05.06.2025న 15:30 గం.ల వరకు** ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 **టెండర్ ID.:** 82 విభాగం: Dy.CE/GS/GNT **పని వివరణ:** SW1: GNT: GNT-NDKD: పెదకూరపాడు స్టేషన్ యార్డ్‌లో LC No.27 at KM 29/13-14 స్థానంలో 2-లేన్ ROB నిర్మాణం. SW2: GNT: GNT-NDKD: సత్తెనపల్లి - రెడ్డిగూడెం స్టేషన్ల మధ్య KM 42/29-30 వద్ద LC No.40 స్థానంలో 2-లేన్ ROB నిర్మాణం. SW3: GNT: GNT-NDKD: తుమ్మల చెరువు-నడికుడి స్టేషన్ల మధ్య KM 93/16-17 వద్ద LC నం.81 స్థానంలో 2-లేన్ ROB నిర్మాణం, **సుమారు విలువ (రూ):** 125,10,45,364.33, **బయానా (రూ):** 64,05,200/-

1. ఇ-బిడ్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించడానికి చివరి తేదీ 05.06.2025న 15:30 గంటల వరకు. వివరణాత్మక సమాచారం కోసం www.ireps.gov.in వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి.
2. ఏదేని తదుపరి సమాచారం/సవరణను ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడుతుంది.

**డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతి శక్తి, గుంటూర్**

A0677

**తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద చూడవచ్చును.**


## పట్టణాభివృద్ధి ఇక వేగవంతం: హైరైజ్ బిల్డింగ్స్‌కు సత్వర అనుమతులు

**విజయవాడ,మే 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పట్టణాభివృద్ధిని వేగవంతం చేయడంలో భాగంగా, పెద్దస్థాయి భవన నిర్మాణాలకు (హైరైజ్ బిల్డింగ్స్- 12 అంతస్తులు. అంతకంటే ఎక్కువ) అనుమతులను త్వరితగతిన ఇవ్వడాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఇకపై ఇటువంటి భవన నిర్మాణాలకు అభివృద్ధి అనుమతులు ఇవ్వడానికి డైరె క్టరేట్ ఆఫ్ టౌన్,కంట్రీ ప్లానింగ్ (డిటీసీపీ) కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రత్యేక సెల్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనను డిటీసీపీ డైరెక్టర్ సమర్పించగా, దానిని పరిశీలించిన ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

అనుమతుల మంజూరుకు గరిష్టంగా72 గంటల (మూడు పని దినాలు)వ్య వధి విధిస్తూ సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్ (ఎస్ఎల్ఏ )ఆధారంగా అనుమతులు మంజూరు చేయాలని నిర్ణయించింది.ఈ ప్రత్యేక సెల్ ఏర్పా టుతో అనేక నిర్మాణ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ వేగంగా లభించే అవకాశం ఉంది. దీని వల్ల రాష్ట్రంలోని పట్టణాల్లో మౌలిక సదు పాయాల అభివృద్ధి మరింత ఊపందుకోనుంది. ఈ సందర్భంగా పురపాలక, పట్టణా భివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సురేశ్ కుమార్ ఈ అంశం గురించి వివరిస్తూ పెద్దస్థాయి నిర్మాణాలకు త్వరి త అనుమతులు ఇవ్వడంవల్ల రాష్ట్ర అభివృద్ధి దిశగా మరింత వేగం వస్తుంది.

ప్రజలు, సంస్థలు అనుమతుల కోసం ఇబ్బందులు పడకుండా పారదర్శకమైన విధానం అమలులోకి వస్తోంది. ఇది రాష్ట్ర నిర్మాణ రంగ అభి వృద్ధిలో మైలు రాయిగా నిలుస్తుంది అని చెప్పారు.

## పర్యాటక సంస్థలకు ఇపిఎఫ్,ఇఎస్ఐ రాయితీ

### మూడేళ్ల దాకా యజమాని వాటా ప్రభుత్వమే భరిస్తుంది

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటక రంగంలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించే దిశగా కూటమి ప్రభుత్వం ఉపాధి ప్రోత్సాహక విధా నాన్ని ప్రకటించింది. కనిష్టంగా కోటి పెట్టుబడి పెట్టే ప్రాజెక్టులను యూనిట్‌గా తీసుకొని ప్రో త్సాహకాలు అందించాలని నిర్ణయించింది. ము ఖ్యంగా ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు యజమాని (ఎంప్లాయర్) చెల్లించాల్సిన ఈపీఎఫ్, ఈఎస్ఐ వాటా మొత్తాలను మూడేళ్ళ వరకు ప్రభుత్వమే సమకూర్చనుంది. కొత్త పర్యాటక విధానం 2024-29కి అనుబంధంగా సోమవారం ఎంప్లాయిమెంట్ ఇన్సెంటివ్ పాల సీని ప్రకటించింది. పర్యాటక రంగానికి ఇప్పటికే పారిశ్రామిక హోదా కల్పించగా,పర్యాలకులను ఆకట్టుకునే వివిధ కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. యూనిట్ కనిష్ట పెట్టుబడి రూ. కోటి ఉండి, 25 మందికి ఉపాధి కల్పిస్తే ఈపీ ఎఫ్,ఈఎస్ఐలో యజమాని వాటి 100%, 15-24 మంది ఉంటే 75%,10-14 మంది ఉద్యోగులుంటే 50%,మేర ప్రోత్సా హకంగా మూడేళ్ళపాటు చెల్లించనున్నారు. ఇందుకోసం ఆయా ప్రాజెక్టుల కార్యకలాపాలు నిర్దేశించిన గడువు లోగా ప్రారం భమై ఉండాలి. ఉద్యోగులు కంపెనీ పేరోల్‌లో విధిగా ఉండాలి. ముఖ్యంగా సాహస కార్యకలా పాలు(అడ్వ ంచర్, రెస్టారెంట్/ఫ్లోటింగ్ రెస్టా రెంట్, మీటింగ్, కాన్ఫరెన్స్, ఎగ్జిబిషన్లు(ఎంఐ సీఈ),వినోద ఉద్యానవనాలు (అమ్యూజ్ మెంటు పార్కులు),పర్యావరణ, పర్యాటక (ఎకో-టూరి జం),లాడ్జిలు,హౌస్‌బోట్లు, కల్చరల్, హెరిటేజ్ కార్యకలాపాలకుఈరాయితీలు వర్తించనున్నాయి.

## ఆర్డీటీపై నిర్ణయం మార్పుకోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి: అఖిలపక్ష నేతలు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా కుల, మతాలకు అతీతంగా ప్రజలకు సేవలందిస్తున్న రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్‌ను (ఆర్డీటీ) కాపాడుకోవాలని అ ఖిలపక్ష సమావేశం తీర్మానించింది. ప్రభుత్వానికి సమానంగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు నిధులు నిలిపేస్తూ తీసుకున్న నిర్ణయం సమంజసం కాదంటూ పలు రాజకీయ పక్షాల నేతలు అభిప్రాయపడ్డారు. విజయవాడ దాసరి భవన్‌లో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో రూరల్ డెవలప్ మెంట్ ట్రస్టు పరి రక్షణపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి హాజరయ్యారు. ప్రజలకు ఎన్నో సేవా కార్యక్ర మాలను అందించిందన్నారు. ఈ సంస్థ ప్రజల లో ఎంతో పేరును సంపాదించిందని స్పష్టం చేశారు.కరోనా సమయంలో ఆర్డీటీ ప్రజలకు విశేష సేవలు అందించిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు గుర్తు చేశారు. అలాంటి సంస్థకు మతం రంగు పులమడం సమంజసం కాదన్నారు. ఫారిన్ రెగ్యులేటరీ నిబంధనల వల్ల విదేశాల నుంచి వచ్చే నిధులు ఆగిపోయాయని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై అందరూ కలిసికట్టుగా ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నమ్మిన సిద్ధాంతాల కోసం ఆర్డీటీ సంస్థ పని చేస్తుందని, సంస్థ పూర్తిగా పారదర్శకంగా వ్యవహ రిస్తుందని అభిప్రాయపడ్డారు. ఆర్డీటీ ఎప్పుడూ పేరు, ప్రఖ్యాతల కోసం పాకులా డలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఏ పార్టీకి మద్దతుగా ఇప్పటివరకు పని చేయలేదన్నారు. ఏ పార్టీ ఆదేశాలను తలకెక్కించుకోలేదని వారు పేర్కొన్నారు. కేవలం ప్రజల సంక్షేమం కోసమే ఆర్డీటీ కృషి చేసిందని వెల్లడించారు.

**నిబంధనలు ఎత్తివేయాలి:** అఖిలపక్ష నేతలు ముఖ్యమంత్రిని కలిసి, ఆర్డీటీపై నిబంధనలు ఎత్తివేసేలా చొరవ తీసుకోవాలని అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి సూచించారు. ఈ సంస్థ కుల, మతాలకు అతీతంగా పని చేస్తుందని స్పష్టం చేశారు.

## ఎంపిలు, ఎంఎల్ఏల ప్రొటోకాల్‌పై జాగ్రత్తలు వహించండి

### అధికారులు,జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు: శాసనసభాపతి లేఖపై స్పందన

**విజయవాడ,మే 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎంపీలు,ఎంఎల్ఏలు,ఎంఎల్‌సిలకు ప్రొటో కాల్,మర్యాదల విషయంలో ఎలాంటి లోటూ జరగడానికి వీల్లేదని రాష్ట్రస్థాయిల అధికారులు, జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు, ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు, వీవీఐపీలు, విఐపీలకు ప్రొటోకాల్ విషయంలో పాటించాల్సిన నిబంధనలపై 2012లో జిఓ నెం.348 ద్వారా సాధారణ పరిపాలనా శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను మంత్రులు,రాష్ట్ర జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతో ఎంఎల్ఏలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని శాసనసభాపతి సీహెచ్ అయ్యన్నపాత్రుడు మార్చి 26న ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. శాసనసభ్యులకు జిల్లా అధికారులు సమయం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. అధికారులను కలిసేందుకు వెళ్ళిన శాసనసభ్యులను గంటలపాటు వేచి ఉండేలా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఎంఎల్ఏలు ఇస్తున్న విజ్ఞప్తులకు మంత్రులు,అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని, జవాబు ఇవ్వడం లేదని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణం తగు చర్యలు తీసుకొని మంత్రులు,అధికారులు,జిల్లా యంత్రాం గానికి ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన కోరారు. దానిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అధికారులు,జిల్లా యంత్రాంగానికి ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు,ఎంఎల్ఏలు ఇచ్చిన విజ్ఞాపనలు,లేఖలపై తక్షణం స్పందిం చాలని, వారు అడిగిన సమాచారాన్ని వెంటనే అందచేయాలని వ్యక్తిగతంగా కలిసేందుకు వారికి వెంటనే సమయం ఇవ్వాలని సూచించారు. కీలకమైన ప్రభుత్వ కార్యక్రమాలు,సంక్షేమ పథకాల ప్రాధాన్యతను తగ్గిస్తూ,తమను ప్రధానం తమను ప్రోజెక్ట్ చేయాలంటూ కొందరు జిల్లా స్థాయి అధికారులు చేస్తున్న వత్తిడి కుడా ప్రోటో కాల్ నిబంధన అతిక్రమించినట్లు అవుతుందని స్పీకరు పేషీ మౌఖికంగా ఆదేశించినట్లు సమా చారం. సీఎంపాల్గొన్న కార్యక్రమాల్లోను కలెక్టర్ల ను హైలెట్ చేస్తూ పత్రికా ప్రకటనలు జారీ చేయ డం సరికాదని హెచ్చరించినట్లు సమాచారం.

## సీమ రైల్వే విద్యుత్ విభాగంలో పదోన్నతులు

**గుంతకల్లు రైల్వే,మే 13,ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల్లోని దక్షిణ మధ్య రైల్వే విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించడంతో పాటు, స్థానచల నంగా విస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. డివిజన్ పరిధిలోని తిరుపతిలో ఎడిఇఇగా పనిచేస్తున్న జీ ప్రసాద్‌ను సీనియర్ స్కేల్ పదోన్నతిపై విజయవాడ డివిజన్ డిఇఇ గాను, ఆయన స్థానంలో రేణిగుంట విద్యుత్ టిఆర్‌డి వింగ్‌లో ఎడిఇఇగా పనిచేస్తున్న యం శ్రీనివాసులును నియమిం చారు. వీరితో పాటు జోన్ పరిధిలో హైదరాబాద్,కన్స్ట్రక్షన్స్, గుంటూరు, తుని, రాజమం డ్రిలలో పనిచేస్తున్న పలువురికి పదోన్నతులు, బదలీలు చేశారు.

# తిరుమల సమాచారం

## ముగిసిన పద్మావతిఅమ్మవారి వసంతోత్సవాలు

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆలయంతో సమానంగా తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయంలో అన్ని రకాల సేవలు, కైంకర్యాలు పాంచరాత్ర ఆగమంతో జరుగుతాయి. వేసవితాపం నుండి పద్మావతి అమ్మవారికి ఉపశమనం కలిగించడానికి నిర్వహించిన వసంతోత్సవాలు మంగళవారం సాయంత్రం వేదోక్తంగా ముగిశాయి. చివరిరోజు మంగళవారం ఉదయం అమ్మవారిని ఉదయం మేల్కొలిపి ఆలయంలో కైంకర్యాలు జరిపించిన అర్చకులు అనంతరం ఉత్సవమూర్తిని శుక్రవారపు తోటకు వేంచేపుచేసి అక్కడ విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. పలు రకాల పండ్లరసాలతో అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మ వారి ఉత్సవమూర్తి ఆలయ మాఢవీధుల్లో ఊరేగించి భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి



మహాపూర్ణాహుతితో వసంతోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ అర్చకులు బాబుస్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఆలయ సూపరింటెండెంట్ రమేశ్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్, సుబ్బరాయుడు భక్తులు పాల్గొన్నారు.



## భారత్ సైన్యానికి మరింత శక్తినివ్వాలి

### తిరుత్తణి సుబ్రమణ్యస్వామి ఆలయంలో జనసేన పూజలు

**తిరుపతి,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** పహల్గామ్‌లో గతనెలలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడిచేసి 26మందిని హతమార్చడం, తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలతో భారత సైన్యం వీరోచితంగా పోరాడి భారత్ ప్రతిష్టను ప్రపంచానికి చాటారు.

భారత్ ,పాక్ మధ్య ఉద్రిక్త తలతో యుద్ధం జరగడం, చివరకు భారత్ ధాటికి పాకిస్తాన్ తప్పుతెలుసకుందని తిరుపతి జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రస్తుతం యుద్ధం విరమణ జరిగినా మళ్ళీ అవాంఛనీయసంఘటనలు చోటుచేసు కున్నా భారతప్రధాని నరేంద్రమోదీ,భారత సైన్యం ఆత్మస్థైర్యంతో అన్నివిధాలా శక్తిని ప్రసాదించాలని వేడుకున్నామన్నారు.జనసేనాని ,ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాలతో ప్రధాని మోదీకి దైవబలం మెండుగా ఉండాలని, సైనికులకు దేశనాయకత్వానికి తిరుత్తణి సుబ్ర మణ్యస్వామి ఆశీస్సులు ఉండాలని మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు చేశామన్నారు. దేశరక్షణకోసం ప్రదాని మోదీ తీసుకునే నిర్ణ యాలను జనసేన బలపరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన తిరుపతి, చిత్తూరుజిల్లాల నాయకులు తాతినేని వెంకటేశ్వరరావు, పొన్నా యుగంధర్, బాలసుబ్రమణ్యం, నరసింహ, ఎస్‌కె బాబు, రాజారెడ్డి, సికె రేవతి, దూది కుమారి, పొన్నాలచంద్ర, శివకుమార్, హరిశంకర్, ఆకేపాటి సుభాషిణి, కీర్తన,ఆర్కాట్ కృష్ణప్రసాద్, పగడాల మురళీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రప్రజలకు శుభాలు కలగాలి

### గంగమ్మజాతర పూజల్లో మాజీమంత్రులు

**తిరుపతి,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగర గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాతయ్యగుంట గంగమ్మజాతర వేడుకల్లో మంగళవారం మాజీమంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు, ఆర్‌కె రోజా కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఉదయం గంగమ్మకు సారెను తీసుకువచ్చిన మాజీమంత్రులు ఆలయంలో అమ్మవారికి సారె సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ ఇఒ జయకుమార్, అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. రాయలసీమలోనే తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఎంతో మహిమాన్వితమైన తల్లి అని, ఆమెను వేడుకుంటే అంతా శుభాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.


IHMH Institute of Hotel Management Hyderabad | पर्यटन मंत्रालय MINISTRY OF TOURISM | NCHMCT

**Institute of Hotel Management Catering Technology & Applied Nutrition**
F - Row, D.D. Colony, Vidyanagar, Hyderabad - 500 007 (Telangana).
Tel: 040-27427569, Mob: 8374787988, Email id: ihmhyd.principal@gmail.com and website www.ihmhyd.org.

**On behalf of National Council for Hotel Management and Catering Technology, Noida, IHM**
Hyderabad calls for application, from the eligible candidates to get admission in to 1st year of 3-Years B.Sc.-HHA (Hospitality & Hotel Administration) program with the following eligibility criteria against the residual vacancies at IHM-Hyderabad which is affiliated to NCHMCT:

1. Candidate must have passed 12th Examination from a recognized board, in any stream (Science/Arts/Commerce/ Vocational).
2. English should be one of the subjects in 12th level and student should have passed in the subject (English).
3. There is No Age bar
4. The program recognized by **Jawaharlal Nehru University** which awards the final degree.
5. Reservation as per government rules

Interested candidate must apply to the Institute by attaching self-attested copies of testimonials **at the earliest** in person. Applications may also be sent by post or vide email at ihmhyd.principal@gmail.com. The admission form and other details are available on the website www.ihmhyd.org

Admission help Line Numbers: **+91-8374787988**
Name of contact person **Mrs. Aruna / Mr. Prem Sagar** Mobile number of contact person **+91-9059440793**

Admission will be offered on the basis of a written test to be conducted by NCHMCT for residual vacancies for which the dates will be intimated to the eligible applicants. Candidates may follow institute website for information on the written test schedule.

**Principal/Secretary**



pnb Housing Finance Limited — Ghar Ki Baat

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001.
ఫోన్లు : 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్ www.pnbhousing.com
B.O.: #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జెవెల్లర్స్‌పైన, M.G రోడ్, విజయవాడ-520010.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002లోని నిబంధనలు 8(1) అనుసరిస్తూ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు ప్రతీ ఖాతాకు ఎదురుగా తెలిపిన మొత్తాలను సదరు నోటీసు/లు అందిన తేదీ(నోటీసు(లు) తేదీ నుంచి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఆయా రుణగ్రహీత/లను కోరుతూ ప్రతి ఖాతాకెదురుగా తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు/లు జారీ చేశారు.
సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/లు విఫలమైనందున, సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలో సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను ప్రతిఖాతాకెదురుగా పేర్కొన్న తేదీలనాడు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తి/ఆస్తులతో వ్యవహరించరాదని, ఆస్తులతో జరిపే ఏ వ్యవహారమైనా రుణ ఒప్పందం ప్రకారం మొత్తానికి, దానిపై వడ్డీకి PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. ఆస్తులు విడిపించుకోవడానికి, లభ్యం సమయం విషయంలో చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లో గల అంశాలు రుణగ్రహీత దృష్టికి తీసుకురాబడినది.

| రుణ అకౌంట్ నం. | రుణగ్రహీత/సహరుణగ్రహీత /హామీదారు(లు) పేరు | డిమాండు నోటీసు తేదీ | బకాయి మొత్తం | స్వాధీనతా తేది | తనఖా ఆస్తి వివరణ |
|---|---|---|---|---|---|
| HOU/VJ WD/1118/ 608384 B.O.: విజయవాడ | శ్రీ రాయపల్లి వెంకట భాస్కరరావు S/o. సత్యనారాయణ, డోర్ నెం. 11 337 2, డాన్ బాస్కో స్కూల్ దగ్గర, శ్రీ నగర్ కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503. వద్ద కూడా అందుబాటులో: 4వ అంతస్తు, సాలిటైర్ ప్లాజా, ఇమేజ్ హాస్పిటల్ ప్రక్కన, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-509325. శ్రీమతి కామేశ్వరి రాయపల్లి లక్ష్మి W/o. రాయపల్లి వెంకట భాస్కరరావు, డోర్ నెం. 11 337 2, డాన్ బాస్కో స్కూల్ దగ్గర, శ్రీ నగర్ కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503. వద్ద కూడా అందుబాటులో: పద్మావతి ఎన్‌క్లేవ్, 3వ అంతస్తు, డోర్ నెం. 19 7 10, రాజరాజేశ్వరి పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520015. | 14-02-25 | రూ. 31,61,511.25/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల అరవై ఒక్క వేల ఐదు వందల పదకొండు మరియు ఇరవై ఐదు పైసలు మాత్రమే) 14-02-2025 నాటికి బకాయి | సింబాలిక్ స్వాధీనతా 8వ మే 2025 | కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా సబ్-రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, రాజరాజేశ్వరిపేటలోని కంసాలిపేట, R.S. నం.74/2 హద్దులు ఈ విధంగా: ఉత్తరం : మెంత జ్ఞాన వెంకట కృష్ణ కిషోర్ మరియు ఇతరుల ఆస్తి. దక్షిణం : కెనాల్. తూర్పు : 30 వెడల్పు రోడ్. పడమర : షేక్ బాషా ఆస్తి 2394 చదరపు గజాలు లేదా 2001.69 చదరపు మీటర్ల సరిహద్దుల లోపల. 39.9 చదరపు గజాలు లేదా 33.36 చదరపు మీటర్ల అవిభాజ్య వాటా. షెడ్యూల్-బి : (ఫ్లాట్/అపార్ట్‌మెంట్ వివరణ) ఎ షెడ్యూల్‌లో పద్మావతి ఎన్‌క్లేవ్ పేరుతో ఒక అపార్ట్‌మెంట్ మూడవ అంతస్తులో నిర్మించబడిన ఫ్లాట్ నంబర్ 402. హద్దులు ఈ విధంగా: తూర్పు: కామన్ కారిడార్. దక్షిణం : బహిరంగం. పడమర : బహిరంగం. ఉత్తరం : ఫ్లాట్ నంబర్ 401పైన పేర్కొన్న సరిహద్దుల లోపల పద్మావతి ఎన్‌క్లేవ్ యొక్క మూడవ అంతస్తులో ఉన్న 610 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఫ్లాట్ నంబర్ 402 అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు మరియు 150 చదరపు అడుగుల ఉమ్మడి మరియు సాధారణ హక్కులు మరియు సౌకర్యాలతో పాటు దాని యొక్క అన్ని సౌలభ్య హక్కులు మరియు 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా. ఉత్తరం : ఫ్లాట్ నంబర్ 401 (రోడ్డు). దక్షిణం : బహిరంగం. తూర్పు : కామన్ కారిడార్. పడమర : బహిరంగం. |

ప్రదేశము : విజయవాడ, తేది: 14-05-2025 — అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.

-సెనెకా

# రుతుపవన సంకేతం

అటు వడదెబ్బలు, ఇటు వడగళ్లు రైతును కుదేలు చేసిన సంఘటనలు మన కళ్లెదుటే తారసపడ్డాయి. దాదాపు నెల రోజులకుపైగా అకాల వర్షాలకు రైతు లబోదిబోమన్నాడు. వడదెబ్బకుజనం నీరసపడ్డారు. ఆగని వర్షాలు ధాన్యాన్ని అమ్ముకోనీయలేదు. కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యం తీరా ధర రాకుండానే వర్షార్పణమయ్యాయి. ఈ రెండు ఉదంతాలు సకల జనాన్నీ నిండా ముంచాయనే చెప్పాలి. నిన్నటికి నిన్న తెలంగాణలో వడదెబ్బకు ముగ్గురు నేలకొరిగారు. మరో చోట్ల వడ్ల కొనుగోలు కేంద్రంలో పడిగాపులు పడిన ఓ రైతు ఎండ తీక్షణతో తన ధాన్యం రాశులమీదనే ప్రాణం వదిలాడు. పెద్దవంగర మండలం రామోజీ తండాకు చెందిన గుగులోతు క్లిషన్ (60) యాసంగి ధాన్యాన్ని పోచంపల్లి కొనుగోలు కేంద్రానికి తెచ్చాడు. తేమ ఎక్కువ ఉందని నిరాకరించగా ఆరుదలకు ఏర్పాట్లు చేశారు.ప్యాడీ క్లీనర్ సహాయంతో వడ్లు తూర్పారబడుతుండగా శోషతో కిందపడి చనిపోయాడు. ఇలాంటి సందర్భాలలో విపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడడం సర్వసాధారణం. పెట్టుబడి సాయాన్ని అరకొరగా అందించి, రుణమాఫీకి షరతులు పెట్టి, తీరా పంట ఉత్పత్తుల కొనుగోలులో కూడా ఉదారత కనిపించకపోవడంతో రైతులు సరైన ఉపశమనం దొరకని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు దిగుతున్నారన్న విషయం వాస్తవమే. ఎక్కడ ఉపశమనం దొరికినా రైతు సరిపెట్టు కుంటాడు. కానీ ప్రకృతి సహకరించక ప్రభుత్వాల సహా యమూ అందకపోతే చింతాకాంత్రుడౌతాడన్నది విదితమే. వడగళ్లు, వడదెబ్బలతో కుదేలవుతున్న జనానికి రానున్న కాలం మంచి చేయబోతోందని ఆనందపడుతున్నారు. రేపటి కాలం గురించి ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎండా కాలంలోనే వర్షాకాలపు ఛాయలు విస్తృతంగా కనిపస్తున్నాయి. వేసవి వెళ్లలేదు కానీ సోమవారం రాత్రి కురిసిన కుంభవృష్టితో హైదరాబాద్ నగరం తల్లడిల్లిపోయింది. నైరుతి రుతుపవనాల రాకకిది సంకేతం. తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ సూచికలు రైతాంగానికి, సాధారణ జనానికి ఎప్పటికప్పుడు అందుతూనే ఉన్నాయి. కొంతలో కొంత అప్రమత్తంగా ఉన్నా రైతాంగానికి ఏమాత్రం కలిసిరావడం లేదు. సాధారణ జనమైతే ఊపిరిపీల్చుకుంటున్నారు. ఇక రైతుల ఆశలన్నీ నైరుతి రుతుపవనాల రాకపైనే. దీని విషయంలో వాతావరణ శాఖ తాజా సమాచారాన్ని అందిస్తోంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున మంగళవారం సాయంత్రానికి అండమాన్ నికోబార్ దీవుల్లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. దక్షిణ బంగాళాఖాతంలోకి రుతుపవన ప్రవేశం ఉంటుంది. రుతుపవనాలు కేరళను యేటా జూన్ నెలలో తాకుతాయి. ఈసారి కాస్త ముందుగా అంటే మే 27 నాటికే తాకుతాయని అంచనా.ప్రస్తుత రుతుపవనాలు అండమాన్, బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముంది. తెలంగాణలో వాతావరణం రోజుకొకలాఉంది.ఎప్పుడు వానలు పడతాయో ఎప్పుడు ఉష్ణోగ్రత పెరుగుతుందో అనిర్దిష్టం. సోమవారం కొన్ని ప్రాంతాల్లో 42డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది. కొన్ని చోట్ల భారీ వర్షాలు పడ్డాయి. అనిశ్చిత వాతావరణం. రుతుపవన సంకేతాల వలన రేపటి వ్యవసాయానికి సురక్షిత బాటలు వేసుకునేందుకు వ్యవసాయదారులకు అవకాశముంటుంది. జూన్ 20న ఏరువాక పున్నమి. ఆ రోజు కన్నా ముందుగానే రైతు తన వ్యవసాయ క్షేత్రాన్ని సాగుకు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించిన నాటి నుంచి ఏరువాక వరకు పంట పొలాల్లో సందడి నెలకొంటుంది. రైతు తన క్షేత్రాన్ని సిద్ధం చేసుకుంటాడు. ప్రభుత్వాలు కూడా వర్షాకాల ప్రవేశానికిముందే వ్యవసాయ ప్రణాళికలను సిద్ధంచేసి రైతుకు విత్తనాలు ఎరువులు, రద్దు చేసే పనిలో పడతాయి. రైతులకు ఎక్కడా విత్తనాల కొరత లేకుండా ముందస్తుగానే కార్యాచరణకు దిగాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఖరీఫ్ కోసం 3.31లక్షల మెట్రిక్ టన్నుల ఎరువును,మరో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో ఉంచారు. ఒకటి, రెండుపంటలు తప్పితే మిగిలిన అన్నిరకాల పంట ఉత్పత్తుల కొనుగోళ్ల బాధ్యత రాష్ట్రప్రభుత్వాలపైనే పెట్టడం వలనతమపై భారీ ఒత్తిడి ఉందని దీనివల్లనే కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన అంగీకరించారు. రానున్న వర్షాకాలంలో అత్యధిక వర్షాలు పడతాయని ఇంతక్రితమే భారత వాతావరణ సంస్థ వెల్లడించింది. గత యేడాది కూడా ఇదే పరిస్థితి. అందుచే పంటల ఉత్పత్తుల విషయంలో తెలుగు రాష్ట్రాలు ఎటువంటి ఇబ్బందులూ పడలేదు. రబీలో మంచి దిగుబడులు సాధించాయి. అయితే చివరి రోజుల్లో అకాల వర్షాలే అన్నదాతల్ని ఇబ్బంది పెట్టాయి. తెలంగాణలో 79.88 లక్షల ఎకరాల్లో పంటలు సాగైతే,రికార్డుస్థాయిలో 59.78 లక్షల ఎకరాలలో ధాన్యం పండింది. కాగా ఈసారి ఆరబోత జరిగితేనే కానీ తేమ పోయే పరిస్థితి లేనందున టార్పాలిన్‌లు, పట్టాలవంటి సౌకర్యాలు లేక రైతులు యాతన పడ్డారు. ఇదే పరిస్థితి ఆంధ్రాలో ఎదు రైనా ముందు జాగ్రత్త చర్యగా అన్నీ సమకూర్చుకోగలిగినందున కొంత గట్టెక్కినట్లే. ఏదిఏమైనా ఈసారి ఖరీఫ్‌సాగుపై రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అన్నదాత ఆశలకు, అవసరాలకు అనుగుణంగా పాలకులు రుణాలు,ఎరువులు తదితరవన్నీ సకాలంలో అందించగలరని ఆశిద్దాం.

గొప్ప త్యాగాలు చేయగలిగినప్పుడు గొప్ప పనులు చేయగలం.



స్వామి వివేకానంద

క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరువళ్ళువర్

## ప్రజావాక్కు



### పాక్‌కు మరింత బుద్ధి చెప్పాలి

పెద్దన్న అని పిలుచుకునే అమెరికా జోక్యంతో ఇండో - పాక్‌ల మధ్య కాల్పుల విరమణ జరిగిన కొద్ది గంటల్లోనే పాక్‌మరల కాల్పులకు తెగబడింది. కొన్నిప్రశ్నలకు సరైన సమాధానంకావాలి. ఉగ్రవాదులందరిని తుదముట్టించడం పూర్తయిందా? పాక్ ఆక్రమించిన కాశ్మీర్‌లోని భూభాగం భారత్ వశంలోకి ఇంకాఎప్పుడు వస్తుంది? పాక్ లో తల దాచుకుంటున్న ఉగ్రవాదులైన మసూద్ అజర్, హాఫీజ్ సయీద్‌ను భారత్‌కు అప్పగించడానికి పాక్ ఒప్పుకున్నదా? విరమణ ఒప్పందం కుదిరిందన్నప్పుడు మరల పాక్ కాల్పులుజరిపితే ఎందుకు మరింత గట్టిగా ప్రతిస్పందించలేదు? సింధునది జలాలను పాక్‌లో ప్రవహింపచేస్తారా? కాల్పులవిరమణ ఒడంబడికకు కాలపరిమితి ఉంటుందా? భారత్‌లో ఉగ్రవాదుల దాడి ఇకముందు ఉండదా? సిందూర్ అనే నామధేయానికి పూర్తి న్యాయం జరిగినట్టేనా? పాకిస్థాన్‌ను నమ్మి అనేక సార్లు భారత్ భంగపడిన మాట వాస్తవమనే విషయం అందరికి తెలిసినదే. ఇప్పుడు చెప్పిన బుద్ధి సరిపోలేదు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రమోషన్లలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి

దృష్టి లోపంతో ఉన్న ఉద్యోగవికలాంగుల సమస్యలను వికలాంగుల సంక్షేమశాఖ తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి తెలియజేయాలి.అంధ లెక్చరర్స్ మరియు టీచర్స్‌కు దృష్టి లోపం వలన విద్యార్థుల సహకారం చేత బోర్డుపై రాయడం చదవడం జరుగుతుంది. వీరికి రిడర్స్ అలవెన్స్ పెంచాలి. నాన్ డ్యూటీలు వీరికి మినహాయింపు ఇవ్వాలి. గురుకులాలలో టీచింగ్ డైరీ రాయడం మినహాయించాలి. ప్రయాణ సౌకర్యానికి రాయితీ కల్పించాలి. ప్రమోషన్లలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### అవగాహన సదస్సులు నిర్వహించాలి

తెలంగాణలో ధరణి రద్దు చేసి భూభారతి యాప్‌లో భూ సమస్యలేకుండా చేసుకోటానికి ప్రజలలోరైతులకు అవగాహనా సదస్సులునిర్వహించాలి. రైతే రాజు కానీ రాయితీతో రైతు కూలీలకు తండ్రి తదనంతరం భూమిని వారసత్వంగా స్లాట్ బుకింగ్ లేకుండా తక్షణమే కుమారుని పేరున భూమిని పట్టా చేసియివ్వాలి.

-ఎస్. లక్ష్మీనారాయణ, భూపాలపల్లి

### స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి

వాహనాల వేగాన్ని నియంత్రించుటకు ప్రధాన రోడ్ల పైన వేసిన స్పీడ్ బ్రేకర్లు రోడ్డు నియమ నిబంధన ప్రకారం ఏర్పాటు చేసినారు. కానీ ఇతర రహదారులు, కాలనీ, గల్లి రోడ్లపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నవి ఈ స్పీడ్ బ్రేకర్లు చిన్నపాటి ఆనకట్టవలె ఎత్తుగా ఉండడం వలన ఎటువంటి వాహనదారులకైనా నడుపుటకు చాలా ఇబ్బంది పడవలసివస్తున్నది.ఈ స్పీడ్‌బ్రేకర్ల దగ్గర రోడ్లపై నీరు సక్రమంగా వెళ్లకుండా నిల్వ ఉండడం వలన రోడ్లు పాడైపోతున్నవి. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు అన్ని రకములైన వాహనాలు ఈ స్పీడ్ బ్రేకర్ వలన పాడైపోతున్నవి. కావున వెంటనే రోడ్డు నియమ నిబంధనలు అనుసరించి తగు విధంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి.

- దండంరాజు రాంచందర్ రావు, పాత బోయినపల్లి

### కొత్త ఆయుధాల సేకరణ

ప్రపంచం యుద్ధాలు జరిగాయి. ప్రాణ నష్టం చాలా జరిగినా తేలిన ఒక విషయం ఏమిటంటే జర్మనీ యుద్ధ సమయంలో మరీ కొత్త కొత్త ఆయుధాలు టార్పేడోస్ అనేక కొత్త టెక్నాలజీ డెవలప్ చేసి యుద్ధం పేరిట టెస్టులు చేసింది. అలాగే ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్థాన్ పై వాడిన డిఫెన్స్ సిస్టంలో అన్ని అంటే ఆకాష్, బ్రహ్మోస్, ఇతర బ్లాస్టిక్ మీసాయిల్స్, పాక్‌కు సప్లై చేసిన న్యూటెక్ అని నమ్మించి మార్కెట్ పెంచుకోవడానికి ఇచ్చిన చైనా,అమెరికా, తుర్కివాటిని తుక్కు కింద బ్లాస్ట్ చెయ్యడమే కాక ప్రపంచానికి ఎందుకు పనికిరావు అని నిరూపించింది.మనకు ఇటు మన వాటిని టెస్ట్ చేసుకునేందుకు అటు మన పవర్ నిరూపించింది. మన ధర్మం మనల్ని కాపాడుతుంది.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### వైద్యులకు సదుపాయాలు కల్పించాలి

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ తర్వాత సిజిహెచ్ ఎస్ పథకంఆరోగ్య సేవలకుఉంది. ఈపథకంతో ఉన్న ప్రస్తుత కేంద్రాలకు అద్దె భవనాలు ఎక్కువ. రాష్ట్ర ప్రభుత్వాలు వారి సొంత అవసరాలకు వీరుఅద్దెకు ఇవ్వలేరు. వైద్యులకు, లబ్ధిదారులకు తగినవసతి, కనీససదుపాయాలు లేవు.వైద్యుల కొరత, పరిమిత కేంద్రాలవల్ల ఎన్నో సమస్యలున్నాయి. రాష్ట్ర కేంద్రాల్లో ఉన్నత అధికార్లు ఉండడం వల్ల వైద్యాధికారుల సమస్యలు వారికి విన్నవించడం తప్ప నిర్ణయం, మార్పులు చేసే అవకాశం లేదు. ఫిర్యాదులు ఎన్నో అపరిష్కృతంగా ఉన్నాయి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'సిందూర్' ఉపశమనమా? శాశ్వత పరిష్కారమా?

**భారత్‌పాక్‌ల మధ్య సాగుతున్న భీకర పోరాటాన్ని ఇప్పటి వరకు భారత్ యుద్ధంగా ప్రకటించలేదు. కేవలంఉగ్రవాదుల ఏరివేతకు సంబంధించిన 'ఆపరేషన్ సింధూర్'లోని వివిధ దశలుగానే పేర్కొనడం గమనార్హం. పూర్తిస్థాయి యుద్ధం గనుక సంభవిస్తే భారత్ వద్దనున్న అధునాతన ఆయుధాలతో పాక్ కొద్దిరోజుల్లోనే భారత్‌చేతిలో ఓటమిచెందకతప్పదు. ఒక చిన్న దేశమైన ఉక్రెయిన్ బలమైన ఆయుధ సామర్థ్యంగల రష్యాతో సంవత్సరాల తరబడి పోరాడడం లేదా?అనే మీమాంస కొందరిలో ఉంది.పాక్ పరిస్థితివేరు, ఉక్రెయిన్ పరిస్థితి వేరు.ఉక్రె యిన్‌కు అమెరికా,నాటోలుసహకరించడం వలనే ఇంతకాలం యుద్ధం చేయగలిగింది.కాని పాక్‌కు సహాయం చేయడం బూడిదలో పోసిన పన్నీరుగానే ప్రపంచ దేశాలు భావిస్తు న్నాయి. భారత దేశానికి అనేక సందర్భాల్లో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకునే అవకాశాలొచ్చినా ఆ అవకాశాలన్నింటినీ జారవిడుచుకుని చారిత్రక తప్పిదం చేసిందని విశ్లేషకుల అభిప్రాయం.**



సుంకవల్లి సత్తిరాజు

ఇటీవల భారత్ పాక్‌ల మధ్య జరుగుతున్న భీకర పోరాటానికి స్వస్తి చెబుతున్నట్టుగా, ట్రంప్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ జరిగినట్టుగా వెలువడుతున్న వార్తలు గందరగోళానికి దారితీసాయి. అయితే పి.ఓ.కె ను భారత్‌కు పాక్ అప్పగించడమే సమస్యకు శాశ్వత పరిష్కారమని కాశ్మీర్ పై ఇతర దేశాల జోక్యం అంగీకరించబోమని భారత ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. అయితే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను దక్కించుకునే సువర్ణావకాశాన్ని భారత ప్రభుత్వం చేజేతులా జారవిడిచిందనే విమర్శలు వస్తున్న నేపథ్యంలో మోడీ జాతి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. భారత దేశ ఆయుధ, ఆర్మీ శక్తిని పాక్‌కు తెలియచెప్పామని, పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను తుదముట్టించామని, భారత్ త్రివిధ దళాల దాడులను పాక్ తట్టుకోలేక కాళ్ల బేరానికొచ్చిందని, ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. అయితే ఇదే సందర్భంలో ఆపరేషన్ సింధూర్ పేరిట భారత్ కొనసాగిస్తున్న యుద్ధాన్ని నిలుపుదల చేసానని, తాను జోక్యం చేసుకోకపోతే ఇరు దేశాల మధ్య అణుయుద్ధం సంభవించి, లక్షలాది మంది మరణించి ఉండేవారని ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు భారతదేశ పౌరుల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. అమెరికా అధ్యక్షుని వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా ఖండించింది. యుద్ధం ఆపకపోతే ఇరు దేశాలతో వాణిజ్య సంబంధాలను నిలుపుదల చేస్తానని తాను హెచ్చరించబట్టే భారత్ పాక్‌లు సంధి కుదుర్చుకున్నాయని ట్రంప్ చేసిన ప్రకటనలో వాస్తవముందా? అదే నిజమైతే భారత్ అమెరికాకు తలొగ్గినట్టేనని దేశ ప్రజలు భావిస్తారు. ఇప్పటికే సాంఘిక మాధ్యమాల్లో ప్రధానిపైన,అత్యున్నత స్థాయి అధికారుల పైన జరుగుతున్న ట్రోలింగ్‌ను తిప్పికొడుతూ, కేంద్ర ప్రభుత్వం పాక్‌కు గుణపాఠం చెప్పగలదా? ట్రంప్ తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోమని భారత్ కోరగలదా? పాక్ డి.జి.ఎం.ఓ కాళ్లబేరానికి రావడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించామని భారత్ చెబుతున్నది. అయితే అమెరికా పెత్తందారీ మధ్యవర్తిత్వాన్ని ఖండించడంలో చేసిన ప్రకటనలో అంతగా తీవ్రత కనిపించడం లేదు. ఈ కారణంగానే మోడీ ప్రభుత్వంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 1971వ సంవత్సరంలో ఇందిరాగాంధీ చేసిన సాహసంతో ప్రస్తుత ప్రభుత్వ చర్యను పోల్చి చూస్తూ మోడీని విమర్శిస్తున్న వారి సంఖ్య పెరుగుతున్నది. అయితే మోడీ దేశ భక్తిని శంఖించడం తగదు. ఏఏ కారణాలు కాల్పుల విరమణలో ప్రధాన భూమిక పోషించాయో మనకు తెలియదు. ఆపరేషన్ సింధూర్‌కు కేవలం తాత్కాలిక విరామమిచ్చామని, పాక్ తోక జాడిస్తే తగిన బుద్ధి చెబుతామని మోడీ దేశ ప్రజలకు విస్పష్టంగా చెప్పడం జరిగింది. భారత్‌కు సవాల్ విసిరిన ఉగ్రమూకలను తుదముట్టించడానికి కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్‌లోని పలు ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసింది. అయితే పాక్ ఆటలు భారత్ ముందు సాగలేదు. కేవలం రెండు మూడు రోజుల్లోనే పాక్ చేతులెత్తేసి శరణు వేడుకునే పరిస్థితి దాపురించింది. కేవలం టర్కీ తప్ప ఏదేశమూ పాక్‌కు సహాయం చేయలేదు. పాక్‌లో ఆర్థిక కారిడార్ నిర్మించుకుంటున్న చైనా కూడా పాక్ వెంటరాలేదు. బలూచిస్తాన్ పోరాట యోధులు తమ ప్రాంతాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నారు. తమకు ఎవరూ సహకరించడం లేదని, చివరికి ఇస్లాం దేశాలు కూడా మొహం చాటేసాయని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కన్నీటి పర్యంతమై పలాయనం చిత్త గించారు. పాక్ ఆర్మీలో లుకలుకలుప్రారంభమయ్యాయి. పాక్‌తో పూర్తిస్థాయి యుద్ధానికి భారత్ సంసిద్ధమోతుండగా ఇంతలోనే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన మధ్యవర్తిత్వంతో భారత్, పాక్‌లు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించినట్టు ట్వీట్



చేసి పాక్‌పై ఆగ్రహజ్వాలలతో రగిలిపోతున్న భారత దేశ పౌరులపై నీళ్ళుచల్లారు. ఎరుపెక్కిన కళ్ళతో, అపారమైన దేశ భక్తితో అలుపెరుగక పోరాడుతున్న త్రివిధ దళాల్లో ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవహించింది. పాక్ పతనంచూడాలనే ఆవేశంతో దేశ ప్రజలంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్న తరుణంలో 'సీజ్ ఫైర్' వార్త కారణంగా ఒక్కసారిగా దేశంలో స్తబ్ధత ఆవహించింది. విజయానికి అతి సమీపంలో ఉన్న సమయంలో భీకరంగా సాగుతున్న పోరుకు బ్రేకులు పడ్డాయి. అమెరికా మధ్యవర్తిత్వానికి కారణాలేమిటి? పాక్ పై యుద్ధం నిలుపుదల చేయడానికి ఇరుదేశాలకు అమెరికా ఎలాంటి సూచనలు చేసింది?ఇందుకు భారత దేశం ఎందుకు ఒప్పుకుంది? ఈ ఒప్పందానికి భారత్ విధించిన షరతులేమిటి? భారత్ పాక్‌యుద్ధం రెండు దేశాలకు సంబంధించిన విషయమని, జె.డి వాన్స్ చెప్పగా, అంతలోనే తాను ఇరు దేశాలకు మధ్యవర్తిత్వం వహించి కాల్పుల విరమణకు ఒప్పించానని ట్రంప్ ఎలా చెప్పగలరు? చైనా, సౌదీ అరేబియా, జి 7దేశాలు భారత్ పాక్ మధ్య సంధి కుదర్చడంలో ఎలాంటి పాత్ర వహించాయి? భారత్ విజయం సాధిస్తే పాక్‌లో తాను కొనసాగిస్తున్న నిర్మాణాలకు, ఆర్థిక కారిడార్‌కు భంగమని చైనా భావించిందా? ఏది ఏమైనప్పటికీ పాక్ విషయంలో భారత్ అందివచ్చిన అవకాశం చేజార్చుకోవడం వెనుక కారణ మేమిటి? ఇది మరో చారిత్రక తప్పిదమా? లేదా యుద్ధాల వలన భారత్ ఆర్థిక వ్యవస్థను ఉన్నత స్థానానికి తీసుకుపోలేమన్న కారణమా? అల్లకల్లోలంగా మారిన పాకిస్థాన్ గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రస్తుతం కాల్పుల విరమణకు అంగీకరించినా, కుక్కతోక వంకర అన్నట్టుగా భారత్‌పై దాడులు చేయదని గ్యారంటీ లేదు. పాక్ ప్రభుత్వంతో పాటు మిలటరీ కూడా ఉగ్రవాదుల కనుసన్నల్లోనే మెలగక తప్పదు. మత చాంధసవాదులైన ఉగ్రవాదులతో నిండిన పాక్‌లో ఉగ్రవాదులదే అంతిమ నిర్ణయం. అక్కడి ప్రభుత్వం కేవలం ఉత్సవ విగ్రహమే. భవిష్యత్తులో భారత్‌లో ఏ చిన్న ఉగ్రదాడి జరిగినా, దానిని యుద్ధ చర్యగానే భావిస్తామని భారత్ ఇప్పటికే ప్రకటించింది. ఉగ్రవాదులు పాక్ మాట వినరు. ఉగ్రవాదులతో పాక్ ఆర్మీ తన సాన్నిహిత్యాన్ని వదులుకోదు. ఉగ్రవాదులకు భారత దేశాన్ని నాశనం చేయడమే ఏకైక లక్ష్యం. కాబట్టి ఎన్ని ఒప్పందాలు కుదిరినా ఉగ్రవాదుల ధోరణిమారదు. భారత్‌ను ప్రశాంతంగా ఉండనీయరు.కాబట్టి భారత్ ఈసారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి. ఆర్థికంగాను, రక్షణపరంగాను అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్న పాక్‌ను లొంగ దీసుకుని, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను విలీనం చేసుకునే మరో అవకాశాన్ని కాల్పుల విరమణ ద్వారాభారత్ జారవిడుచుకున్నట్టుగా చాలామంది భావించారు. భారత్ పాక్‌ల మధ్య భీకర దాడులు కొనసాగుతున్న సమయంలో భారత్ అభ్యంతరం చెప్పినా పాక్‌కు ఐ.ఎం.ఎఫ్ 2.3 బిలియన్ డాలర్ల రుణం మంజూరు చేయడం వెనుక ఎవరి అదృశ్య హస్తముంది? ఏఏ దేశాలు పాక్‌కు ఆర్థిక సాయం చేయడానికి ఐఎఫ్‌ఎంను ఒప్పించాయి?ఐ. ఎమ్.ఎఫ్ రుణం వెనుక కాల్పుల విరమణ అంశం ముడిపడి ఉందా? అనే విషయం తేలాలి. భారత్‌పాక్‌ల మధ్య సాగుతున్న భీకర పోరాటాన్ని ఇప్పటి వరకు భారత్ యుద్ధంగా ప్రకటించలేదు. కేవలంఉగ్రవాదుల ఏరివేతకు సంబంధించిన 'ఆపరేషన్ సింధూర్' లోని వివిధ దశలుగానే పేర్కొనడం గమనార్హం. పూర్తి స్థాయి యుద్ధం గనుక సంభవిస్తే భారత్ వద్దనున్న అధునాతన ఆయుధాలతో పాక్ కొద్దిరోజుల్లోనే భారత్‌చేతిలో ఓటమిచెందకతప్పదు. ఒక చిన్న దేశమైన ఉక్రెయిన్ బలమైన ఆయుధ సామర్థ్యం గల రష్యాతో సంవత్సరాల తరబడి పోరాడడం లేదా? అనే మీమాంస కొందరిలో ఉంది. పాక్ పరిస్థితి వేరు, ఉక్రెయిన్ పరిస్థితి వేరు. ఉక్రెయిన్‌కు అమెరికా,నాటోలుసహకరించడం వలనే ఇంతకాలం యుద్ధం చేయగలిగింది.కాని పాక్‌కు సహాయం చేయడం బూడిదలో పోసిన పన్నీరుగానే ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. భారత దేశానికి అనేక సందర్భాల్లో పాక్‌ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకునే అవకాశాలొచ్చినా ఆ అవకాశాలన్నింటినీ జారవిడుచుకుని చారిత్రక తప్పిదం చేసిందని విశ్లేషకుల అభిప్రాయం. ఏది ఏమైనప్పటికీ తాజాగా భారత్ తనకు అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకోలేక అమెరికా ట్రాప్‌లో ఇరుక్కుపోయి, అప్రతిష్ఠపాలైనట్టు ఎంతోమంది విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉగ్రవాదులు భారత్‌వైపు కన్నెత్తి చూడకుండా భారత ప్రభుత్వం పాక్‌పై కఠిన నిబంధనలు విధిస్తే సమంజసంగా ఉండేది. అప్పుడే ఆపరేషన్ సింధూర్‌కు సార్థకత చేకూరేది. ●

# వ్యవసాయ భవిష్యత్తుకు డిజిటల్ మార్గదర్శనం

డి. అశోక్

భారతదేశం వ్యవసాయ ప్రాధాన్యత గల దేశం. దేశ జనాభాలో సగానికి పైగా ప్రజలు ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ప్రపంచం డిజిటల్ యుగంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో,వ్యవసాయ రంగం కూడా సాంకేతిక పరిజ్ఞానం వైపు దూసుకెళ్తోంది. ఈ పరిణామంలో డిజిటల్ వ్యవసాయం కీలక పాత్రపోషిస్తోంది. డిజిటల్ వ్యవసాయం అనేది డేటా, సమాచారం, సాంకేతిక పరిజ్ఞానాల ఆధారంగా వ్యవసాయ చర్యలను ప్రణాళిక చేయడం, అమలు చేయడం, విశ్లేషించడం. ఇందులో కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రిమోట్ సెన్సింగ్, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్‌సిస్టమ్, డ్రోన్లు, మొబైల్ అప్లికేషన్లు వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తారు. ఈ విధానం ద్వారా రైతులు తమ పొలాలకు సంబంధించిన రియల్ టైం సమాచారం తెలుసుకోవచ్చు.విత్తనాల ఎంపిక, సాగు విధానం, నీటిపారుదల, క్రిమిసంహారకాలు, మార్కెట్ ధరలు వంటి విషయాల్లో సమగ్ర సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. డిజిటల్ వ్యవసాయ ప్రయోజనాలు ఎన్నో గమనించవచ్చు. సరైన సమాచారం ఆధారంగా సాగు చేస్తే పంట దిగుబడి మెరుగవుతుంది. రైతుల ఆదాయం పెరుగుతుంది. మార్కెట్ సమాచారం ఆధారంగా సరైన సమయంలో పంటలుఅమ్మితే మంచి ధర లభిస్తుంది. నీరు, ఎరువులు, ఔషధాల వాడకాన్ని కచ్చితంగా నియంత్రించవచ్చు. ఇన్పుట్‌లను అర్థవంతంగా వినియోగించడంతో పర్యావరణంపై ప్రభావం తగ్గుతుంది. అధిక దిగుబడితో ప్రజలకు సమృద్ధిగా ఆహారం లభించే అవకాశముంటుంది.




పంటల పెరుగుదల, తెగుళ్లు, వాతావరణం వంటి అంశాలను విశ్లేషించి నిర్ణయాలు తీసుకునేలా చేస్తాయి. పొలాల్లోని తేమ స్థాయి, ఉష్ణోగ్రత, గాలి తేమ వంటి సమాచారం ఇవ్వడంలో సహాయపడతాయి. పొలాలపై అవలోకనం చేయడం, ఔషధాలు పిచికారీ చేయడం వంటి పనుల్లో ఉపయోగపడతాయి. భూభాగాన్ని విశ్లేషించేందుకు, ఏ భూమిలో ఏపంట మంచిదో నిర్ణయించేందుకు ఉపయోగపడతాయి.డిజిటల్ వ్యవసాయంలో సవాళ్లు కూడా లేకపోలేదు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్, ఎలక్ట్రిసిటీ మౌలిక వసతుల కొరత కనిపిస్తుంటుంది. రైతుల్లో సాంకేతిక అవగాహన లేకపోవచ్చు. డేటా ప్రైవసీ, భద్రతపై చట్టాలు స్పష్టంగా లేకపోవచ్చు. చిన్న రైతులకు సాంకేతిక పరికరాల ధరలు అధికంగా ఉండడం కూడా ఆటంకమే. డిజిటల్ వ్యవసాయం భారతీయ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తోంది. ఇది కేవలం ఉత్పాదకతే కాదు, రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచే శక్తిని కూడా కలిగిఉంది. ఈ రంగం చిట్టచివర కొలమానం కాకుండా, వ్యవసాయ ఆర్థికతకు మార్గదర్శిగా మారుతోంది. 'ఇండస్ట్రీ 4.0' వలె 'డిజిటల్ వ్యవసాయం' వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోందని సంస్థ విశ్వాసం వ్యక్తం చేసింది. భారతదేశం డిజిటల్ వ్యవసాయం దిశగా ముందుకు సాగుతోంది.ఇది ఇప్పటికీ ప్రారంభ దశలోఉన్నా,అభివృద్ధి తేవడానికి ప్రభుత్వం, పరిశోధనా సంస్థలు, స్టార్టప్‌లు,ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ల భాగస్వామ్యం చాలా అవసరం. రైతులను డిజిటల్ టెక్నాలజీతో చేతనంగా చేయడం ద్వారా, దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో స్థిరమైన అభివృద్ధిని సాధించవచ్చు. ●

# కులగణన పేదలను గుర్తించేందుకేనా?



ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలిపేదే వర్గ విశ్లేషణ అని భారత రాజ్యాంగం భావించితే, కాదు కులమని సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా పదేపదే తెలిపింది. కుల ఆధారిత జీవనాధార అంతరాల సమాజం మనది. 1931 సెన్సస్ ప్రకారం 4147 కులాలుగా గుర్తించినారు. యంత్ర పొలిటికల్ సర్వే ప్రకారం 6325కులాలు దేశంలో ఉన్నాయి. 2011లో యూపీఏ గవర్నమెంట్-2 నిర్వహించిన సోషియో ఎకనామిక్ సర్వే ప్రకారం 4673034 కులాలు ఉపకులాలు గోత్రాలు కలిగిన వారిగా గుర్తించడం జరిగింది(దీనిని విడుదల చేయలేదు). ఈ దేశం కులాలమయం. అభివృద్ధి ఫలాలు అందరికీ అందలేదు. బీహార్‌లో జరిగిన కులగణాల వలన అక్కడ మూడింట రెండు వంతులు వెనుకబడిన వర్గాల ప్రజలు కర్ణాటకలో జరిగిన సామాజిక ఆర్థిక సర్వే ప్రకారం 50శాతం పైగా రిజర్వేషన్లు కావాలని వెనుకబడిన వర్గాలు కోరుకుంటున్నారు. కులగణన జాతీయ సమస్యగా మారింది. కులగణన కోరిన రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్‌గా పేర్కొన్న వాళ్లు ఇప్పుడు అదే కులగణన కోరుకుంటున్నారు. వీళ్ళు రూరల్ నక్సలైట్లా? వీరి ప్రకారంనిన్నటి వరకు దేశంలో నాలుగే నాలుగు కులాలు ఉండేవి అవి ( పేదలు ,యువత, స్త్రీలు, రైతులు). ఇప్పుడు వీళ్ల దేశంలో ఉన్న అన్నికులాలను వారి సామాజిక ఆర్థిక రాజకీయ స్థితిగతులను గురించి లెక్కించుతారా? లేదా దేశంలోని వివిధ కులాల శాతం మాత్రమేనా? అప్పుడు కులగణన రాజకీయ లబ్ధి కోసమే అవుతుంది. ఓబీసీలకు రాజ్యాంగం తొలి ప్రతిలో రిజర్వేషన్ లేదు. తమిళనాడులో నిరసనలను చెలరేగాక సుప్రీంకోర్టు జోక్యంతో రాజ్యాంగాన్ని తొలి సవరణకు ఆర్టికల్ 15(4) చేర్చి రాష్ట్రాల స్థాయిలో విద్యా ఉద్యోగాలు రిజర్వేషన్ కల్పించారు. అయితే కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఈ సౌకర్యం కల్పించలేదు. ఓబీసీలు సామాజిక విద్య ఆర్థిక రంగాల్లో ఎదుర్కొంటున్న వివక్ష వెనుకబాటుతనం పేదరికలను తొలగించడానికి అవసరమైన సూచనలు ఇవ్వడానికి 1979 జనవరి 1న అప్పటిప్రధాని మొరార్జీ దేశాయి బిపి మండల్ కమిషన్ వేశారు. దేశ జనాభాలు ఓబీసీలు 54శాతం ఉన్నారని మండల కమిషన్ తేల్చింది. వారికి కేంద్ర ప్రభుత్వంలో ప్రభుత్వ రంగసంస్థల 27శాతం రిజర్వేషన్ కల్పించాలని సూచించింది. ఆ సిఫార్సులన్నీ ఒక దశాబ్దం తర్వాత 1990 ఆగస్టు 7న అప్పటి ప్రధాని వీపీ సింగ్ ఆమోదించారు. ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించడం



సహించలేని ఆధిపత్య కులాలు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోయాయి. ఉత్తర భారతదేశంలో నిరసనజ్వాలలు చెలరేగాయి. స్వాతంత్రం వచ్చాక గడిచిన 78 ఏళ్లలో 14 మంది ప్రధానులు మారారు గాని ఒక్కరూ కులగణాల జరపడానికి సాహసించలేదు. బ్రిటిష్ ప్రభుత్వంలో జనాభా లెక్కల కమిషనర్‌గా ఉన్న జెహెచ్ హతాన్ 1931లో మనదేశంలో కులగణనను నిర్వహించాడు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉండగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ 2011లో సామాజిక ఆర్థిక కులగణనను నిర్వహించింది. దానిమీద నిరసనలు చెలరేయగలడంతో ఆ నివేదికను బయటకు రాకుండా నిలిపివేశారు. మనం ఇప్పటికీ 90ఏళ్ల క్రితంకులాల గణాంకాల ఆధారంగానే దేశ జనాభాలో కులాల శాతాల గురించి మాట్లాడుతున్నాం. జనాభా లెక్కల్లో ఎస్సీ ఎస్టీలు వరకు వివరాలు సేకరిస్తుంటారు. అది కూడా 2011 తర్వాత ఆగిపోయింది. 78ఏళ్ల స్వాతంత్ర్యం కులగణన నిర్ణయాన్ని గొప్ప చర్యగా భావించడం రాజకీయంగా సబబే కావచ్చు కానీ దాని వెనుక సామాజిక ఆర్థిక రంగాల్లో వైఫల్యమే కొట్టొచ్చినట్లు కనబడుతుంది. వైఫల్యాలు పునరావృతం కాకుండా ఎటువంటి చర్యలు,విధానాలు చేపట్టాలో స్పష్టం చేయకుండా కేవలంకులాలను లెక్కించడం వల్ల జరిగేలాభం పెద్దగా ఉండదు. కులంతోపాటు ఉద్యోగ, విద్య,ఆస్తులు వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే రాజకీయ రంగమే చాలా ఒడిదుడుకులకు లోను కావలసి వస్తుంది. కులజనాభాను బట్టి ఉద్యోగాలు పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఇది జాతీయ సమస్యగా ఉన్నది. అందుకోసం రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిమితిని ఎత్తివేయాలని గట్టిగా కోరుతోంది. దేశవ్యాప్తంగా కులలెక్కలు అందుబాటులోకి వస్తే ఆపరిమితి తొలగించాలనే ఒత్తిడి తీవ్రమోతుంది. ఆర్థికాభివృద్ధి ఫలాలు అందరికీ అందని విధానాలు ఎప్పటిలాగే కొనసాగితే కులం ప్రాంతం ఆధారంగా కొత్త డిమాండ్లు పుట్టుకొస్తూనే ఉంటాయి. కులాల్లో ఆర్థిక అంతరాలను పరిగణలోకి తీసుకొని మాత్రమే రిజర్వేషన్ కల్పించాలని ఉన్నత న్యాయస్థానాలు చేస్తున్న విజ్ఞప్తులను పట్టించుకోవాల్సిన సమయంవచ్చింది. ఆదాయ సంపద అసమానత్వం మనభారత్లో చాలా తీవ్రంగా ఉందని ఇప్పటికే ఎన్నో అధ్యయనాలు వచ్చాయి. పరిస్థితిని ఎంతో కొంత చక్కదిట్టడానికి తోడ్పడితేనే కులగణన సార్థకత లభిస్తుంది. దానికి విరుద్ధంగా జరిగితే ప్రజాస్వామ్యం సంకుచిత భావాలతో సతమతమైపోతుంది. హేతుబద్ధత లోపిస్తుంది. పేదరికం నిరుద్యోగాన్ని ఆదాయ అసమానతలను తొలగించుకోవాలనుకునే వారికి కులగణన జనగణన అనే ప్రశ్నలు ఎందుకు వస్తాయి? ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో ఎన్ని ఓట్లు దండుకోవచ్చు అనుకునే వాళ్లకు కులగణన అవసరమేమో ఇదే కదా ఓటు బ్యాంకు రాజకీయమంటే. జనగణలోనే కులగణన చేయకూడదా? జనాభా లెక్కల్లోనే కులగణన చేసి ఎవరు అభివృద్ధి ఫలాలు అందుకోలేకపోతున్నారు చెప్పగలం. అప్పుడు కులపరమైన విభజన సమాజంలో ఉండే అవకాశంలేదు.కులగణన అనేది రాజ్యాంగం పరిధిలోనిది. 246అధికరణం కింద ఏడో షెడ్యూల్లో 69వజాబితాలో జనాభా లెక్కల ప్రస్తావనఉంది. ఇది కేంద్ర ప్రభుత్వ బాధ్యతని రాజ్యాంగం చెబుతున్నది. ●

# విజయవాడ వార్త



## ఆలయాభివృద్ధి పనుల పురోగతిపై ఇఓ పరిశీలన

ఇంద్రకీలాద్రి, మే 13, ప్రభాతవార్త : దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇఓ వికె శీనా నాయక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన దుర్గమ్మవారి ఆలయంలో రాష్ట్రప్రభుత్వం సంకల్పం మేరకు అభివృద్ధి పనులు జరిగి భక్తులకు విశేషసేవలందించాలన్నారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు. దాత సహకారంతో నిర్మాణమవుతున్న నూతన యాగశాల, నూతన పూజా మండపాలు అందుబాటులోకి తేవడానికి క్షేత్రస్థాయి పర్యటన చేశారు. వాటిని త్వరగా భక్తులకు అందుబాటులోకి తేవాలని ఇఓ ఆదేశించారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం చుట్టూ పచ్చదనం పెంపు చేయాలని అధికారులను ఆదేశించారు.

**దుర్గమ్మవారి సేవలో మంత్రి నాదెండ్ల మనోహర్:** దుర్గమ్మవారిని మంగళవారం రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన ఇఓ దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



**మే 14న హుండీ లెక్కింపు:** దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను ఈనెల 14న బుధవారం నాడు లెక్కిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

**ఎంపి శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇఓ:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌ను కలిసి ఆలయాభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ఇఓ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌కు దుర్గమ్మవారి ప్రసాదాలను, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. ఈ సందర్భంగా ఎంపి శివనాథ్ దుర్గమ్మవారి ఆలయాన్ని కేంద్ర ప్రభుత్వ పథకం అయిన ప్రసాద్ పథకం ద్వారా అభివృద్ధికి తాను కేంద్రమంత్రులను సంప్రదిస్తున్నట్లు తెలిపారు.



## పన్నులను సకాలంలో వసూలు చేయండి : కమిషనర్ ధ్యానచంద్ర


**విజయవాడ కార్పొరేషన్,మే 13,ప్రభాతవార్త :** పన్నులు నగరాభివృద్ధికి మూల స్థంబాలని ప్రజల నుండి రావాల్సిన పన్నులను సకాలంలో వసూలు చేయడం ప్రతి అడ్మిన్ సెక్రటరీ భాధ్యతని



మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆయన అధ్యక్షతన నూతన భవనంలోని మీటింగ్ హాల్లో రెవిన్యూ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ జి.సృజన (రెవిన్యూ)అథ్వర్యంలో వార్డ్ అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ సమీక్షలో నగరం లోని పన్ను వసూళ్ళ స్థితి,వసూలు ప్రక్రియలో ఎదురురయ్యే సమస్యలు,తదితర అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు అడ్మిన్ సెక్రటరీలు తమ విధుల్లో భాగంగా ప్రజల నుండి పన్నులు వసూలు చేసే చర్యలు చేపట్టాలని,నగరాభివృద్ధి,పౌరసేవల నిర్వహణకు ఆర్థిక వనరులు అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో అడ్మిన్ సెక్రటరీలు తమ పని సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను కమీషనర్‌కు వివరించగా,ఎటువంటి ఇబ్బంది లేకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్లు హెలెన్,శ్రీనివాస్,శర్మ,రెవిన్యూ ఇనస్పెక్టర్లు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తీర్ణం గురించి వివరించిన ఏసిపి మోహన్‌బాబు

**విజయవాడ కార్పొరేషన్,మే 13,ప్రభాతవార్త:** మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్‌బాబు సర్కిల్-3 పరిధిలోని పుల్లేటి కాలువ డ్రైన్ నిర్మాణం పనుల సందర్భంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 అడుగుల రోడ్డు విస్తరణలో భాగంగా అక్కడ నివసిస్తున్న వారితో సమావేశాన్ని నిర్వహించారు. వారికి మాస్టర్ ప్లాన్ ప్రకారం జరుగబోతున్న రోడ్ విస్తీర్ణం,పుల్లేటి కాలువ డ్రైన్ నిర్మాణ అంశాలను వివరించారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ మతిన్,ప్లానింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



## స్టేట్ ఎస్సీ కమీషన్ చైర్మన్‌గా కొత్తపల్లి శామ్యూల్ జవహర్ నియామకంపై హర్షం

**ఎ కొండూరు, మే 13, ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకుడు దళితుల ముద్దుబిడ్డ కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌కు సిఎం చంద్రబాబు రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ బలుమూరి నాగపద్మ, మట్టా ఉషారాణి, మరకాల కృష్ణకుమారి తదితర మహిళ నేతలు జవహర్‌ను కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జవహర్‌కు రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల నాగపద్మ, ఉషారాణి, కృష్ణకుమారి సిఎం చంద్రబాబుకు హర్షం ప్రకటించారు.



## ఘనంగా గుల్బర్గా బందానవాజ్ ఉర్సు మహోత్సవం

**ఎ కొండూరు, మే 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్‌లో అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ బాబా అతావుల్లా షరీఫ్ బొగ్దాది బాబా ఆశీస్సులతో పీఠాధిపతి బాబా ఆధ్యాత్మిక వారసుడు పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ కర్ణాటకలోని గుల్బర్గా షరీఫ్‌లో వేంచేసి ఉన్న హుజూర్ హజరత్ సయ్యద్ ఖ్వాజా బందా నవాజ్ గేసూదరాజ్ షహిన్ షాహె దకన్ గుల్బర్గా షరీఫ్ (ర.అ) వారి ఉర్సు మహోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అతావుల్లా బాబా దర్బార్ అండ్ దర్గాలో అత్యంత భక్తి శ్రద్దలతో సాంప్రదాయబద్దంగా ఘనంగా ఖాజా బాబా నిర్వహించారు. ఈ సందర్భంగా కులమతాలకతీతంగా దర్బార్ అండ్ దర్గాకు వచ్చిన అతావుల్లా బాబా భక్తులకు దివ్య అన్న సమారాధన లంగర్ షరీఫ్ ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో దర్బార్ అండ్ దర్గా ప్రతినిధులు జాఫర్ సాదిఖ్, బొగ్దాది, తాజ్‌ఖాదర్ బాబు పాల్గొన్నారు.



## పల్లె పండుగ సిసి రోడ్ల నిర్మాణం బిల్లులు రాక గుత్తేదార్లు లబోదిబో

**ఎ కొండూరు, మే 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విసన్నపేట మండలాల్లో కూటమి ప్రభుత్వంలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గుత్తేదార్లు నిర్మాణం చేసిన రోడ్లకు గత 6 నెలల నుండి ఒక్క రూపాయి బిల్లులు కింద ప్రభుత్వం చెల్లించకపోవడంతో గుత్తేదార్లు వడ్డీలకు తెచ్చి సిసి రోడ్ల నిర్మాణం చేపట్టిన రోడ్లకు సంబంధించి డిసిఎం పల్లె పండుగ కింద ప్రతి గురువారం పేమెంట్‌లు చెల్లిస్తామని ప్రకటించడంతో యుద్ద ప్రాతిపదికన సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసిన గత 6నెలల నుండి బిల్లుల రాక వడ్డీలు కట్టలేక గుత్తేదార్లు లబోదిబో మంటున్నారు. ఇకనైనా ఈ నియోజకవర్గం 4 మండలాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించి ఆదుకోవాలని గుత్తేదార్లు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే గోగులంపాడులో ఎండాకాలంలో నీటితొట్టెల నిర్మాణానికి సంబందించి బిల్లులు రాకోవడంత వీటి నిర్మాణం పూర్తి చేసుకున్న వారు ఆందోళన చెందుతున్నారు. ఈ బిల్లులు కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## దివ్యాంగులకు వెన్నుదన్నుగా నిలుస్తాం

### -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరుతూర్పు,మే13,ప్రభాతవార్త:** దివ్యాంగులకు ఉపకరణాలు ఇవ్వడం ద్వారా వారికి వెన్నుదన్నుగా నిలవబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో దివ్యాంగులకు ఉపకరణాలు అందించేందుకుగాను అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూదోట సునీల్ తో కలిసి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ దివ్యాంగు లను, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఎంత కాలం నుంచి సమస్య ఉంది? ఏ విధంగా అవయవ లోపం ఏర్పడింది? కుటుంబ పరిస్థితి ఎలా ఉంది? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి అధైర్యపడవద్దని సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందని చెప్పారు. గత ప్రభుత్వంలో దివ్యాంగు లకు ఇచ్చిన ఉపకారణాలు వారికి ఉపయోగపడేవి కావని, దీంతో తీవ్ర సమస్యలు ఎదుర్కొనే వారిని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో దివ్యాంగులకు ఎలాంటి పరికరాలు అవసరమో గుర్తించి, కొలతలు తీసుకొని అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఏర్పాట్లు చేశారని ఆయన వెల్లడించారు. ఉపకారణాలు సిద్ధం చేస్తున్న ఆలింకో సంస్థ ప్రతినిధులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రెండు సెంట్ల స్థలం ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇల్లు కట్టుకోలేని వారికి ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందని వెల్లడించారు.




## తాగునీటి సరఫరా పైపు లైన్లు డ్రైన్లలో ఉండరాదు: కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,మే 13,ప్రభాతవార్త:** డ్రైన్లలో పర్యటించి డ్రైన్లలో ఎటువంటి త్రాగునీటి పైప్‌లైన్లు త్రాగునీటి సరఫరా పైప్‌లైనులు ఉండరాదని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 30వ డివిజన్ దేవీనగర్,జివిఆర్‌నగర్ పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు త్రాగునీటి సరఫరా చేసే విషయంలో అశ్రద్ద వహించరాదన్నారు. డ్రైన్లో త్రాగునీటి పైపులైన్లు ఎట్టిపరిస్థితుల్లోనూ ఉండరాదని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా పైప్‌లైన్లు విడిగా పెట్టి త్రాగునీటి సరఫరాలో డ్రైనులో కలవకుండా చూసుకునేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎనిమిటీ సెక్రటరీలు ప్రతిరోజు త్రాగునీటి శుద్ధత పరీక్షలు చేయడమే కాకుండా వారి వారి వార్డులలో కలవకుండా చూసుకోవాలని, వారు అధికారులకు ప్రతిరోజు నివేదికను సమర్పించాలని,అధికారులు ఎప్పటికప్పుడు నివేదికను పర్యవేక్షించాలని దేశించారు. వార్డులో ఉన్న సమస్యలన్నీ క్షేత్రస్థాయిలో తెలిపేందుకు అక్కడున్న ప్రజలతో మాట్లాడి,వారి సమస్యలను ఆయన తెలుసుకున్నారు ద్విచక్ర వాహనంపై వార్డు మొత్తం పర్యటించి, ఆ వార్డులో గల పారిశుధ్య నిర్వహణ,కన్‌స్ట్రక్షన్ ఉంటే డిమోలిషన్,వ్యర్థాల సమస్యలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జివిఆర్‌నగర్‌లో నిర్మాణ జరుగుతున్న ఎలివేటెడ్ సర్వీస్ లెవెల్ రిజర్వాయర్,డ్రైనేజి పంపింగ్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురవాలని అధికారులను ఆదేశించారు.



## జవహర్‌కు ఘన సత్కారం

**తిరువూరు, మే 13, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌ను



తిరువూరు పట్టణ తెలుగుదేశం నాయకులు కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలియచేశారు. అభినందనలు తెలియచేసిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ షేక్ అబ్దుల్ హుస్సేన్ మాదల హరిచరణ్ కిట్టు కందిమల్ల శేషగిరి పర్వతం శ్రీనివాసరావు, నాలా సురేంద్ర కామాల రామారావు వెంకటేశ్వరరావు మరియు ఇతర నాయకులు ఉన్నారు.

## ఘనంగా వడ్డెర ఓబన్న విగ్రహా ఆవిష్కరణ

**కంచికచర్ల మే 13 ప్రభాతవార్త:** వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో తొలితరం స్వతంత్ర సమరయోదుడు, రేనాటి ముద్దుబిడ్డ వడ్డెర ఓబన్న విగ్రహా ఆవిష్కరణను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందిగామ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్



తంగిరాల సౌమ్య వడ్డెర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మల్లే ఈశ్వర్ వడ్డెర మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు వడ్డెర కుల నేతలు, నాయకుడుల సంఘ సభ్యులు తదితరులు వడ్డెర ఓబన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మల్లే ఈశ్వర్ వడ్డెర మాట్లాడుతూ బ్రిటిష్ వారి నిరంకుశ తత్వాన్నిఅక్రమ పన్నుల వసూళ్లపై తిరుగుబాటు చేసిన తొలితరం స్వతంత్ర సమరయోధుడు వడ్డేర ఓబన్న అని అన్నారు. ఆయన సేవలను గుర్తించి వడ్డేర ఓబన్న జయంతి జనవరి 11 న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించటం జరుగుతుందని అన్నారు. అలాంటి మహా వీరుడి విగ్రహాన్ని జుజ్జూరు గ్రామంలో ఏర్పాటు చేయటం మంచి శుభ పరిణామంఅని అన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

## భారత గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ల్యాండ్ రికార్డ్ డిజిటలైజేషన్ పై రెండు రోజుల వర్క్ షాప్

**గుంటూరుతూర్పు,మే13,ప్రభాతవార్త:** జాతీయస్థాయిలో జరుగుతున్న కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ వర్క్ షాప్ ఈసారి గుంటూరు కేంద్రంగా జరగబోతుంది. గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రయత్నం కారణంగా ఈ వర్క్ షాప్ రెండు రోజులు పాటు గుంటూరులో జరగబోతుంది. వివరాల్లోకి వెళితే... దేశంలోని ప్రతీ పౌరుడికి ఆధునిక సాంకేతికతతో కూడిన భూ రికార్డులను అందించడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుంది. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ ఆధునికీకరణ కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ఉద్దేశించి కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ రెండు రోజుల వర్క్ షాప్ ను ప్రజల ముందుకు తీసుకురానుంది. కాగా గ్రామీణ అభివృద్ధి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ తీసుకున్న ప్రత్యేక చొరవతో... గుంటూరులో చేపడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాగా గుంటూరులోని స్థానిక ఐటిసి వెల్కమ్ హోటల్ లో మే నెల 15, 16వ తేదీల్లో ఈ వర్క్ షాప్ ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఏపీ రెవెన్యూ ప్రత్యేక ప్రధాన సెక్రటరీ జయలక్ష్మి, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రటరీ మనోజ్ జోషి అలాగే వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఇతర అదనపు సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.



## శక్తిపంప్స్ వ్యాపార వృద్ధి

**విజయవాడ, మే 13, ప్రభాతవార్త :** తమ వార్షిక ఆర్థిక నివేదికల్లో కంపెనీ ఆదాయం 83.6శాతం పెరిగినట్లు శక్తి పంప్స్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ దినేష్ పాటిదార్ పేర్కొన్నారు. అన్ని కీలక మెట్రిక్స్‌లో ఎఫ్‌వై25లో అద్భుతమైన ఆర్థిక పనితీరు కనబరచామన్నారు. దేశీయ, ఎగుమతి వ్యాపారాల్లో బలమైన వృద్ధి సాధించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో అమలు చేస్తున్న స్కీంలతో పాటు సోలార్ రూఫ్‌టాప్ రంగం తదితరాల్లో తాము మరింత వృద్ధిని రాబోయే రోజుల్లో సాధిస్తామన్నారు.

## ఆరోగ్య నిపుణులు ఎంపిక చేసిన ఆరోగ్యకరమైన స్నాక్స్

**విజయవాడ, మే 13, ప్రభాతవార్త :** ఇరు భోజనాల మధ్య సమయంలో కలిగే ఆకలి, బరువు పట్ల అమిత జాగ్రత్వ పడేవారికి స్నాక్స్ అడ్డంకి వుంటాయని కానీ స్నాక్స్ సరిగా తింటే అది సమస్య కాదని ఆరోగ్యనిపుణులు పేర్కొన్నారు. బాదం, పండ్లు, కూరగాయల వంటి పోషకాలుండే ఆహారాలతో ఆరోగ్య లక్షణాలుంటాయని, అలాగే గుప్పెడు బాదం, మూంగ్‌దాల్ చిల్లా, మొలకలు భేల్, దోసకాయ సలాడ్‌తో పనీర్‌కూట్స్, వేయించిన శనగలు ఆరోగ్యకర మన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### నలుగురు వ్యవసాయ కూలీలు మృతి

**వినుకొండ,మే13,ప్రభాతవార్త:** వినుకొండ మండలం రామిరెడ్డిపల్లి సమీపంలోని కర్నూలు- గుంటూరు జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో నలుగురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లికి చెందిన ఆరుగురు కూలీలు బొలెరో వాహనంలో బయలుదేరారు. వినుకొండ మండలం రామిరెడ్డిపాలెం సమీపంలో జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న కొబ్బరిబోండాల లారీ బొలెరో వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో పగడాల రమణారెడ్డి (45), సుబ్బమ్మ(40) దంపతులు, బొన్నగిరి రామాంజి(35) అంకమ్మ(28) దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన పగడాల శివమ్మ, కన్నెబోయిన నాగమణి, బొలెరో డ్రైవర్ కదిరి నాగేశ్వరరావులను 108 ద్వారా వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న చీఫ్‌విఫ్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన, ఆర్డివో మధులత, డిఎస్పీ నాగేశ్వరరావు, యర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి గూడూరు ఎలక్షన్‌బాబు, ప్రభుత్వ వైద యశాలలోని మృతదేహాలను పరిశీలించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతన్న క్షతగాత్రులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మంత్రి లోకేష్ ఫోన్ ద్వారా పరామర్శించారని ప్రభుత్వం ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ శోభన్‌బాబు తెలిపారు.





బొన్నగిరి రామాంజి,అంకమ్మ (ఫైల్‌ఫోటో)



పగడాల రమణారెడ్డి,సుబ్బమ్మ (ఫైల్‌ఫోటో)

# చారిత్రాత్మక కొండవీడు కోటను ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సహకరించండి

## -కేంద్ర పర్యాటకశాఖా మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కోరిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త:** గొప్ప సాంస్కృతిక, చారిత్రాత్మక ప్రాముఖ్యత కలిగిన కొండవీడు కోటను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయటానికి సహకరించాలని కేంద్ర పర్యాటక శాఖా మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను మంగళవారం ఢిల్లీలో యంపి లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలసి కోరారు. ఈ సందర్భంగా షెకావత్‌ను సత్కరించి ప్రత్తిపాటి జ్ఞాపికను అందచేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అతి సమీపంలో ఉన్న కోట ప్రాంతం సహజసిద్ధమైన సరస్సులతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు అనువైన ప్రదేశమని, అలాంటి ప్రాంత అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. చిలకలూరిపేట నియోజకవర్గానికే తలమానికంగా నిలిచే కొండవీడు కోట ప్రాశస్త్యాన్ని, దాని అభివృద్ధి ఆవశ్యకతను షెకావత్‌కు వివరించారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా కొండవీడు ప్రాంతానికి తొలుత ఇన్‌క్రెడిబుల్ ఇండియా, దేఖోఅప్‌నాదేశ్ విభాగాల క్రింద విస్తృత ప్రాచుర్యం కల్పించాలని ప్రత్తిపాటి కేంద్ర మంత్రిని కోరారు.

**టిడిపి హయంలో రూ 40 కోట్లతో కొండవీటి కోట ఘాట్‌రోడ్ అభివృద్ధి**

కొండవీడు కోట ప్రాంత భౌగోళిక స్వరూపాన్ని గుర్తించిన చంద్రబాబునాయుడు 2018లో రూ 40 కోట్ల వ్యయంతో కోట ఘాట్‌రోడ్‌ను అభివృద్ధి చేశారని, తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కొండవీడు ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ప్రత్తిపాటి కేంద్రమంత్రికి తెలియచేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో పూర్తిగా కళతప్పిన కొండవీడు కోటకు పూర్వవైభవం తీసుకురావడంతోపాటు, జాతీయస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని ప్రత్తిపాటి కేంద్రమంత్రికి వివరించారు.

**కొండవీడు కోటను జాతీయ వారసత్వ సర్క్యూట్‌లో చేర్చండి**

కొండవీడు కోటను జాతీయ వారసత్వ సర్క్యూట్‌లో చేర్చాలని, తద్వారా దాని ఖ్యాతి అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడిస్తుందని కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు తెలియచేశారు. కొండవీడు కోటను సందర్శించటానికి వచ్చే పర్యాటకులు కోసం ఫుడ్‌కోర్టులు, రోప్‌వే మార్గం, పురావస్తు మరియు పర్యాటక మౌళిక వసుతల కల్పనకు కేంద్రం నుంచి ఉదారంగా నిధులు వచ్చేలా చూడాలని ప్రత్తిపాటి షెకావత్‌ను కోరారు. కొండవీటి కోట యొక్క సమగ్ర విశిష్టతను కాపాడటానికి కేంద్ర పురావస్తు విభాగం, సర్వేఆఫ్ ఇండియా సహకారంతో కోట నిర్మాణం, గోడలు, అక్కడ ఉన్న సహజసిద్ధమైన సరస్సులు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని ప్రత్తిపాటి కోరారు. పర్యాటకులను ఆకర్షించడానికి లైట్ మరియు సౌండ్‌షోలు, గైడెడ్ హెరిటేజ్ వాక్‌లు, వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై తక్షణమే కేంద్ర పర్యాటక శాఖ దృష్టి పెట్టాలని కేంద్రమంత్రిని ప్రత్తిపాటి అభ్యర్ధించారు.

# లే అవుట్ల క్రమబద్ధీకరణలో నిబంధనలు పాటించాలి

## -బాపట్ల జిల్లా కలెక్టర్



**బాపట్ల,మే13,ప్రభాతవార్త:** లే అవుట్ల క్రమబద్ధీకరణలో నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. మంగళవారం, స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీక్షణ సమావేశ మందిరంలో బాపట్ల మున్సిపాలిటి మరియు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లే అవుట్ ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. 2019 నుండి మున్సిపాలిటీ, బావుడా పరిధిలోని తొమ్మిది మండలాలలో మొత్తం 183 అనధికార లే అవుట్లను గుర్తించి వాటి వివరాలను డిటిసిపికి పంపటమైనదని అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అందులో 86 లే అవుట్లను 22ఎ కింద గుర్తించి రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కు పంపించామన్నారు. మిగిలిన 97 లే అవుట్లను సబ్ డివిజన్లుగా చేసి పంపాలని వాటిని తిప్పి పంపించారని వారు కలెక్టర్ కు వివరించారు. 97 లే అవుట్లకు సంబంధించి సర్వే నెంబర్ల వారీగా ఆయా తాసిల్దార్లతో సబ్ డివిజన్ చేయించి వాటి వివరాలను బావుడాకు తెలియజేయాలని రెవెన్యూ డివిజన్ అధికారులను ఆయన ఆదేశించారు. ఆ వివరాలను డిటిసిపికి పంపి వాటిని రిజిస్ట్రేషన్ చేయకుండా చర్యలు తీసుకోవాలని బావుడా అధికారులను ఆయన ఆదేశించారు. అనధికారిక 183 లే అవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి సానుకూలంగా, సలహాలతో డిటిసిపికి అనుమతుల కొరకు లేఖ రాయాలని ఆయన బావుడా అధికారులను సూచించారు. కొత్త లేఅవుట్ల అనుమతులకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. మున్సిపాలిటీలలో మరియు పంచాయతీలలో గృహ నిర్మాణాలకు అనుమతులకు సంబంధించి ప్రభుత్వం సూచించిన నియమాలను పి పి టి ద్వారా బావుడా అధికారి వివరించారు. ఎవరైనా గృహాలు నిర్మించుకోవాలనుకునేవారు వారి దరఖాస్తులను పంచాయతీరాజ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా మాత్రమే చేసుకోవాలన్నారు. లేఅవుట్లు వేసేవారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు ప్రకారం వేసుకోవాలని ఆయన లేఅవుట్ల యజమానులకు సూచించారు. నిబంధనల మేరకు లేఅవుట్లు వేసుకునే వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆటంకం ఉండదని, వారు నిస్సందేహంగా వ్యాపారం చేసుకోవచ్చని ఆయన అన్నారు. లేఅవుట్లు వేయాలి నిర్మాణాలు జరగాలని ఆయన తెలిపారు. ఈ రకంగా లేఅవుట్ల నిర్మాణాల వలన అన్ని రంగాల వారికి ఉపాధి కలుగుతుందని, వ్యాపారం జరుగుతుందని తద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర జిడిపి రేటు పెరుగుతుందని అన్నారు. జిల్లాలో పంచాయతీ సెక్రటరీలు 167 ఏ క్రింద అడ్డగోలుగా అవకతవకలకు పాల్పడుతూ లేఅవుట్లకు అనుమతులు ఇస్తున్నారని వార్తా పత్రికలో వస్తున్నాయి అని తెలిపారు. వార్తల ఆధారంగా ఆయా ప్రాంతాలను తనిఖీ చేసి దానికి కారకులైన సెక్రటరీల యొక్క నివేదిక తయారు చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆయన ఆదేశించారు. వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారులు స్వయంగా వారి తాసిల్దాలతో పర్యవేక్షిస్తూ ఇటువంటి అవకతవకలకు పాల్పడే సెక్రటరీలపై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ ప్రభాకర్, బాపట్ల, చీరాల, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, బాపట్ల, రేపల్లె, అద్దంకి, చీరాల మున్సిపల్ కమిషనర్లు, బావుడా ప్లానింగ్ అధికారి షేక్ ఖలీషా, లైసెన్స్ టెక్నికల్ ఇంజనీర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దుష్టశిక్షణ-శిష్టరక్షణే నరసింహావతారం యొక్క ప్రధాన ఉద్దేశం

## పెద్ద రథం తిరునాళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త:** దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసమే సాక్షాత్తు ఆ శ్రీ మహావిష్ణువు నరసింహస్వామి రూపంలో రాక్షస సంహారం కావించి ముల్లోకాలను రక్షించాడని, నరసింహావతారం ఎంతో విశేషమైన స్వరూపమని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని కొమరవల్లిపాడులో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవానికి ప్రత్తిపాటి హాజరయ్యారు. ఉత్సవాలలో బాగంగా పెద్దరథం తిరునాళ్లను స్వయంగా ప్రత్తిపాటి ప్రారంభించారు. భక్తులతో కలసి స్వామివారి సేవా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహస్వామి జయంతినాడు జరిగే స్వామివారి కళ్యాణం, రథోత్సవం తదితర కార్యక్రమాలు చూడటానికి భక్తులు వేల సంఖ్యలో తరలిరావడం గొప్ప విషయమని అన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నీ ఏర్పాట్లు చేసిన ఉత్సవ నిర్వాహకులు, పోలీస్, మున్సిపల్, ఇతర శాఖల వారికి ప్రత్తిపాటి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. నరసింహావతారం విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, సగం మృగం, సగం మానవరూపంలో రాక్షస సంహార నిమిత్తమే శ్రీ మహావిష్ణువు సరికొత్త అవతారం దాల్చాడని అన్నారు. పెద్దరథం తిరునాళ్లగా ప్రసిద్ధికెక్కిన లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలకు కులమతాలకు అతీతంగా జిల్లాతో పాటు ఇతర జిల్లాలనుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడం ఆ స్వామిపై వారికున్న భక్తి విశ్వాసాలకు నిదర్శనమని అన్నారు. తిరునాళ్లలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, కళా ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, కొత్త కోటేశ్వరరావు, గట్టినేని సాయి తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులకు అత్యధిక మార్కులు

**నరసరావుపేట, మే 13 ప్రభాతవార్త :** డిగ్రీ రెండవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల (అటానమస్) విద్యార్దులుఅత్యధిక మార్కులు సాధించారు.



వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కె నాసరయ్య మంగళవారం తెలిపారు. ప్రథమ బిఎస్సీ, బికాం ( కంప్యూటర్స్ ), బిఏ-రెండవ సెమిస్టర్ ఫలితాలను కళాశాలలో వారు విడుదల చేసారు. పరీక్షలలో తమ విద్యార్దులు 78శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. బిఎస్సీ గ్రూప్‌లలో ఎం వెన్నీ 99శాతం, నాగ శరణ్య 97శాతం, భవాని 97.5శాతం, దేదివ్య 96.1శాతం, శ్రవంతి 95.3శాతం, మల్లిక 94.6శాతం , ఎం సతీష్‌కుమార్ 94శాతం, దత్తాత్రేయ 94శాతం, గాయత్రి 93శాతం, నిర్మాలకుమారి 92శాతం, రేష్మ సుల్తానా 92శాతం, నాగదీప్తి 92శాతం మార్కులు అత్యధికంగా సాధించారు. విద్యార్దులను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నాసరయ్యలతో పాటు అకడమిక్ డైరెక్టర్ డి యేగేశ్వరరావు, కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినర్ వై శ్రీకాంత్, ఎం సురేష్‌లు అభినందించారు.

# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి నివాళి

**నరసరావుపేట, మే 13 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం నియోజకవర్గంలో పర్యటించి పార్టీనాయకుల కుటుంబాలను పరామర్శించారు. పట్టణంలో ప్రముఖ రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్త పెనుగొండ వెంకటేశ్వరరావు కనుమూసారు. సమాచారం తెలుసుకుని వారి మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. వారు పట్టణానికి అందించిన సేవలను డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గుర్తు చేసారు. కార్యక్రమంలో వారివెంట పార్టీ నాయకులు మిట్టపలి రమేష్, కంజుల రామ కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.



**రొంపిచర్ల మండలంలో :** మండలంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటించారు. రొంపిచర్ల గ్రామానికి చెందిన మేడికొండ చిన్నమ్మ మృతి చెందటంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలిపారు. సంతాపం తెలిపిన కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెంట నాయకులుకూరగంటి శ్రీనివాసరెడ్డి, పచ్చవ రవీంద్ర, అన్నెం పున్నారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉద్యోగ భద్రత సర్కులర్‌ను వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి

**బాపట్ల,మే13,ప్రభాతవార్త:** ఉద్యోగ భద్రత సర్కులర్‌ను వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అమలు పరచాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి నాయకులు వైఎస్ ప్రసాద్ అన్నారు. మంగళవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్



రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆరవదశలో భాగంగా ఏ పి పి టి డి జిల్లా కార్యాలయమైన డి పి టి ఓ కార్యాలయం మంగళవారం ముట్టడి మరియు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ భద్రత సర్కులర్ ను వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అమలు పరచాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల అక్రమ సస్పెన్షన్ల రద్దుచేసి తిరిగి ఉద్యోగం ఇవ్వాలన్నారు. గత నాలుగు సంవత్సరములగా ఆగిపోయిన ప్రమోషన్లను వెంటనే అమలు చేయాలన్నారు. పిహెచ్ స్థానంలో ఆర్టీసీ వారి పాత వైద్య విధానాన్ని అమలుపరచాలన్నారు. మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవులు ఇచ్చిగ్యారేజీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ గాని ప్రభుత్వంగానే కొని ఆర్టీసీ ఉద్యోగులచే మాత్రమే వినియోగించేటట్లు చూడాలన్నారు. నైట్ అవుట్ ఎలివేన్సులు రూ. 150 నుంచి రూ.450లు సర్కులర్ లో ఉన్నట్లు పెంచాలన్నారు. సిక్కు లీవ్‌లకు పూర్తి జీతం చెల్లించాలన్నారు. రాష్ట్ర కమిటీ ఎండికి ఇచ్చిన మెమోరండంలోని అంశాలన్నీ పరిష్కరించాలన్నారు. బాపట్ల కొత్త బస్టాండ్ ఆవరణము నందు జిల్లా వ్యాప్తంగా అద్దంకి, చీరాల, బాపట్ల, రేపల్లె డిపో నుండి పెద్ద ఎత్తున ఎన్‌ఎంయుఏ ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అన్నం రామ్మోహన్రావు, జిల్లా కార్యదర్శి తులసి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు పెంచలయ్య, గాంధీ ఆశాబాబు, జిల్లాలోని నాలుగు డిపోల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# 29వ వార్డు నూతన తెదేపా కమిటి అధ్యక్ష,కార్యదర్శులను అబినందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త:** పట్టణంలోని 29వ వార్డు తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్నికైన షేక్ పట్నం కరిముల్లా, ప్రధాన కార్యదర్శి షేక్ కాలేషాలు మంగళవారం ఉదయం టిడిపిక్యాంప్ కార్యాలయంలో ప్రత్తిపాటిని కలిశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి వారిని అభినందించి పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కరిముల్లా, నందం చంద్ర, తోట బ్రహ్మస్వాములు, బాజీ, బేరింగ్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలీలు దుర్మరణం బాధాకరం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలీలు నలుగురు దుర్మరణం చెందటం బాధాకరమని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రెక్కాడితేగాని డొక్కాడని కూలీలు మరణించారని తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని తెలిపారు. వినుకొండ మండలం శివాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గడ్డమీదిపల్లెవాసులు నలుగురు మరణించడం విచారకరమని అన్నారు. తమవారిని కోల్పోయిన మృతుల కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుతున్నానని తెలిపారు. మృతులు కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరిపి భాద్యులపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

# యావత్ ప్రపంచానికి తెలిసిన భారత సైనికుల శక్తి సామర్థ్యాల ధీరోదాత్తత

**గుంటూరు కల్చరల్,మే 13,ప్రభాతవార్త :** ఉగ్రవాద ముష్కరులను మట్టుపెట్టేందుకు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంతో భారత సైనికుల శక్తిసామర్థ్యాలు, ధీరోదాత్తత ప్రపంచం మొత్తానికి తెలిసిందని అవగాహన సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన వక్తలు ప్రశంసించారు. సంస్థ కార్యాలయంలో భారత సైనిక పాటవం ఎలుగెత్తి చాటిన సింధూర్ అన్న అంశంపై పాల్గొన్నవారు ప్రసంగించారు. సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ అణ్వాస్త్రాలతో బెదిరించి ఉగ్రవాదాన్ని వ్యాపింపచేస్తున్న పాక్ ఉగ్రవాదులకు ఆపరేషన్ సింధూర్ తో గట్టి గుణపాఠం చెప్తామన్న ప్రధాని నరేంద్ర మోడీ మాటలు అక్షర సత్యమన్నారు. 100మందికి పైగా ఉగ్రవాదుల్ని మట్టి కరిపించి భారత్ జోలికి వస్తే ఫలితం ఎలా ఉంటుందో పాకిస్థాన్‌కి ఆపరేషన్ సింధూర్ ద్వారా మన సైనికులు నిరూపించారన్నారు. దీంతో చేష్టలుడిగిన పాకిస్థాన్ కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని ఇది ముమ్మాటికి భారత సైన్యం విజయమన్నారు.

# ఇసప్పాలెం అమ్మవారి ఆలయానికి భక్తుల విరాళం

**నరసరావుపేట, మే 13 ప్రభాతవార్త :** మండలంలోని ఇసప్పాలెం గ్రామంలో వేంచేసియున్న మహంకాళి అమ్మవారి ఆలయ



నిర్మాణానికిభక్తులు విరాళం అందించారు. వివరాలను మంగళవారం ఆలయ కార్యనిర్వహణధికారి నలబోతు మాధవిదేవి తెలిపారు. నరసరావుపేట పట్టణానికి చెందిన రావిపాటి వీరాంజనేయులు మంజుల వారి కుమార్తె హారికలు నూతన ఆలయ నిర్మాణానికి రూ.1,00,116లను నగదు రూపంలో సమర్పించారు. దాతలకు ఆలయ ఇవో అభినందనలు తెలిపి అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందించారు. ఆలయ నిర్మాణానికిభక్తులు అందించే విరాళంకు సంబంధించి ఆదాయ పన్ను మినహాయింపు ఉంటుందని, భక్తులు తమ వంతు సహకారం అందించాలని ఇవో నలబోతు మాధవి దేవి కోరారు. కార్యక్రమంలో ఆలయ పూజరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వాసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ భవనాలకు మార్కింగ్

**నరసరావుపేట, మే 13 ప్రభాతవార్త :** నరసరావుపేటలోని జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆవరణలో నిర్మించనున్న క్రిటికల్ కేర్ యూనిట్‌కు మంగళవారం అధికారులు శ్రీకారం చుట్టారు. వివరాలను హాస్పిటల్ అభివృద్ధి కమిటి ఛైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు కృషితో ఈ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభించటం జరిగిందన్నారు. పల్నాడు జిల్లా ప్రజలకు క్రిటికల్ కేర్ యూనిట్ తో ఎంతో మేలు జరుగుతుందన్నారు. భవన నిర్మాణాలకు రూ.18కోట్ల వ్యయం చేయటం జరుగుతుందన్నారు. క్రిటికల్ కేర్‌కు అవసరమైన వైద్య పరికారాల కోసం రూ.11కోట్లకు పైగా వ్యయం అవుతుందని అంచనాలతో పనులు ప్రారంభించమన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వేగంగా పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మొత్తం యూనిట్‌లో 72 బెడ్లుఉంటాయని వివరించారు. ఏపి ఎంఎస్ఐడిసి ఇంజనీర్ సివి రమణా, డిఈఈ హనుమంతురావు, ఏఈ సాయి తమతో పాటు కార్యక్రమంలోపాల్గొన్నారని హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.



# మానవత్వం చాటిన మానవసేవా సమితి

**వినుకొండ,మే13,ప్రభాతవార్త:** అనాధ శవానికి అన్ని తానై సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు చేసి మానవసేవా సమితి మానవత్వాన్ని చాటింది. పట్టణంలో యాచకత్వం నిర్వహిస్తున్న అనాధ



వృద్దుడు వడదెబ్బకు గురై స్థూపం సెంటర్ వద్ద అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీన్ని గమనించిన మానవసేవాసమితి అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు, సభ్యులు వృద్ధుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించగా సోమవారం మృతి చెందాడు. దీంతో ఆ అనాధ శవానికి సేవా సమితి సభ్యులే దహనసంస్కారాలు నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు చామర్తి భవాని శంకర్, నాగార్జున, జాబీర్, శ్రామణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడిన ముద్దాయిని అరెస్టు చేసే సమయంలో విడదల రజిని వ్యవహరించిన తీరు సిగ్గుచేటు : జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ


**చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రిగా పనిచేసి, చట్టాలపట్ల అవగాహన ఉండి, రాజ్యాంగబద్ధంగా నడుచుకోవలసిన మాజీమంత్రి విడదల రజిని ఇందుకు విరుద్ధంగా వివిధ కేసులలో ముద్దాయిగా ఉన్న వ్యక్తిని అరెస్ట్‌చేసే క్రమంలో వ్యవహరించిన తీరు సిగ్గుచేటు అని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ వివిధ కేసులలో ముద్దాయిగా ఉన్న వ్యక్తిని తన వాహనంలో ఉంచుకొని, పోలీసులు అరెస్ట్ చేయడానికి వచ్చిన సమయంలో రాద్దాంతం చేసి, ముద్దాయిని అరెస్ట్ చేయకుండా పోలీస్ విధులను ఆటంక పరచడమే కాకుండా ఏదో జరిగినట్లు సీన్ క్రియేట్‌చేసి ప్రచార ప్రాపకాండకు తెరతీసారని మండిపడ్డారు. తన ఐదేళ్ల కాలంలో విడదల రజిని ఏన్నో అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజల సొమ్మును దోచుకున్నారని, ఇదే రీతితో తన అనుచరులు కూడా దోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆమె చేస్తున్న అవినీతిని చూసి, తాము కూడా ఎందుకు చేయకూడదని ఆమె అనుచరులు వివిధ రకాలుగా ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేశారని గుర్తుచేశారు. ఆమె అనుచరుడైన మానుకొండ శ్రీకాంత్‌రెడ్డి స్వంతపార్టీ వారి వద్ద అవినీతికి పాల్పడటం సిగ్గుచేటని మండిపడ్డారు. అప్పట్లో ఆ పార్టీలో ఉన్న నాయకుడు రత్నారెడ్డికి అంగన్‌వాడీల కోసం కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్ట్ ఇప్పిస్తానని చెప్పి డబ్బులు శ్రీకాంత్‌రెడ్డి వసూలు చేశారన్నారు. ఈ విషయాన్ని రజిని దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోకపోవడంతో లాభం లేదని రత్నారెడ్డి లాంటి అనేక మంది నాయకులు పార్టీని వీడారని అన్నారు.



ప్రతి విషయాన్ని తనకు అనుకూలంగా మార్చుకునే సమర్ధత విడదల రజినిదని బాలాజీ తెలిపారు. రజినిని పరామర్శల పేరుతో వైసిపి నాయకులు కొత్త డ్రామాలకు తెర తీసారన్నారు. మాజీ మంత్రి పేర్నినానితన విధి ప్రకారం నడుచుకున్న రూరల్ సిఐ సుబ్బనాయుడుపై వ్యక్తిగత విమర్శలకు దిగటం, ఆయన కుటుంబం గురించి మాట్లాడటం, బ్లాక్ మెయిల్ చేయడం సహించరానిదని అన్నారు. అవినీతి కేసులో ముందస్తు బెయిల్‌పై ఉన్న మాజీమంత్రి విడదల రజిని అవినీతి పరులను వెంట పెట్టుకొని తిరగటం సహేతుకం కాదని అన్నారు. ముందస్తు బెయిల్ ఇచ్చిన సందర్భంగా న్యాయమూర్తి ఇచ్చిన షరతులను రజిని తుంగలో తొక్కారని, అందువల్ల ఆమెకిచ్చిన ముందస్తు బెయిల్ రద్దుచేసి రజినిని అరెస్ట్ చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. పోలీస్ విధులకు ఆటంకం కల్పించిన ఆమెపై కేసు నమోదు చేసి ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు.

# కోమటినేనివారిపాలెం గ్రామంలో శ్రీవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త:** మండలంలోని కోమటినేనివారిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ ఆండాళ్ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి అష్టాదశ (18వ) వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.



ఈ కార్యక్రమంలో సోమవారం రాత్రి జరిగిన కళ్యాణ మహోత్సవంలో దేవాలయ కమిటి ప్రత్యేక ఆహ్వానం మేరకు శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ ముఖ్య అతిధిగా పాల్గొని స్వామి వారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. తీర్ధప్రసాదాలను స్వీకరించి, అన్న ప్రసాద వితరణ మరియు దేవస్థాన కమిటి ఏర్పాటుచేసిన ఇతర కార్యక్రమాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా వేద పండితులు రాజశేఖర్‌ను సత్కరించారు.


# దయా బాబు మృతి టిడిపి పార్టీకి తీరని లోటు

**బాపట్ల,మే13,ప్రభాతవార్త:** సీని యర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తానికొండ దయాబాబు మృతి బాధాకరమని, పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. సీనియర్ పార్టీ నాయకులు వక్త తానికొండ దయాబాబు మృత దేహానికి మంగళవారం నక్కా




ఆనందబాబు, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్‌లు పూల మాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ తనకు చిన్ననాటి మిత్రుడని దయాబాబుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు .ఆయన మృతి తనని ఎంతో కలచివేసిం దని ఆయన లేదు అనే పదాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం ్నారు .మంచి నాయకుడు, అందరితో కలివిడిగా ఉంటూ ఎంతో సహాయసహకారాలు అందించి న వ్యక్తి దయాబాబు అని అన్నారు. బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీకి ఆయన మృతి తీరని లోటు అని పార్టీ బలోపేతానికి పటిష్టతకు ఎంతో కృషి చేశారన్నారు. గత ఎన్నికలలో భారీ విజయం సాధించడంలో దయాబాబు పాత్ర కీలకమన్నారు. దయాబాబు కుటుంబ సభ్యులకు తాను అండగా ఉంటానని హామి ఇచ్చారు. మాజీ శాసన మండలి సభ్యులు, బిజెపి నాయ కులు అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడు తూ అజాత శత్రువు దయాబాబు అకాల మరణం తనను ఎంతో బాధించిం దన్నారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి అన్ని విధాల ఎల్లవేళలా అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు తెలిపారు. అనంతరం బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయా బాబు పార్థివదేహానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అంతిమ యాత్ర లో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు, బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జనసేన పార్టీ నియోజక ్వర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం దుకాణందారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి



**ఈపూరు,మే13,ప్రభాతవార్త:** మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేనియెడల కఠిన చర్యలు తీసకోవడం జరుగుతుందని ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళవారం రొంపిచర్ల మండలం, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలోని తిరుమల వైన్స్ షాపులో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మద్యం ధరలు నిర్ధారించు కొనుటకు డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కిశోర వికాసంపై అవగాహన



**పెదకూరపాడు, మే 13 ప్రభాతవార్త :** మండలంలోని కన్నెగండ్లలో మంగళవారం కిశోర వికాసం సీజన్ ఫోర్ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. సూపర్‌వైజర్ మున్ని బాలికలకు హక్కులు, జీవన నైపుణ్యాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార యక్రమంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# వినుకొండలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తాం : చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,మే13,ప్రభాతవార్త:** త్వరలో వినుకొండ పట్టణంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తామని చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణంలోని గంగినేని కళ్యాణ మండపంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కాటూరి వైద్య కళాశాల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని జీ.వీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ వినుకొండ ప్రాంతానికి డయాలసిస్ కేంద్రం అవసరం ఉందని



రోటరీక్లబ్ సహకారంతో త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. రోటరీక్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అభినందించారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు కూడా సభ్యులు సహకరించాలని ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని జీ.వీ చెప్పారు. శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన, యర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి ఎరిక్షన్‌బాబు, ఆర్డీవో మధులత, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ కోసం ప్రాణాలర్పించేందుకు సిద్ధం

## భారత్ సైనికులకు మద్దతుగా మంగళగిరిలో నమాజ్ దువా

**మంగళగిరి, మే 12, ప్రభాతవార్త :** భారతదేశం కోసం ప్రాణాలర్పించేందుకు, పాకిస్తాన్ టెర్రరిస్టుల ప్రాణాలను తీసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నయాబ్



కమల్ భాయ్ అన్నారు. పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరిలోని ఆర్‌ఆర్ కన్వెన్షన్ హాలు లో జోహార్ నమాజ్ దువ కార్యక్రమాన్ని నిర్వహించారు. యుద్ధంలో భారత సైనికులకు దైవ బలం చేకూరాలని, వీర మరణం పొందిన సైనికుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ, నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతల పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నయాబు కమల్ బాయ్ మాట్లాడుతూ, ఉగ్రవాదం వేరు ముస్లిం సమాజం వేరు అంటూ గతంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. వీటిని వైసీపీ నేతలు వక్రీకరించటం దారుణమని విమర్శించారు. భారత్ కోసం ప్రాణాలర్పించేందుకు పాకిస్తాన్ టెర్రరిస్టుల ప్రాణాలు తీసేందుకు సిద్ధమని ప్రకటించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాల అధ్యక్షులు రియాజ్ మాట్లాడుతూ, సరిహద్దుల్లో యుద్ధం చేసేవారికి దైవబలం చేకూరాలని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరిలో ప్రత్యేక ప్రార్ధనల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. అమాయకుల ప్రాణాలను తీస్తున్న టెర్రరిస్టులకు ఇస్లాం మతం పేరెత్తె అర్హత కూడా లేదని అన్నారు. ప్రజలపై ఉగ్రవాదుల చర్యలు సిగ్గుచేటని అన్నారు. తామంతా యుద్ధంలో పాల్గొంటామని స్పష్టం చేశారు. భారతదేశంలో నివసించే ప్రతి ఒక్కరూ భారతీయులేనని తెలిపారు. జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపీ మెడికల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రతి ఒక్క జన సైనికుడు యుద్ధంలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గంజి చిరంజీవి,తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, నాయకులు మునగపాటి మారుతీ రావు, తిరుమల శెట్టి కొండలరావు, చిట్టెం అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన నాగులపాడు

**పెదనందిపాడు మే 13 (ప్రభాతవార్త)** గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం నాగులపాడు లోని పుట్ట వద్ద శ్రీ శృంగేరి శారదా పీఠ పాలిత స్వయంభు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి 47వ కళ్యాణ మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా





జరిగాయి. గత వారం రోజుల నుండి వేద పండితులు శనగల సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో పలువురు పండితుల సహకారంతో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం సందర్భంగా ఆశేష భక్త జనుల సహాయం సహకారములచే నిర్వహించు పూజా కార్యక్రమాలు నేడు సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం మహోత్సవం తో ఘనంగా ముగిసాయి. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన కళ్యాణ మహోత్సవం 47 మంది దంపతుల తో అత్యంత వైభవంగా కన్నులు పండుగగా నిర్వహించారు. శ్రీ స్వామివారికళ్యాణం సందర్భంగా చిట్టా పవన్ కుమార్ వ్యాఖ్యానము భక్తులను ఆకట్టుకున్నది. ఆలయ పాలకవర్గ సభ్యులు భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక రకాల ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమంలో కూడా మహిళలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. వేలాదిమంది ప్రజలు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వడ్లమూడి సంఘం డైయిరీ వారు కూలింగ్ వాటర్ ట్యాంకర్ పంపించగా. రైతన్న డైయిరీ వారు మజ్జిగ ప్యాకెట్లు సప్లై చేశారు. ఎండలో పడి వచ్చిన భక్తులకు లేదనకుండా నాగండ్ల గురుమూర్తి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు వీరు ప్రతి ఏడాది స్వామివారి కల్యాణానికి .ఈ కార్యక్రమాన్ని చేపడుతూ పలువురి ఆశీస్సులు పొందుతున్నారు. గణపవరం వాస్తవ్యులు దేనువుకొండ రేవతి. రేణుకలు. వాటర్ బాటిల్స్ మామిడిపండ్లు అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పెదనందిపాడు పోలీసులు తమ సహకారం అందజేశారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పాలకమండలి వారు చేసిన ఏర్పాట్లు పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఘనంగా చౌడేశ్వరి దేవికి జ్యోతి మహోత్సవ వేడుకలు

**రెంటచింతల, మే 13 ప్రభాతవార్త:** తొగటవీర క్షత్రియ ఇలవేల్పు చౌడేశ్వరిదేవి ఉత్సవంలో భాగంగా చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవ వేడుకలు స్థానిక రైలు స్టేషన్ రోడ్డులోని చౌడేశ్వరి ఆలయంలో ఈ అర్ధరాత్రి నుంచి ఘనంగా జరపనున్నారు. ఉత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్తు దీప కాంతులతో సుందరీకరించారు. అలాగే ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా అమ్మవారిని ఊరేగించేందుకై ఉత్సవ రథ పల్లకీని పలు రకాల పుష్పాలు, విద్యుద్దీపాలతో అలంకరించారు. జ్యోతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పుణ్యహవ చనం, శాంతి పూజలు జరపనున్నారు. జ్యోతులకు ముందు ఊరేగింపులో కలశాలతో మహిళలు, మంగళ వాయిద్య కళాకారులు పాల్గొననున్నారు.



అమ్మవారి జ్యోతులను తలపై ఉంచుకుని నృత్యం చేస్తూ భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొనే భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుని ఆలయంలో కొలువుదీరిన చౌడేశ్వరి దేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించనున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేపట్టారు. తొగట వీర క్షత్రియుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే జ్యోతుల మహోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండటంతో గ్రామ ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉత్సవ వేడుకలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మాజీ మంత్రి రజనీ పోలీసు వ్యవస్థను గౌరవించడం నేర్చుకో

## -మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి

**మాచర్ల, మే 13 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రిగా పనిచేసిన విడదల రజనీ పోలీసులతో ఎలా వ్యవహరించాలో ఇప్పటికైనా తెలుసుకోవాలని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీసు కేసు నమోదైన వ్యక్తిని తన కారుదలో విడదల రజనీ దాచి పెట్టడంతోపాటుగా పోలీసులను అడ్డుకోవడం పెద్ద నేరం, రాజ్యాంగ విరుద్ధమని, పోలీసుల మనోధైర్యం దెబ్బతీసేలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. చిలకలూరిపేట రూరల్ సీఐ క్రమశిక్షణ, నిబద్ధతతో రాజ్యాంగబద్ధంగా పనిచేసే సీఐ సుబ్బానాయుడు నిబంధన ప్రకారం మహిళా కానిస్టేబుల్ ద్వారా విడదల రజనీని తప్పుకోవాలని సూచనలు చేసిన విషయం వీడియోలో రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు. గత ప్రభుత్వంలో అడ్డగోలుగా వ్యవహరించడం వల్ల రాష్ట్ర ప్రజలు 11 సీట్లకే వైకాపాను పరిమితం చేసిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. రజనీతోపాటు వాళ్ల పీఏలు అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి జనాన్ని భయపెట్టారని విమర్శించారు. ఇష్టానుసారం మాజీ మంత్రి మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని, ఒక పీఏను అరెస్టు చేస్తుంటే మాజీ మంత్రికి అంత భయం ఎందుకు? పోలీసులను అడ్డుకోవడం నేరం అన్న విషయం మాజీ మంత్రికి తెలియదా? సీఐ సుబ్బానాయుడుతోపాటు పోలీసు వ్యవస్థను అవమానించేలా మాట్లాడుతున్న రజనీ ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఇప్పటి వరకు అడ్డగోలు దోపిడీ చేసి చేసిన తప్పులకు పోలీసు కేసు నమోదైతే కన్నీరు పెట్టుకొని నటించడం చూసి మహనటి సావిత్రి కంటే గొప్పగా నటించావన్నారు. నాడు చంద్రబాబునాయుడుకు ఎలాంటి నోటీసులు, ఎఫ్ఐఆర్ లేకుండానే అక్రమంగా అరెస్టు చేసినప్పుడు మీకు మీ వైకాపా పార్టీకి చట్టాలు రాజ్యాంగం గుర్తుకు రాలేదా అని మండిపడ్డారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, కాంట్రాక్టులు ఇప్పిస్తామని లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన కేసులోని కీలక నిందితుడు శ్రీకాంత్‌రెడ్డిని కారులో తిప్పుకుంటూ ఆ నిందితుడికి సపోర్టుగా చేస్తున్నందుకు నిన్ను చూసి మహిళా లోకం సిగ్గు పడుతుందన్నారు.గడచిన వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల పోలీసు వ్యవస్థని భయపెట్టి అడ్డగోలుగా మీ స్వార్ధానికి వాడుకున్నందున అయిదుగురు సీఐలు వీఆర్‌కు వెళ్లారని, జిల్లా ఎస్పీ, సీఐ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. దీనికి కారణం ముమ్మాటికీ కారణం నువ్వు కాదా రజనీ అన్నారు. బాధితులపై గంజాయి కేసులు, అక్రమ కేసులు పెట్టించి స్టేషన్లో పడేసి తీవ్రంగా కొడుతూ ఆ విజువల్స్‌ను లైవ్‌లో చూడటం నాయకులకు నేర్పింది నువ్వు కాదా రజనీ అని అన్నారు. నీ పేరు వింటేనే అక్రమ ఆస్తులు, అరాచకం, వ్యాపారస్థుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేయడం గుర్తుకొస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వానికి రాజ్యాంగం, చట్టాలపై గౌరవం ఉండబట్టే నువ్వు ఇంకా రోడ్ల మీద తిరుగుతున్నావని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు ఉన్నారు.

# వైభవంగా వైశాఖ పౌర్ణమి 42వ గరుడ వాహనసేవ

**సత్తెనపల్లి, మే 13 ప్రభాతవార్త :** పట్టణంలోని రైల్వేస్టేషన్ నందు గల శ్రీవారి ఆలయంలో మంగళవారం వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు జరిగాయి. 51 కేజీల మల్లెలతో పుష్పాభిషేకం, కుంకుమ పూజలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ శ్యాము ఆచార్య రామానుజ స్వామి



గరుడల్వార్ మూర్తి పూజలు నిర్వహించారు. అనంతరం సర్వాలంకార భూషితుడైన శ్రీవారికి అత్యంత ఇష్టమైన, శక్తివంతమైన గరుడ వాహనంపై పురవీధులలో దర్శనమిస్తూ భక్తులకు అభయప్రదానం చేశారు. ఏకాంత సేవ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# భక్తిశ్రద్ధలతో స్వామివారికి చక్రస్నానం

**పొన్నూరు, మే 13, ప్రభాతవార్త:** స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ, రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా పదవరోజైన మంగళవారం ఉదయం దేవస్థాన పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహించారు. నూతన వధూవరులైన ఉభయదేవేరులతో శ్రీ భావనారాయణస్వామివారిని ఆస్థాన మండపంలో వేంచేపు చేసి ఆగమశాస్త్ర విధానంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనములు జరిపించారు. తదుపరి ప్రాంతీయ ఆచారములను కూడా గౌరవిస్తూ కొట్నాలు, దంపుళ్ళ కార్యక్రమాన్ని విశేషంగా జరిపించారు. వెదురు బుట్టలలో వడ్లను పోసి కొత్త కోడళ్ళచే దంచించడం అనూచానముగా వస్తున్న ఆచారం. అమ్మవార్ల ప్రతీకగా పుణ్యస్త్రీలచే కార్యక్రమమును జరిపించిన అనంతరం స్వామివారికి విశేషార్చన, గంధలేపనములు, తైలోద్వర్తనములు, వసంతము జరిపించడం ఆచారం. తదుపరి సుదర్శన స్వామివారిని ఆలయంలో ప్రదక్షణముగా గ్రామోత్సవము నిర్వహించారు. బ్రహ్మసరోవరములో విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవముల ముగింపునకు సూచికముగా స్నానమాచరింపచేయడం, భక్తులందరూ చక్రస్నానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పోటీగా పాల్గొన్నారు. ఆనంద, హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. దీనినే అవబృధ ఉత్సవము అని కూడా అంటారు. దీక్షగా కార్యక్రమము జరిపిన పిమ్మట యజమానులు, భక్తులు విధి విధానముగా దీక్షవిరమణ చేసి పుణ్య జలాలతో



స్నానమాచరించడమే పరిపూర్ణతకు నిదర్శనము. దీంతో బ్రహ్మోత్సవములు పరిసమాప్తము అయినట్లు తెలుస్తుంది. అంకురార్పణ మండపంలో నవకుంభాలకు ఉద్వాసన చెప్పి ఆ కుంభాలలోని జలములతో స్వామిని ఆవాహనం చేయడం, పాలికలలోని(మూకుళ్ళు) అంకురములతో స్వామివారి పాదార్చన చేయడం ఇక్కడ విశేషం. తదుపరి అక్షితారోపణ ధృవమూర్తికి జరిపించడం విశేషం. రాత్రికి ధ్వజ అవరోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గరుడ పొంగలిని భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో యాజ్ఞీక స్వామి ఎన్.ఎస్.కె.ఆర్. భట్టాచార్యులు(రాంబాబు) నేతృత్వంలో గోవర్ధనం రామకృష్ణ, రొంపిచర్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది రత్నం, హరిబాబు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

# తెదేపా సీనియర్ నాయకులు కడియం కోటి సుబ్బారావు మృతి

## - ఎమ్మెల్యే అరవింద్‌బాబు నివాళి

**నరసరావుపేట క్రైం, మే 13 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు కడియం కోటి సుబ్బారావు మంగళవారం కనుమూశారు. గుండెపోటుతో ఆయన కనుమూసిట్లు కుటుంబ



సభ్యులు తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, కడియాల రమేష్, వేల్పుల సింహాద్రియాదవ్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కోటప్పకొండ ఆలయ ఈవో చంద్రశేఖరరావులు సుబ్బారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు వారి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని తెలియజేశారు. సుబ్బారావు భౌతికకాయంపై తెలుగుదేశంపార్టీ జెండాను కప్పారు. అనంతరం ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకునిగా నిబద్ధతతో, క్రమశిక్షణతో పార్టీకి సేవలందించారని తెలిపారు. మాజీ ఎంపిపిగా మండల అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి తనవంతు పాత్రను కడియం కోటి సుబ్బారావు పోషించారని, ఆయన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆదర్శమన్నారు. పార్టీ కష్టకాలంలో తన వెంట నిలిచి తన గెలుపులోనూ చురుకైన పాత్ర పోషించారన్నారు. కడియం కోటి సుబ్బారావు లేని లోటు పార్టీకి, వ్యక్తిగతంగా తనకు తీరనిది అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.

# ప్రభుత్వ ధృవీకరణ పత్రాలతో నూతన రేషన్‌కార్డును మంజూరు చేయాలి

**నరసరావుపేట టౌన్, మే 13 ప్రభాతవార్త :** ప్రభుత్వం అందించే ఆధార్, ఇతర ధృవీకరణ పత్రాలతో నూతన రేషన్‌కార్డులను మంజూరు చేసే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని తెలుగుయువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం విజ్ఞప్తి చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నూతన రేషన్‌కార్డులను అందించడం సంతోషమన్నారు. అయితే రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకునే వారి నుండి మ్యారేజ్ సర్టిఫికెట్ తప్పనిసరి చేయడం వలన ఎంతో నష్టం జరుగుతుందన్నారు. పేద కుటుంబాలకు మ్యారేజ్ సర్టిఫికెట్ తెచ్చుకోవడం భారం అవుతుందన్నారు. ముఖ్యంగా లేటు



మ్యారేజ్ సర్టిఫికెట్‌లకు సంబంధించి అమాయకులను బ్రోకర్లు రూ.4 వేల నుండి రూ.6 వేలకు పైగా సర్టిఫికెట్ ఇప్పించేందుకు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ విషయాన్ని గమనంలోకి తీసుకొని మ్యారేజ్ సర్టిఫికెట్‌లను ఉచితంగా అందించే ఏర్పాట్లు చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి తెలుగుయువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన సదస్సు

**నరసరావుపేట టౌన్, మే 13 ప్రభాతవార్త :** ఎరువుల నియంత్రణ చట్టం - 1985 ఎరువుల వినియోగంపై అవగాహన సదస్సును మంగళవారం పట్టణంలో నిర్వహించారు. హోల్‌సేల్, రిటైల్ ఎరువుల డీలర్లకు కార్యక్రమంలో అధికారులు సూచనలు చేశారు. సంయుక్త వ్యవసాయ సంచాలకులు బిడివి కృపదాస్‌తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళీ, కోరమండల్ సంస్థ రీజనల్ హెడ్




కె.ఎస్.ఆర్.చక్రవర్తి వివిధ అంశాలను తెలియజేశారు. జిల్లాకు అవసరమైన ఎరువులను సకాలంలో సరఫరా చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికి 59,877 మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువుల నిల్వలు ఉన్నాయన్నారు. చట్టానికి లోబడి రైతులకు నష్టం చేయకుండా వ్యాపారులు అమ్మకాలు జరపాలన్నారు. జిల్లాలో ఎరువుల సమస్య లేకుండా 2024-2025 ఏడాదికి 3,05,261 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు సరఫరా చేశామన్నారు. పల్నాడు జిల్లా రాష్ట్రంలో ఎరువుల వాడకంలో రెండవ స్థానంలో ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాజన్, ప్రేమ్‌కుమార్, రవికుమార్, ప్రవీణ్, ఏడిఏ మస్తానమ్మ, ఏవో సురేంద్రబాబు పాల్గొన్నారు.

# విద్యతోనే పేదరిక నిర్మూలన: ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మే 13 ప్రభాతవార్త:** విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన కృష్ణవేణి




టాలెంట్ స్కూల్ విద్యార్థులను అభినందించి మాట్లాడారు. అక్షరమన్నది అజ్ఞానాన్ని తొలగించడంతోపాటు పేదరికం దరిచేరకుండా చేస్తుందని భవిష్యత్తులో కూడా అత్యుత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతిఒక్క విద్యార్థి భవిష్యత్తులో అత్యున్నత స్థానంలో ఉండాలని తెలిపారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శాలువాతో సన్మానించి స్కూల్ మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, యాజమాన్యం రామకృష్ణ, శ్రీధర్‌గుప్తా, సదాశివరాజు, శ్రీలక్ష్మిరెడ్డి, తదితర పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జూబిలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, మే 13 ప్రభాతవార్త :** నకరికల్లు మండలంలోని తురకపాలెం గ్రామంలో ఫాతిమా మాత దేవాలయ వార్షిక పండుగ, కొత్త దేవాలయ రజతోత్సవ జూబిలీ మహోత్సవంలో మంగళవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి మాజీ ఎంపిపి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి సంబంధించిన అభివృద్ధి



వివరాలను వారు వివరించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శాంతి, ప్రేమ, కరుణ ఏసు క్రీస్తు బోధనలు అని తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సమాజంలో మంచి జరుగుతుందన్నారు. బోధన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షత వహించిన నాగోతు శౌరయ్య మాట్లాడుతూ జూబిలీ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

## -అర్బన్ సిఐ లావూరి వీరానాయక్

**పొన్నూరు, మే 13,ప్రభాతవార్త:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించేవారిపై కఠిన చర్యలు తీసుకొంటామని అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ హెచ్చరించారు. ఈ నెల 10వ తేదీన విలేకర్ల సమావేశంలో చెప్పిన విషయాలపై అర్బన్ సిఐ దృష్టి సారించారు. అందులో భాగంగా మంగళవారం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న పలువురుని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్నవారికి బ్రీత్ ఎనలైజింగ్ టెస్ట్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లోని బ్రీత్ ఎనలైజర్ మరమ్మత్తుకు నోచుకోవడంతో ఆర్టీసి డిపోలో ఉన్నటువంటి



బ్రీత్ ఎనలైజర్ ద్వారా మద్యం సేవించినవారికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వీరా నాయక్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్ట రీత్యా నేరమన్నారు. ఇలాంటి వాటికి ఎవరు పాల్పడినా ఉపేక్షించబోమన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా తాము పనిచేస్తున్నామన్నారు. ఇందుకు మద్యం ప్రియులు పోలీసువారికి సహకరించాలన్నారు.

# వ్యవసాయశాఖ సేవలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోండి : ఏడిఏ రామకోటేశ్వరి

**పొన్నూరు, మే 13,ప్రభాతవార్త:** రైతుల ప్రయోజనం కోసం వ్యవసాయశాఖ అందిస్తున్న




రాయితీలను, సేవలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకురాలు వి.రామకోటేశ్వరి సూచించారు. మండల పరిధిలోని దొప్పలపూడి రైతే సేవా కేంద్రంలో మంగళవారం రూ.10.15లక్షల ప్రభుత్వ రాయితీతో పలు యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. తైవాన్ స్ప్రేయర్లు-43, ఎద గొర్రులు-7, చెక్క గొర్రులు-9, పల్టీ నాగళ్ళు-1, రోటావేటర్-1,పవర్ టిల్లర్-1,లెవలింగ్ బ్లేడ్-1 మొత్తం 63యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరి మాట్లాడుతూ భూసారాన్ని పెంచే క్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలకు జీలుగ విత్తనాలు 50శాతం రాయితీపై రూ.3.56లక్షలు రాయితీతో 58క్వింటాళ్ళు, జనుము విత్తనాలు 50శాతం రాయితీతో రూ.2.18లక్షల ప్రభుత్వ రాయితీతో 48క్వింటాళ్ళు విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. అవసరమైన రైతులు మీ దగ్గర్లోని రైతే సేవా కేంద్రానికి వెళ్ళి తీసుకోవచ్చున్నారు. ఇంకా 300క్వింటాళ్ళ జీలుగ, 140క్వింటాళ్ళ జనుము విత్తనాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, గణిపిశెట్టి రామకృష్ణ, సోపాటి వెంకట్రావు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా తయారీ నిరంతర ప్రక్రియ

## -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, మే 13,ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా తయారీ అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా ఎన్నికల కమిషన్ పనిచేస్తుందని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ రాజకీయ పార్టీల నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ జియావుల్ హక్ మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని బిఎల్వోలు గుర్తించి ఓటుహక్కుకు దరఖాస్తు చేయిస్తున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీల నాయకులు కూడా అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. ఇప్పటికే డుబుల్ ఎంట్రీలు, మరణించిన వారి పేర్లను తొలగించడం జరిగిందన్నారు. ఇంకెవరన్నా ఉన్నట్లు గుర్తిస్తే తమకు తెలియజేస్తే వాటిని కూడా విచారణ చేసి తొలగించేందుకు కృషి చేస్తామన్నారు. అయితే కొంతమంది నాయకులు ఓటుకు ఆధార్‌ను లింక్ చేయాలని కోరారు. అందుకు సమాధానంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఆధార్ సీడింగ్ అనేది తప్పని సరిగా చేసినట్లు ఇంకా తమకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదన్నారు. అయితే నాయకులు సూచించిన ఈ విషయాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని, వారి సూచనల మేరకు నడుచుకోవడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో ఇంకేవైనా చేర్పులు, మార్పులు, తీసేవేతలు తదితరాలు ఉన్నట్లయితే సంబంధిత ప్రొఫార్మాలో అర్జీలు అందజేస్తే తప్పని సరిగా విచారణ చేసి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో చేబ్రోలు తహశీల్దార్ శ్రీనివాసశర్మ, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ హసన్ అహమ్మద్, నాయకులు గోపిశెట్టి శ్రీనివాసరావు, సిహెచ్ ఇమ్మానియేలు. మైలా వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల లెక్కింపు కోసం సర్వే బృందాలు

**నరసరావుపేట, మే 13 ప్రభాతవార్త :** పురపాలక సంఘ పరిధిలోని వీధి వ్యాపారుల లెక్కింపు కోసం ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు మంగళవారం తెలిపారు. ఆండ్రాయిడ్ యాప్ పై శిక్షణా తరగతులలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ యాప్‌లో వీధి వ్యాపారుల వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.



తోపుడుబండ్లు, సైకిళ్ళు, ఫుట్‌పాత్‌లపై బుట్టలలో పెట్టుకొని సరుకు వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారుల వివరాలను తీసుకోవాలన్నారు. వార్డు వెల్ఫేర్ సెక్రటరీలకు, ఆర్పిలకు సహకరించి చిరు వ్యాపారులు ఆధార్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, బ్యాంక్ బుక్, రేషన్‌కార్డు జిరాక్స్‌లను అందించాలని ఈ సందర్భంగా కమిషనర్ జశ్వంత్ వ్యాపారులకు సూచించారు.

# అమరవీరులకు జనసేన నివాళి

**నరసరావుపేట, మే 13 ప్రభాతవార్త :** అమరవీరులకు జనసేన పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మంగళవారం నివాళులర్పించారు. జోహార్ నమాజ్ అనే పేరుతో ఈ కార్యక్రమం జరిగిందని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ తెలియజేశారు. భారతదేశ సైన్యానికి దేశ ప్రజలు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీ అండగా నిలుస్తుందన్నారు. యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులకు జనసేన పార్టీ నివాళి తెలుపుతుందన్నారు. అదే విధంగా వారి కుటుంబాలకు ప్రగాఢ




సానుభూతిని తెలియజేసి వారికి భరోసాను కల్పించే వివిధ కార్యక్రమాలను పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సూచనలతో చేపడుతున్నామని తెలియజేశారు. దేశ రక్షణ కొరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకునే నిర్ణయాలకు జనసేన పార్టీ పూర్తి మద్దతును తెలియజేస్తుందని ఈ సందర్భంగా నాయకులు సయ్యద్ జిలానీ తెలియజేశారు. ప్రత్యేక ప్రార్ధనల కార్యక్రమంలో పల్నాడు జిల్లా నాయకులు షేక్.అద్రూఫ్, షేక్.నాగుల్‌మీరా, షేక్.బాషా, ఖాజా, సలాం, గోపి తదితరులు పాల్గొన్నారు.

# 'తమ్ముడు' నుంచి 'మూడ్ ఆఫ్ తమ్ముడు' విడుదల

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం తమ్ముడు. ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మూడ్ ఆఫ్ తమ్ముడు అంటూ సినిమాలోని పాత్రల్ని పరిచయం చేశారు. ఈ చిత్రంలోని ఇంపార్టెంట్ పాత్రలని, కారెక్టర్ నేమ్స్‌ను రివీల్ చేస్తూ వదిలిన 'మూడ్ ఆఫ్ తమ్ముడు అందరినీ ఆకట్టుకునేలా ఉంది. మూడ్ ఆఫ్ తమ్ముడు విషయానికి వస్తే ఇందులో సప్తమి గౌడ రత్న అనే పాత్రలో, స్వసిక గుత్తి అనే కారెక్టర్‌లో కనిపించబోతోన్నారు. ఇక సౌరభ్ సచ్ దేవ్ అగర్వాల్ పాత్రను పోషిస్తున్నారు. చిత్రగా వర్ష బొల్లమ్మ, ఝాన్సీ కిరణ్మయిగా లయ కనిపించబోతోన్నారు. మూడ్ ఆఫ్ తమ్ముడు అంటూ ఒక్కొక్కరి పాత్ర ఎలా ఉంటుందో హింట్ ఇచ్చారు. కథను కూడా కాస్త రివీల్ చేసినట్టు అనిపిస్తోంది. మూడ్ ఆఫ్ తమ్ముడు చివర్లో నితిన్ ఎంట్రీ, బాణం వదిలిన తీరు అద్భుతంగా ఉంది. మూడ్ ఆఫ్ తమ్ముడు కోసం అజనీష్ లోకనాథ్ ఇచ్చిన ఆర్ఆర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. నెవ్వర్ బిఫోర్ అనే రేంజ్‌లో అజనీష్ తన బీజీఎంతో 'మూడ్ ఆఫ్ తమ్ముడ్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేశాడు. కేవీ గుహన్ విజువల్స్, కెమెరా వర్క్ కూడా ఎలా ఉండబోతోందో ఈ మూడ్ ఆఫ్ తమ్ముడు చూపించేస్తోంది. మొత్తానికి శ్రీరామ్ వేణు మాత్రం ఈ సారి తెరపై మ్యాజిక్ చేయబోతోన్నాడని ఈ 'మూడ్ ఆఫ్ తమ్ముడ్ని చెప్పకనే చెబుతోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉందన్న సంగతి తెలిసిందే. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా.. దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్‌లో తమ్ముడు సినిమా వస్తుండటం సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. మూడ్ ఆఫ్ తమ్ముడ్తో ఒక్కసారిగా మరింత హైప్ క్రియేట్ చేశారు. నటీనటులు నితిన్, లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్.



# ఎలిజబెత్ తర్వాత చరిత్ర సృష్టించిన రామ్ చరణ్

ఈ అరుదైన గౌరవం ఆయనను క్వీన్ ఎలిజబెత్2 తర్వాత ఐకానిక్ మ్యూజియంలో తమ పెంపుడు జంతువుతో నిలిచిన ఏకైక సెలబ్రిటీగా ఉన్నత స్థానంలో ఉంచింది. ఈ ఆవిష్కరణ ఎమోషనల్ మూమెంట్. లండన్‌లో జరిగిన కార్యక్రమానికి రామ్ చరణ్ కుటుంబం, సన్నిహితుల హాజరయ్యారు. వాస్తవానికి, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రకటనను వాయిదా వేయాలని భావించారు. అయితే, శాంతి నెమ్మదిగా నెలకొని, పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోవడంతో, ఈ క్షణాన్ని ప్రపంచంతో పంచుకోవడానికి ఇది సరైన సమయం అని కుటుంబం భావించింది. 2023 ఆస్కార్ అవార్డ్స్ లో నాటు నాటు ఆస్కార్ అవార్డు గెలుచుకున్న తొలి భారతీయ పాటగా నిలిచి చరిత్ర సృష్టించిన సందర్భంలో రామ్ చరణ్ ధరించిన బ్లాక్ వెల్వెట్ బంద్‌గళా స్టయిల్‌లో మైనపు విగ్రహం వుండటం అదిరిపోయింది. ఈ విగ్రహం ఆయన విజయాన్ని మాత్రమే కాదు, ఆయన తన పెంపుడు జంతువుతో ఉన్న బంధాన్ని కూడా తెలియజేస్తుంది. ఈ వేడుకలో రామ్ చరణ్ తండ్రి చిరంజీవి గారు భావోద్వేగంతో ప్రౌడ్ ఫాదర్‌గా మాట్లాడారు. రామ్ చరణ్ తల్లి సురేఖ, భార్య ఉపాసన కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ విగ్రహం రామ్ చరణ్ స్టార్ డమ్‌కి, లెగసికి, మన జీవితాల్లో పెంపుడు జంతువుల ప్రత్యేకతకు గుర్తుగా నిలుస్తోంది. ఫ్యాన్స్, విజిటర్స్ మే 19 వరకు లండన్‌లో ఈ విగ్రహాన్ని చూడవచ్చు. తర్వాత విగ్రహాన్ని ప్రదర్శన కోసం మేడమ్ టుసాడ్స్ సింగపూర్‌కి తరలిస్తారు. ఈ విగ్రహం అద్భుతంగా వుందనే ప్రసంశలు వెల్లువెత్తుతు న్నాయి. దీనికి సంబధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినీ లవర్స్, మెగా అభిమానులు మ్యాసీవ్‌గా సెలబ్రేట్ చేసుకుంటున్నారు.






# చిత్రపురికాలనీలో ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్

తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించిన చిత్రపురి కాలనీ నూతన ప్రాజెక్ట్, భవిష్యత్ కార్యాచరణ గురించి జరిగిన కార్యక్రమంలో సభ్యులు వెల్లడించారు. త్వరలోనే భూమి పూజ ఉంటుందని అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ వెల్లడించారు. వల్లభనేని అనిల్ కుమార్ మాట్లాడుతూ, 1994లో మొదటిసారి చిత్రపురి కాలనీ అనే ప్రాజెక్టు మొదలైంది. ప్రభుత్వాలు మారుతున్నాయి, అసోసియేషన్ అధ్యక్షులు మారుతున్నారు. అనుమతుల కోసం ప్రయత్నం చేయడంలో ఎక్కడా వెనకడుగు వేయలేదు. అయితే ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులు భరత్ భూషణ్ కలగచేసు




కున్న తర్వాతే పర్మిషన్ వచ్చిందని చెప్పడానికి గర్విస్తున్నాము. అయితే ఇప్పుడు రూ.166 కోట్లు అప్పులో ఉన్నాం. ఇక్కడ చాలా సమస్యలున్నాయి. వాటిని బయటకు చెప్పుకోలేం. కానీ ఎవరికీ ఇబ్బంది కలగకుండా పరిశ్రమలో కార్మికులు అందరికీ ఇళ్లు అందించాలనే ప్రయత్నంలో ఉన్నాం. ఆ తరుణంలో హైడ్రా వల్ల బఫర్ జోన్‌లో నాలుగున్నర ఎకరాల ల్యాండ్ కాస్త రెండు ఎకరాలు అయింది. అందులోనే ఇళ్లు నిర్మించి అందరికీ సర్దుబాటు చేయాలి. 166 కోట్లు అప్పు తీర్చాలి. ఇంకా 50 కోట్ల వర్క్ పూర్తి చేయాల్సి ఉంది. ఉన్న స్థలం ఎలా ప్లాన్ చేస్తే అందరికీ సర్దుబాటు చేయగలం, అప్పులు తీర్చగలం, పెండింగ్ వర్క్‌లు ఎలా పూర్తి చేయగలం అని అందరం కూర్చుని మాట్లాడుకుని ముందుకు వెళ్తున్నాం. ఇప్పుడు కట్టబోయే ప్రాజెక్ట్‌కు షఫైర్ సూట్ పేరుతో మొదలుపెట్టాం. పెండింగ్‌లో ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత. కొత్తగా అప్లై చేసుకునే వారికి సంబంధిత అసోసియేషన్ నుంచి ధృవీకరణ పత్రాలు తీసుకొస్తే వాటిని పరిశీలించి మెంబర్‌షిప్ ఇవ్వడం జరుగుతుంది. 2013లో జరిగిన ఇబ్బందులకు కూడా మమ్మల్నే బాధ్యుల్ని చేస్తున్నారు. ఇకపై ఆ సమస్యలు లేకుండా ట్రాన్స్‌ఫరెన్స్‌గా పని చేస్తున్నాం. గతంలో ప్రాజెక్ట్ 14 ఏళ్లు పట్టింది. ఇప్పుడు ప్రాజెక్ట్ మాత్రం భూమి పూజ చేసినప్పటి నుంచి 40 నెలల్లో అన్ని ఎమినిటీస్‌తో పూర్తి చేసి ఇస్తాం. ఇదొక ల్యాండ్ మార్క్ ప్రాజెక్ట్ అవుతుంది. ఇకపై చిత్రపురిపై ఎలాంటి అపోహలు ఉండవ్వ అని అన్నారు. ఈ సందర్భంగా సి కళ్యాణ్ మాట్లాడుతూ, చిత్రపురి కాలనీ అనేది చక్కటి ఆలోచనతో వచ్చిన ప్రయత్నం. చిత్రపురి కాలనీ కోసం మనం ఎంతగానో కష్టపడ్డాము. ఇప్పుడు వెయిటింగ్‌లో ఉన్నవారికి అలాగే కొత్త వారికి కూడా ఇప్పుడు చిత్రపురి కాలనీలో సొంత ఇల్లు రాబోతున్నాయి అనే వార్త సంతోషకరం. ఈ ప్రాజెక్టు పూర్తయితే అక్కడ ఉండే ఎన్నో వేల మంది సమస్యలు పరిష్కరింపబడతాయి. ఈ సమస్యల నుండి బయటకు వచ్చేలా సహాయపడిన చదలవాడ శ్రీనివాసరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు. సినిమా వాళ్ళ మీద ప్రేమతో ఆయన ముందుకు వచ్చి సహాయపడ్డారు. వేలానికి వెళ్లే సమయంలో ఆయన ఆర్థికంగా నిలబడి మనకు చిత్రపురి కాలనీ వచ్చేలా చేశారు.

# 'శుభం'కి 3రోజుల్లో రూ.5.25 కోట్లు వసూళ్లు

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం నిర్మాతగా భారీ సక్సెస్‌ను అందుకున్నారు. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ అంటూ తన సొంత బ్యానర్ మీద నిర్మించిన తొలి చిత్రం శుభం. ఈ మూవీ మే 9వ తేదీన విడుదలై సక్సెస్ ఫుల్‌గా దూసుకు పోతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి స్పందన లభించింది. శుభం ప్రీమియర్లకు మంచి స్పందన రావడంతో భారీ ఓపెనింగ్స్ వచ్చాయి. ఈ మూడు రోజుల్లో ఈ చిత్రానికి రూ.5.25 కోట్లు వచ్చాయి. మొదటి రోజు కంటే రెండు రోజు ఎక్కువగా వచ్చాయి. ఇలా రోజు రోజుకీ కలెక్షన్స్ పెరుగుతూనే ఉన్నాయి. ఓవర్సీస్‌లో ఆల్రెడీ 125కే వసూలు చేసింది. మంచి మౌత్ టాక్‌తో శుభం చిత్రం బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ తదితరులు నటించారు. ఈ సినిమాలో సమంత అతిథి పాత్రలో మెరిసిన సంగతి తెలిసిందే.



# 'ఆర్‌పిఒ22'లో సూర్యకుమార్‌గా ఉపేంద్ర

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఆర్‌పిఒ22'తో అదరగొట్టబోతున్నారు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో సక్సెస్ అందుకున్న మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం, అన్ని వర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా హార్ట్ టచ్చింగ్ ఎంటర్టైనర్ లా వుండబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఇందులో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నారు. ఈ కథలో కొత్త కోణాన్ని తెస్తూ కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర సూర్య కుమార్ పాత్రలో కనిపించబోతున్నారు. ఈ పాత్ర ప్రతి ఒక్కరు అభిమానించే సూపర్ స్టార్‌ల ప్రతినిధిగా నిలుస్తుంది. ఇవాళ విడుదలైన పోస్టర్‌లో ఆయన పాపరాజీ లైట్ల మధ్య స్టైలిష్‌గా కనిపించి, తన స్క్రీన్ ఇమేజ్‌తో అదరగొట్టారు. ఈ నెల 15న సినిమా టైటిల్ గ్లింప్స్ విడుదల కానుంది. ఈ చిత్రంలో కంప్లీట్ డిఫరెంట్ గెటప్‌లో రామ్ పోతినేని కనిపించనున్నారు. ఇప్పటి వరకు చేసిన హై వోల్టేజ్ యాక్షన్ చిత్రాలకు భిన్నంగా ఈ సినిమాతో ఆయన ఓ కొత్త అవతార్‌ని ప్రజెంట్ చేస్తోంది. దర్శకుడు మహేష్ బాబు పి ఈ కథను అద్భుతంగా మలిచారు. పాన్‌ఇండియా స్థాయిలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం అత్యున్నత స్థాయిలో ఉండబోతోంది ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తోంది. కెమెరామెన్‌గా సిద్ధార్థ నుని కాగా వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు, నేషనల్ అవార్డ్ విన్నర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా. ఈ డ్రీమ్ టీమ్ తో 'ఆర్‌పిఒ22' భారీ స్థాయిలో రూపొందుతోంది. తారాగణం: రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వి.టి.వి గణేష్ తదితరులు. సాంకేతిక విభాగం: కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం: మహేష్ బాబు పి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్
సిఈఓ: చెర్రీ
సంగీతం: వివేక్ మెర్విన్
ఛాయాగ్రహణం: సిద్ధార్థ నుని
ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్
ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా
పీఆర్ఓ: వంశీశేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో.




# 'బ్యాడ్ బాయ్ కార్తీక్' షూటింగ్ పూర్తి

హీరో నాగశౌర్య అప్ కమింగ్ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బ్యాడ్ బాయ్ కార్తీక్. ఈ మూవీకి రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. నాగ శౌర్య క్యారెక్టర్ ఇంటెన్స్ నేచర్‌ని ప్రజెంట్ చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. సైమల్టేనియస్‌గా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేస్తారు. ఈ చిత్రంలో నాగశౌర్య జోడిగా విధి హీరోయిన్‌గా నటిస్తోంది. సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పని చేస్తున్నారు. సంగీత దర్శకుడు హారిస్ జయరాజ్ తెలుగు సినిమాకు కమ్ బ్యాక్ ఇస్తూ మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు. రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్ కాగ, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. నటీనటులు: నాగ శౌర్య, విధి, సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, పృథ్వీ, అజయ్, ప్రియ, నెల్లూరు సుదర్శన్, కృష్ణుడు, చమక్ చంద్ర, శివన్నారాయణ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రామ్ దేశిన (రమేష్), నిర్మాత: శ్రీనివాసరావు చింతలపూడి,
బ్యానర్: శ్రీ వైష్ణవి ఫిల్మ్స్,
డీవోపీ: రసూల్ ఎల్లోర్
సంగీతం: హారిస్ జైరాజ్
ఆర్ట్: రామాంజనేయులు
ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు
ఫైట్స్ సుప్రీమ్ సుందర్, పృథ్వి
కొరియోగ్రాఫర్స్: రాజు సుందరం, శోభి మాస్టర్, విజయ్ పొలంకి, శిరీష్
లిరిక్స్: చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి.



# బాలీవుడ్‌లో శ్రీలీల బ్యాక్ టూ బ్యాక్

శ్రీలీల బాలీవుడ్‌లో బ్యాక్ టూ బ్యాక్ ఛాన్సులందుకుంటుంది. ఒక్క సినిమా రిలీజ్ అవ్వకుండానే మరో రెండు చిత్రాలకు సైన్ చేసిందంటే? అమ్మడు జోరు అక్కడ ఏ రేంజ్ లో కొనసాగుతుందో చెప్పాల్సిన పనిలేదు. ప్రతిష్టాత్మక హిట్ ఫ్రాంచైజీ ఆషికీ3తో ఎంట్రీ ఇస్తుంది. ఇందులో కార్తీక్ ఆర్యన్‌కి జోడీగా నటిస్తోంది. ఆషికి నుంచి రిలీజ్ అయిన రెండు చిత్రాలు భారీ విజయాలు సాధించడంతో మూడవ భాగంపై భారీ అంచనాలున్నాయి. ఇలాంటి లవ్ స్టోరీతో శ్రీలీల ఎంట్రీ ఇవ్వడంతోనే రిలీజ్‌కు ముందే అమ్మడు అక్కడ ఫేమస్ అయిపోతుంది. కార్తీక్ ఆర్యన్‌తో రొమాంటిక్ సన్నివేశాల శ్రీలీల చెలరేగడం ఖాయం. అనురాగ్ బసు తెరకెక్కిస్తోన్న చిత్రం దీపావళికి రిలీజ్ అవుతుంది. ఈ సినిమా సెట్స్ లో ఉండగానే యంగ్ హీరో సిద్దార్ధ్ మల్హోత్రాకి జోడీ గానూ ఎంపికైంది. రాజ్ సాండియాలా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. ఆనంద్ ఎల్. రాయ్ నిర్మాత కావడం మరో విశేషం. శ్రీలీల పెర్ఫార్మెన్స్ నచ్చిందంటే ఆనంద్ ఎల్. రాయ్ తన దర్శకత్వంలోనే ఛాన్స్ ఇవ్వడం ఖాయమే. ఈ రెండు సినిమాల సంగతి పక్కన బెడితే అమ్మడిప్పుడు ఏకంగా బడా బ్యానర్లోకే ఎంటర్ అవుతున్నట్లు సమాచారం. శ్రీలీలపై ధర్మ ప్రొడక్షన్స్ అధినేత కరణ్ జోహార్ కన్నుపడింది. ఆయన హిట్ ఫ్రాంచైజీ దోస్తానా 2 లో శ్రీలీలను హీరోయిన్‌గా ఎంపిక చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ ఛాన్స్ స్వయంగా కరణ్ జోహార్ తీసుకున్నాడని వినిపిస్తుంది. తొలుత ఆయన కొంత మంది సౌత్ భామల పేర్లను పరిశీలించారుట. ఈ క్రమంలో సౌత్ నుంచి వచ్చి నార్త్ లో సినిమాలు చేస్తోన్న పేర్లను పరిశీలించి శ్రీలీల అయితే బాగుంటుందని ఎంపిక చేసినట్లు వినిపిస్తుంది. ఈ అవాకశం నిజమైతే శ్రీలీల జాతకం మారిపోతుంది. టాలీవుడ్‌లో సాధించలేనిది బాలీవుడ్‌లో సాధిస్తుంది. అమ్మడి చలాకీతనానికి అక్కడ కనెక్ట్ అవ్వడం సులభమే.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ '3బిహెచ్‌కె'

సిద్దార్థ్ హీరోగా శ్రీ గణేష్ దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తెరకెక్కుతోంది. బ్లాక్ బస్టర్ హిట్ మావీరన్ నిర్మాత అరుణ్ విశ్వ శాంతి టాకీస్‌పై తెలుగు తమిళ్ లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ జూలై 4న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. సిద్దార్థ్, శరత్‌కుమార్, దేవయాని బ్యూటీఫుల్ ఫ్యామిలీగా కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ బ్యూటీఫుల్‌గా వుంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈసినిమా రూపొందుతోంది. ఈ చిత్రానికి అమృత్ రామ్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. దినేష్ కృష్ణన్ బి జితిన్ స్టానిస్లాస్ డీవోపీగా పని చేస్తున్నారు. గణేష్ శివ ఎడిటర్. రాకేందు మౌళి డైలాగ్ రైటర్. నటీనటులు: సిద్దార్థ్, శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు, మీతా రఘునాథ్, చైత్ర, రచన, దర్శకత్వం: శ్రీ గణేష్, నిర్మాత: అరుణ్ విశ్వ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్. సిబి మారప్పన్, ఫోటోగ్రఫీ డైరెక్టర్: దినేష్ కృష్ణన్ బి. జితిన్ స్టానిస్లాస్, సంగీతం: అమృత్ రామ్‌నాథ్, ఎడిటర్: గణేష్ శివ డైలాగ్స్: రాకేందు మౌళి, ఆర్ట్ డైరెక్టర్: వినోద్ రాజ్‌కుమార్ ఎన్, కాస్ట్యూమ్ డిజైనర్: అశోక్ కుమార్ ఎస్ కిరుతిక ఎస్
పీఆర్వో: వంశీ శేఖర్.



13-5Pg5exJ.qxd:13-5Pg5exJ.qxd 01/01/01 6:56 AM Page 1



# శ్రీనగర్ నుంచి ఇక హజ్ సర్వీసులు




### నేటి నుంచి ఎయిర్‌పోర్టు పునఃప్రారంభం

## జెకె, లడఖ్ నుంచి 3,900 మంది హజ్ యాత్రికులు

**శ్రీనగర్, మే 13:** భారత్‌పాకిస్తాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో గత ఆరు రోజులుగా మూతపడిన శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన సర్వీసులు నేటినుంచి తిరిగి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీంతో ప్రయాణికులతో పాటు, హజ్ యాత్రకు సిద్ధమైన యాత్రికులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా, భారత బలగాలు ఈనెల 7న పాకిస్తాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో, ముందు జాగ్రత్త చర్యగా మే 7వతేదీ నుంచి శ్రీనగర్ విమానాశ్రయంలో పౌర విమానయాన కార్యకలాపాలను నిలిపివేశారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు సరిహద్దు ప్రాంతాల్లో ఎటువంటి అసాధారణ కార్యకలాపాలు జరగలేదని భారత వైమానిక దళం ధృవీకరించడంతో విమానాశ్రయాన్ని తిరిగి తెరవాలని అధికారులు నిర్ణయించారు. దీనికి అనుగుణంగా, ఉత్తర మరియు పశ్చిమ భారతదేశంలోని 32 విమానాశ్రయాలను పౌర విమానాల రాకపోకల కోసం తిరిగి తెరుస్తున్నట్లు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సోమవారం నోటీసులు జారీ చేసింది. అంతర్జాతీయ విమాన మార్గాల పునఃప్రారంభానికి కూడా ప్రత్యేక నోటీసు విడుదల చేశారు. శ్రీనగర్ విమానాశ్రయంలో రేపటి నుంచి విమాన సర్వీసులు నడుస్తాయి. ఈ విషయాన్ని ఇప్పటికే విమానయాన సంస్థలకు తెలియజేశామని శ్రీనగర్ విమానాశ్రయ డైరెక్టర్ జావేద్ అంజుమ్ తెలిపారు. విమానాశ్రయం నేటి నుంచే కార్యకలాపాలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, విమానయాన సంస్థలకు తమ విమానాలను, ప్రయాణికులను సిద్ధం చేసుకోవడానికి కొంత సమయం అవసరమని, అందుకే మంగళవారంనుంచి సర్వీసులు ప్రారంభిస్తున్నారని ఆయన వివరించారు. విమానాశ్రయం మూసివేత కారణంగా జమ్మూ కశ్మీర్ నుంచి హజ్ యాత్రకు వెళ్లాల్సిన యాత్రికులకు అంతరాయం కలిగింది. 2025 వార్షిక హజ్ యాత్ర కోసం జమ్మూ కాశ్మీర్ నుంచి 178 మంది యాత్రికులతో కూడిన మొదటి బృందం మే 4న సౌదీ అరేబియాకు బయలుదేరింది. ఆ తర్వాత విమానాశ్రయం మూసివేయడంతో, ఈనెల 7 నుంచి 12వ తేదీ మధ్య బయలుదేరాల్సిన ఏడు హజ్ విమానాలను అధికారులు రద్దు చేయాల్సి వచ్చింది. హజ్ విమానాల పునఃప్రారంభంపై జమ్మూ కాశ్మీర్ హజ్ కమిటీఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షుజాత్ అహ్మద్ ఖురేషీ స్పందిస్తూ, షెడ్యూల్ ప్రకారం 14 నుంచి హజ్ విమానాలు తిరిగి ప్రారంభమవుతాయి. ఈనెల 14, 15 తేదీలలో షెడ్యూల్ ప్రకారం మూడు విమానాలు నడుస్తాయి. గతంలో రద్దయిన ఏడు విమానాల కోసం త్వరలోనే కొత్త షెడ్యూల్‌ను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సంవత్సరం జమ్మూ కాశ్మీర్ నుంచి 3,622 మంది, లడఖ్ నుంచి 242 మంది యాత్రికులు హజ్ యాత్రకు వెళుతున్నారు. మే 4 నుంచి 15వ తేదీ మధ్య శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మొత్తం 11 హజ్ విమానాలను నడపాలని మొదట షెడ్యూల్ చేశారు.



# మరిన్ని ఎస్400లు కొనుగోలుకు భారత్ సిద్ధం

## దేశ గగనతల రక్షణ వ్యవస్థ పటిష్టం

**న్యూఢిల్లీ, మే 13:** పాక్ దాడుల్ని దీటుగా తిప్పికొట్టిన ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థ మిలిటరీ దళాల ప్రశంసలు పొందుతోంది. ఈ నేపథ్యంలో మరిన్ని ఎస్400లు కావాలంటూ భారత్ రష్యాకు అధికారికంగా విజ్ఞప్తి చేసింది. ఇందుకు రష్యా సూత్రప్రాయంగా అంగీకరించిందని సమాచారం. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, మిస్సైల్స్ వంటివాటిని ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థ దీటుగా ఎదుర్కొన్న విషయం తెలిసిందే. మార్గమధ్యంలోనే పాక్ డ్రోన్స్, మిస్సైళ్లను ఇది ధ్వంసంచేసింది. అత్యంతకచ్చితత్వంతో, ప్రభావశీలతతో ఈ వ్యవస్థ పనిచేసిందని డిఫెన్స్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో మరిన్ని ఎస్400లు కొనుగోలు చేసేందుకు భారత్ నిర్ణయించుకుంది. గగనతల రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. రష్యా రూపొందించిన ఎస్400ను భారత్ సుదర్శన్ చక్ర పేరుతో మోహరించిన విషయం తెలిసిందే. మొత్తం ఐదింటిని కొనుగోలు చేసేందుకు 2018లో భారత్, రష్యా మధ్య ఒప్పందం కుదిరింది. పాక్, చైనా నుంచి ముప్పు పొంచి ఉన్న తరుణంలో భారత్ వీటి కొనుగోలుకు మొగ్గు చూపింది. 2021లో తొలి ఎస్400ను పంజాబ్‌లో మోహరించారు. వచ్చే ఏడాది చివరి నాటికి భారత్‌కు ఈ ఐదు సమకూరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఎస్400 ద్వారా నాలుగు రకాల మిస్సైళ్లను ప్రయోగించి శత్రుదేశ డ్రోన్లు, యుద్ధ విమానాలు, క్రూయిజ్, బాలిస్టిక్ మిస్సైళ్లను ధ్వంసం చేయొచ్చు. ఇందులోని అత్యాధునిక ఫేజ్డ్ అరే రాడార్ ఒకేసారి 100 మిస్సైళ్ల ప్రయాణమార్గాన్ని గమనిస్తూ దాడులు చేయగలదు. శత్రుదేశ మిస్సైళ్లు, యుద్ధ విమానాలు 600 కిలోమీటర్ల దూరంలో ఉండగానే ఇది గుర్తిస్తుంది. 400 కిలోమీటర్ల దూరంలోనే ధ్వంసం చేస్తుంది.

వీటికి మొబైల్ లాంచర్లు కూడా అందుబాటులో ఉండటంతో యుద్ధ క్షేత్రంలో కావాల్సిన చోట రంగంలోకి దింపే అవకాశం కూడా ఉంది. ఎస్400 ముప్పు ఉండటంతో పాక్ యుద్ధ విమానాలు అనేకంమార్గమధ్యంలోనే వెనక్కు మళ్లాల్సి వచ్చింది. తాజాగా ప్రధాని మోదీ.. ఎస్400లు మోహరించిన ఆదమ్‌పూర్ వైమానిక స్థావరాన్ని కూడా సందర్శించారు. తద్వారా పాక్ వ్యాపిస్తున్న వందంతులకు చెక్ పెట్టారు.



# నేను ఏ ఆధికారిక పదవి చేపట్టను..

### ఆఖరి పనిదినం రోజున సిజెఐ సంజీవ్‌ఖన్నా వ్యాఖ్య

**న్యూఢిల్లీ, మే 13:** పదవీ విరమణ తర్వాత తాను ఎలాంటి అధికారిక పదవులు చేపట్టబోనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా అన్నారు. తాను న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలని అనుకుంటున్నానని చెప్పారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్‌ఖన్నా పదవీకాలం మంగళవారంతో ముగిసింది. దాంతో తన ఆఖరి రోజు కోర్టులో బెంచ్ కార్యకలాపాలు ముగియగానే సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

కాగా జసిస్ సంజీవ్‌ఖన్నా గతేడాది నవంబరు 11న భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు మాజీ న్యాయమూర్తి, దివంగత జస్టిస్ హెచ్‌ఆర్‌ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులైన సంజీవ్‌ఖన్నా ఆ మరుసటి యేడాది శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, 2004 నవంబరు 11న సిజెఐగా బాధ్యతలు చేపట్టారు.

సంజీవ్‌ఖన్నా పదవీవిరమణతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బిఆర్‌గవాయ్) బాధ్యతలుచేపట్టనున్నారు. మే14న ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నూతన సిజెఐతో ప్రమాణస్వీకారం చేయిస్తారు. సీనియారిటీపరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్‌పేరును ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో కేంద్రం ఆమోదం తెలిపింది. జస్టిస్ గవాయ్ పదవీకాలం నవంబరు23న ముగియనుంది.

# అర్ధరాత్రి పారిపోయిన బంగ్లా మాజీ అధ్యక్షుడు!

## లుంగీతోనే విమానం ఎక్కేసిన అబ్దుల్ హమీద్



**ఢాకా, మే 13:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం కుప్పకూలి పోయినప్పటి నుంచి ఆ పార్టీ నేతలు, మద్దతు దారులంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా తాత్కాలిక ప్రభుత్వాధినేతలు వారికి చుక్కలు చూపిస్తున్నారు. ఇప్పటికే షేక్ హసీనా అక్కడి నుంచి పారిపోయి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతుండగా తాజాగా ఆ దేశానికి మరో మాజీ అధ్యక్షుడు దేశం విడిచి పారిపోయారు. అర్ధరాత్రి 3 గంటల సమయంలో లుంగీమీదనే విమానం ఎక్కేశారు. ప్రస్తుతం ఆయన థాయ్‌లాండ్ వెళ్లినట్లు తెలుస్తుండగా తాత్కాలిక ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. రిజర్వేషన్ల కోటా అంశంతో బంగ్లాదేశ్ రణరంగంగా మారగా 2024 ఆగస్టు నెలలో నిరసనకారులు ప్రధాని ప్యాలెస్‌ను చుట్టుముట్టారు. దీంతో 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికి షేక్ హసీనా ఆగస్టు 5వ తేదీన ఆ భారత దేశానికి పారిపోయి వచ్చారు. అప్పటినుంచి ఇక్కడే ఉంటూ ఆమె ఆశ్రయంపొందుతున్నారు. అయితే ఆ తర్వాత నోబెల్‌గ్రహీత ముహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా పదవీ బాధ్యతలు చేపట్టి దేశాన్ని పాలిస్తున్నారు. అలాగే షేక్ హసీనాను అక్కడికి రప్పించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అంతేకాకుండా అవామీ లీగ్ పార్టీ మద్దతుదారులు, నేతలకు చుక్కలు చూపిస్తున్నారు. అనేక కేసుల్లో వారిని ఇరికిస్తూ జైల్లలో పెడుతున్నారు. ముఖ్యంగా ఈ ఏడాది జనవరిలో మాజీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ పై కూడా హత్య కేసు నమోదు చేశారు. ఇది చాలదన్నట్లుగా తాజాగా అవామీ లీగ్ పార్టీని పూర్తిగా నిషేధిస్తున్నట్లు సోమవారం రోజు బంగ్లా సర్కారు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అవామీ పార్టీ, దాని నాయకులపై ప్రత్యేక ట్రైబ్యునల్ విచారణ పూర్తయ్యేవరకు ఈ నిషేధం కొనసాగుతుందని వెల్లడించింది. దీంతో అవామీ లీగ్ పార్టీకి చెందిన వాళ్లంతా మరింత భయపడిపోతున్నారు. ఇలాంటి సమయంలోనే 81 ఏళ్ల వయసు కల్గిన మాజీ దేశ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ ఢాకా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి థాయ్ ఎయిర్‌వేస్ విమానం ఎక్కినట్లు తెలుస్తోంది.

ముఖ్యంగా అర్ధరాత్రి 3 గంటల సమయంలో లుంగీ కట్టుకుని ఉండగానే దేశం విడిచి పారిపోయినట్లు సమాచారం. ఆయనతో పాటు సోదరుడు, బావ కూడా ఉన్నారంటూ ఇందుకు సంబంధించిన వీడియోలను కూడా విడుదల చేశారు. దీంతో యూనస్ సర్కారు దర్యాప్తు చేపట్టింది. ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసి మరీ అనేక మందిపై చర్యలు తీసుకుంది.

# భారత్‌పై పాక్ బోగస్ వార్తల క్యాంపెయిన్

**న్యూఢిల్లీ, మే 13:** భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ఎదుర్కొనే సత్తా లేక పాకిస్థాన్ తప్పుడు ప్రచారానికి తెరలేపింది. పాత ఫొటోలను ఎడిట్ చేసి తన ప్రజలను, ప్రపంచాన్ని నమ్మించే ప్రయత్నం చేసింది. స్వయంగా సైనిక ఉన్నతాధికారులు ప్రెస్ మీట్ పెట్టి మరీ ఫేక్ ఫొటోలతో మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ఇది నమ్మి పాక్ ప్రజలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. పాక్ తప్పుడు ప్రచారాన్ని ఆ దేశ ప్రజలు నమ్మారు కానీ ప్రపంచం నమ్మలేదు. సోషల్ మీడియా యుగంలో ఫేక్ వార్తల గుట్టు రట్టుచేయడం ఎంతసేపు ఫ్యాక్ట్ చెక్ పేరుతో పలు మీడియా సంస్థలు, సోషల్ మీడియా యూజర్లు పాక్ కుటిల నీతిని ఎప్పటికప్పుడు బయట పెట్టారు. ఇటీవల పాక్ డీజీ ఐఎస్ పీఆర్ ప్రెస్ మీట్ లో ఆ దేశ నేవీ అధికారి చూపించిన చిత్రం గుట్టును తాజాగా ఓనెటిజన్ బట్టబయలు చేశారు. అసలేం జరిగిందంటే భారత నౌకా దళాన్ని కట్టడి చేసేందుకు తమ యుద్ధ నౌకలను, ఫైటర్ జెట్లను, సబ్ మెరైన్లను సముద్రంలో వేగంగా మోహరించామని పాక్ నేవీకి చెందిన ఉన్నతాధికారి ఒకరు ప్రెస్ మీట్‌లో ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఫొటో ఇదేనంటూ ఓ చిత్రాన్ని ప్రదర్శించారు. అందులో మూడు యుద్ధ నౌకలు వాటిపై ఎగురుతున్న మూడు నిఘా విమానాలు, నౌకల పక్కనే ఓ సబ్ మెరైన్ కనిపిస్తున్నాయి. అయితే, పాక్‌కు అంత సీన్ లేదని, ఈ ఫొటో ఎక్కడి నుంచి ఎత్తుకొచ్చిందని నెటిజన్లు క్రాస్ చెక్ చేశారు. ఫ్యాక్ట్ చెక్‌లో.. ఈ ఫొటో 2023లో చైనాతో కలిసి పాకిస్థాన్ హిందూ మహా సముద్రంలో నౌకాదళ విన్యాసాలు చేపట్టిన నాటి ఫొటో అని తేలింది. బీజింగ్ ఇస్లామాబాద్‌కు చెందిన యుద్ధ నౌకలు పెట్రోలింగ్ ఫార్మేషన్‌గా ఏర్పడినవి. వాటిపైన ఎగురుతున్న లాక్ హీడ్‌మార్టిన్ సంస్థ తయారుచేసిన పీ3సీ ఓరియన్ విమానాలు అని బయటపడింది. ఈ ఫొటోను కాస్త ఎడిట్ చేసి ఓ సబ్‌మెరైన్ చిత్రాన్ని జోడించి మీడియా ముందు ప్రదర్శించారని నెటిజన్లు చెబుతున్నారు.

# ట్రంప్ పశ్చిమాసియా పర్యటన మొదలు!



**రియాద్, మే 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా పర్యటనలో భాగంగా మంగళవారం సౌదీ అరేబియాకు చేరుకున్నారు. ఆయనకు యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ స్వాగతం పలికారు. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టిన తొలి పెద్ద పర్యటన ఇదే. దీనిలో భాగంగా ఆయన సౌదీ, యుఎఇ, ఖతార్‌ను సందర్శించనున్నారు. మంగళవారం ఉదయం ఆయన విమానం రియాద్‌కు చేరుకొంది. ట్రంప్ వెంట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్, ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ ఉన్నారు. పశ్చిమాసియా పర్యటన నాలుగు రోజులపాటు జరగనుంది. మంగళవారం ట్రంప్ కోసం ఏర్పాటు చేసిన విందులో పలు కంపెనీల సిఇఒలు పాల్గొననున్నారు. వీటిల్లో అమెజాన్, ఎన్విడియా, ఓపెన్ ఎఐ, ఉబర్, కోకాకోలా, గూగుల్, బోయింగ్ సిఇఒలు ఉంటారన్నారు. దీనికి టెస్లా సారథి మస్క్ కూడా హాజరుకానున్నారు.

తాను తుర్కియేకు కూడా వెళ్లే అవకాశం ఉన్నట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. ఈ నెల 15 నుంచి ఉక్రెయిన్, రష్యా మధ్య చర్యలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పుతిన్, జెలెన్స్కీతో నేరుగా చర్చించే అవకాశాలున్నాయి.

**విమానం తాత్కాలికంగా బదలీనే..**

తనకు ఖతార్ రాజకుటుంబం అత్యంత విలువైన బోయింగ్ 737 విమానం గిఫ్ట్‌గా ఇవ్వనుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు. మరోవైపు ఆ బహుమతి తీసుకోవడం అనైతికం.. అన్న అంశాన్ని ఆయన కొట్టిపారేశారు. దాదాపు 400 మిలియన్ డాలర్ల విలువైన విలాసవంతమైన విమానాన్ని కానుకగా అందించనున్నట్లు ప్రచారం మొదలైంది. దీనిని ఎయిర్‌ఫోర్స్ వన్ కింద వాడుకోవాలని ట్రంప్ ఆలోచిస్తున్నారు. ఇప్పటివరకు అమెరికా అధ్యక్షులకు అందిన అత్యంత విలువైన బహుమతి ఇదే కావొచ్చు. దీనిని స్వీకరించడంపై వచ్చిన విమర్శలను తోసిపుచ్చారు. 'అంత ఉదారంగా ఖతర్ రాజకుటుంబం ఇచ్చే బహుమతిని వద్దనడానికి నేను మూర్ఖుడిని కాదు' అని పశ్చిమాసియా పర్యటనలకు వెళ్లే ముందు ట్రంప్ వ్యాఖ్యానించారు. చివరలో దీనిని ప్రెసిడెన్షియల్ లైబ్రరీకి ఇచ్చేస్తానన్నారు. వ్యక్తిగత అవసరాలకు వాడుకొనే ఉద్దేశం లేదని తేల్చిచెప్పారు. మరోవైపు ఖతార్ ప్రతినిధి మాత్రం తాము విమానం ఇస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. తాత్కాలికంగా ఓ విమానాన్ని బదలీ చేసే అంశం మాత్రమే చర్చల్లో ఉందని వెల్లడించారు.

# ఆరేళ్ల కనిష్టానికి రిటైల్ ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, మే 13:** భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏప్రిల్ 2025లో ఆరేళ్ల కనిష్ట స్థాయికి చేరింది. కూరగాయలు, పప్పులు వంటి ఆహార పదార్థాల ధరలు తగ్గడం వల్ల సామాన్యులకు ఊరటనిచ్చింది. ఆర్బీఐ కూడా ధరల పరిస్థితి మెరుగుపడటంతో ఇటీవల వడ్డీ రేట్లనుతగ్గించిన సంగతి తెలిసిందే. రాబోయే రోజుల్లో ద్రవ్యోల్బణం అదుపులో ఉంటుందని అంచనా వేసున్నారు. నిత్యావసర వస్తువులు, ఇతర ఉత్పత్తుల ధరలు దిగిరావడంతో దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా ఆరేళ్ల కనిష్ట స్థాయికి చేరుకుంది. ఏప్రిల్ 2025లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.16 శాతంగా నమోదైంది. అంతకుముందు మార్చిలో ఇది 3.34 శాతంగా ఉండగా, గత ఏడాది ఏప్రిల్‌లో ఏకంగా 4.83 శాతంగా నమోదైంది. 2019 జులై తర్వాత ఇదే అత్యల్ప ద్రవ్యోల్బణం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గడానికి ప్రధాన కారణం ఆహార పదార్థాల ధరలు గణనీయంగా తగ్గడమే. కూరగాయలు, పండ్లు, పప్పులు, ఇతర మాంసకృత్తులు అధికంగా ఉండే ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పట్టాయి. పప్పుల ధరలు 5.23 శాతం తగ్గాయి. మార్చిలో కూడా 2.73 శాతం తగ్గుదల కనిపించింది. చిరుధాన్యాల ధరలు పెరుగుదల స్వల్పంగా తగ్గింది. మార్చిలో 5.93 శాతం పెరిగిన ధరలు, ఏప్రిల్‌లో 5.35 శాతానికి పరిమితమయ్యాయి. ఆహార పదార్థాల ధరలు తగ్గడంతో పాటు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలుకూడా స్థిరంగా ఉండటం ద్రవ్యోల్బణం తగ్గడానికి దోహదం చేసింది. దీనివల్ల సామాన్యుడిపై ఆర్థిక భారం తగ్గుతుంది. దీంతో వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణాన్ని 4 శాతంలోపు అదుపులో ఉంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ద్రవ్యోల్బణం 3.16 శాతానికి తగ్గడం ఆర్బీఐకి ఊరటనిచ్చేవిషయం. ధరలపరిస్థితి మెరుగు పడటంతో ఇప్పటికే ఆర్బీఐ.. గత రెండు దఫాలుగా కీలక వడ్డీరేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది.

### యుఎస్‌లో రోడ్డు ప్రమాదం

# ఇద్దరు భారతీయ విద్యార్థుల దుర్మరణం

**న్యూయార్క్, మే 13:** ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన ఇద్దరు భారతీయ విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ఈఘటన చోటుచేసుకుంది. మృతులను సౌరవ్ ప్రభాకర్ (23), మానవ్ పటేల్ (20)గా గుర్తించారు. అమెరికా కాలమానం ప్రకారం శనివారం ఉదయం జరిగిన ఈ ప్రమాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వీరిద్దరూ ఒహాయోలోని క్లీవ్‌ల్యాండ్ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్నారు. ఈ నెల 10న పెన్సిల్వేనియాలోని లాంకస్టరన్ కౌంటీలో వీరు ప్రయాణిస్తున్న కారు అదుపతప్పింది. రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టి వంతెన మధ్యలో ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో సౌరవ్, మానవ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. అతడిని ఆస్పత్రికి తరలించిచికిత్స అందించారు.

# తుర్కియేకు షాక్ ఇచ్చిన పుణే వ్యాపారులు!

**పుణే, మే 13:** పహల్గాం ఉగ్రదాడితో భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. ముఖ్యంగా 26 మంది అమాయక ప్రజలను చంపింది. పాక్ ఉగ్రవాదులేనని గుర్తించి ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. ప్రతిదాడులుచేసిన దాయాదికి తుర్కియే మద్దతుగా నిలుస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయం గుర్తు పెట్టుకున్న భారతీయులు.. ఆ దేశానికి చుక్కలు చూపిస్తున్నారు. ముఖ్యంగా పుణేలోని వ్యాపారులు ఆదేశం నుంచివచ్చే పండ్లపై నిషేధం విధించారు. యాపిల్స్‌ను వారి వద్ద నుంచి అస్సలే దిగుమతి చేసుకోవడం లేదు.

ఫలితంగా పుణేలోని మార్కెట్ యార్డుల్లో తుర్కియే యాపిల్స్ కనుమరు గయ్యాయి. పుణే మార్కెట్ కమిటీ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలనుంచి యాపిల్స్‌ను దిగుమతి చేసుకుంటుంది. అందులోనూ టర్కీ నుంచి ఎక్కువగా యాపిల్స్‌ను దిగుమతి చేసుకుంటుంది. సీజన్‌కు తగ్గట్లుగా పండ్లను దిగుమతి చేసుకుంటూ పుణేలో భారీ వ్యాపారాలుచేస్తారు. పహల్గాం ఉగ్రదాడితో భారత్‌పాక్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా పాకిస్తాన్‌కు తుర్కియే మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. పాకిస్థాన్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడాన్ని భారతీయులు కోపోద్రిక్తులయ్యారు. ముఖ్యంగా పుణే వ్యాపారులు దాన్ని గుర్తు పెట్టుకుని మరీ ఆదేశంపై పగ తీర్చుకుంటున్నారు. ఆ దేశం నుంచివచ్చే పండ్లపై నిషేధం విధించారు. ప్రస్తుతం అక్కడి నుంచి పెద్ద ఎత్తున యాపిల్స్ వస్తుండగా వాటిని అస్సలే దిగుమతి చేసుకోవడం లేదు.

ఫలితంగా పుణేలోని మార్కెట్ యార్డులన్నీ తుర్కియే యాపిల్స్ లేక వెలవెల బోతున్నాయి. బ్యాన్ తుర్కియే అని చెబుతూ ఆ దేశం నుంచి అన్ని పండ్లను బహిష్కరిస్తున్నారు. నిషేధం లేకపోయి ఉంటే దాదాపుగా రూ.1200 నుంచి రూ.1500 కోట్ల టర్నోవర్ జరిగేదని.. కానీ పాక్‌కు మద్దతు ఇవ్వడంతో టర్కీ ఇంత పెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వస్తోందని వ్యాపా రులు చెబుతున్నారు. వ్యాపారాలు మనతో చేస్తూ బాగా డబ్బులు సంపాదించుకుని, మన దేశంపైకే కత్తిదువ్వే వాళ్లకు ఇలాగే గుణపాఠం చెప్పాలంటూ వివరించారు. తుర్కియేనుంచి యాపిల్స్ కొనుగోలు ఆపేసి హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఇరాన్ మరియు ఇతరప్రాంతాల యాపిల్స్‌ను కొనుగోలు చేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నామని చెప్పారు. భారత దేశం ఉగ్రవాదంపై చర్యలు తీసుకుంటుంటే తుర్కియే మాత్రం పాకిస్థాన్‌కు డ్రోన్లను సరఫరా చేసిందని వ్యాపారి సుయోగ్ జెండే గుర్తు చేశారు.

### అమృత్‌సర్‌లో విషాదం

# కల్తీమద్యం సేవించి 17 మంది మృతి



**అమృత్‌సర్, మే 13:** పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఘోర విషాదం చోటు చేసుకుంది. కల్తీ మద్యం తాగి 17 మంది చనిపోయారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. సోమవారం అమృత్‌సర్ మజితా బ్లాక్‌లోని భంగాలి కలన్, తారీవాల్, సంఘ, మరారి కలన్ గ్రామాలకు చెందిన కొంతమంది ప్రజలు మద్యం తాగిన కొద్దిసేపటికే అస్వస్థతకు గురయ్యారు. వారిని దగ్గరలోని అమృత్‌సర్ సివిల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 17 మంది చనిపోయారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న అమృత్‌సర్ డిప్యూటీ కమిషనర్ సాక్షి శాన్వే ఆస్పత్రికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితిని సమీక్షించి అనంతరం మాట్లాడుతూ మజితా బ్లాక్‌లో ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. నిన్న మద్యంతాగి 5 గ్రామాలకు చెందిన ప్రజలు అస్వస్థతకు గురైనట్లు మాకు సమాచారం అందింది. వెంటనే మేము మెడికల్‌టీమ్స్‌ను గ్రామాలకు పంపాము. మెడికల్ టీమ్స్ బాధిత గ్రామాల్లో ఇంటిం టికి తిరిగి ఆరోగ్యం గురించివిచారిస్తున్నాయి. ఇప్పటి వరకు 17 మంది చనిపోయారు. మరణాల సంఖ్య ఇక పెరగకూడదని దేవుడ్ని ప్రార్థిస్తున్నాము' అని అన్నారు. ఇక, పరిస్థితి విషమంగా ఉన్న ఆరుగురిని రక్షించడానికి డాక్టర్లు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు.

14-5Pg6exHMNWJQE.qxd:14-5Pg6exHMNWJQE.qxd 01/01/01 8:39 AM Page 1



### మైనింగ్ స్క్వాడ్ సిబ్బందిపై దాడి

## కారు అపహరణ, నగదు మాయం

**అంబాజీపేట, మే 13, ప్రభాతవార్త:** అంబాజీపేటలో మైనింగ్ స్క్వాడ్ సిబ్బందిపై దాడి చేసి కంపెనీకి చెందిన కారును ఐదుగురు వ్యక్తులు అపహరించుకుపోయారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు. సుధాకర్ ఇంఫ్రాటెక్ కంపెనీకి చెందిన జిల్లా స్పెషల్ మైనింగ్ స్క్వాడ్ ఉద్యోగిగా ఊడిమూడి అనిల్ కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 12న అనిల్ కుమార్ తో పాటు తన తోటి ఉద్యోగులు చింతపల్లి ప్రవీణ్ కుమార్, గూడూరి రూపకాంత్ లతో కలిసి మట్టి, ఇసుకను తరలిస్తున్న వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ సమయంలో అంబాజీపేట హెచ్పీ పెట్రోల్ బంక్ వద్ద నెంబర్ లేని ట్రాక్టర్ మట్టిని తరలిస్తుండగా ఆ వాహనాన్ని ఆపి బిల్లు చూపించమని అనిల్ కుమార్ అడిగాడన్నారు. దాంతో ట్రాక్టర్ డ్రైవర్ అతని ఓనర్ కు ఫోన్ చేసి చెప్పడంతో పి.గన్నవరంకు చెందిన మట్టపర్తి పండుతో పాటు మరో నలుగురు అక్కడకు వచ్చి, అనిల్ కుమార్ తో పాటు వారి ఉద్యోగులతో ఘర్షణకు దిగారన్నారు.

అనిల్ కుమార్‌ను కొబ్బరి కమ్మలు, రాళ్లతో పండుతోపాటు అతని వర్గీ యులు దాడి చేసి గాయప రిచారన్నారు. అనం తరం ఇంఫ్రాటెక్ కంపెనీకి చెందిన వాహనాన్ని పండు, అతని వర్గీయులు తీసుకుపోయి ఆ వాహనంలో ఉన్న కంపెనీ బిల్లు పుస్తకాలు, రూ.1.30 లక్షల నగదును అపహ రించారని చెప్పారన్నారు. బాధితుడు అనిల్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.చిరంజీవి తెలిపారు.



ప్రెస్ అకాడెమీ చైర్మన్ ఆలపాటిని సత్కరిస్తున్న దృశ్యం

## జర్నలిస్టుల్లో వృత్తి నైపుణ్యం పెంపునకు కృషి

### ఎపి ప్రెస్ అకాడెమీ చైర్మన్ ఆలపాటి సురేష్

**విజయవాడ, మే 13,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టుల్లో వృత్తి నైపుణ్యం పెంచేందుకు కృషి చేస్తానని సి. రాఘవాచారి ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన ఆలపాటి సురేష్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఇటీవల నియమించింది. మంగళవారం ఉదయం ఆయన గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌ని సందర్శించిన నేపథ్యంలో ఎపియూడబ్ల్యూజె, ప్రెస్‌క్లబ్, సామ్నా నాయకులు ఆయనకు పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన జర్నలిస్టుల ఇష్టాగోష్టిలో ఆలపాటి సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం అనేక మంది కొత్తగా జర్నలిజమ్‌లోకి వస్తున్నారని, అటువంటి వారందరికి అకాడమీ ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం చేస్తామని చెప్పారు. ఎపియూడబ్ల్యూజె నేతలు మాట్లాడుతూ జర్నలిస్టులకు వృత్తిపరమైన నైపుణ్యం పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్ట్‌గా ఉన్న వ్యక్తిని ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్‌ని ఏర్పాటు చేసారు.

## ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కృషి చేయాలి

### రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.రామారావు

**విజయవాడ, మే 13 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.రామారావు స్పష్టం చేశారు. మంగళవారం గుంటూరులోని ఒకసమావేశ ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమం ఆరంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వచ్చిన వ్యవసాయ శాఖకు చెందిన అధికారులు , రైతు సాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి శిక్షణ ముగిసిన అనంతరం ఇక్కడ శిక్షణ పొందిన శిక్షకులు జిల్లాలలో డివిజన్ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసి రైతు సేవ కేంద్రంలో పని చేసే సిబ్బందికి శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమ ప్రారంభోపన్యాసంలో సీఈఓ రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 11.60 లక్షల మంది రైతులు 13 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం విధానాలు అనుసరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డీవీ రాయుడు మాట్లాడుతూ వ్యవసాయం సంక్షోభంలో ప్రకృతి వ్యవసా యాన్ని ప్రత్యామ్నాయంగా రైతులందరి చెంతకు తీసుకువెళ్లి రైతులకు ఆర్థిక తోడ్పాటు అందించాలని అన్నారు. డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అందరూ కలిసికట్టుగా కృషి చేస్తే ప్రకృతి వ్యవసాయంను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చునని తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో మీలోని సందేహాలను నివృత్తి చేసుకోవాలని శిక్షకులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం వెనుకదాగి ఉన్న సైన్స్‌పై రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ టి.విజయ్‌కుమార్ చేసిన వీడియో ప్రసంగం ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ థిమాటిక్ లీడ్‌లు గోపీచంద్ చంద్రశేఖర్ థి మాటిక్ లీడ్ చక్రవర్తి సీనియర్ కన్సల్టెంట్‌లు రామచంద్రం,రవి చంద్ర, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## పొన్నాలమ్మకు పొంగళ్లు: భక్తుల సంబరాలు

**శ్రీకాళహస్తి, మే 13 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన గ్రామదేవతగా 'పాన గల్ లోని పొన్నాలమ్మ' ఆలయంలో పొంగళ్ళ సంబరాలు చోటు చేసుకున్నాయి. మంగళవారం ఉదయం నుంచి పొన్నాలమ్మ ఆలయం మహిళ భక్తులతో కిటకిటలాడింది. వందలాది మంది మహిళలు ఇక్కడ పొంగళ్లు పెట్టుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. దాంతో అగ్రహారంలో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. ఈఏడాది జాతరను భారీ ఎత్తున నిర్వహించుటకు చర్యలు తీసు కున్నారు. జాతరకు సంబంధించి తమిళనాడు నుంచి ప్రత్యేక నిపుణులను రప్పించారు. అగ్రహారం మొత్తం విద్యుత్ దీపాల తోరణాలతో దేదీప్యమానంగా తీర్చిదిద్దారు.

## షణ్ముఖ స్వామికి ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వళ్ళి దేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయం ఉంది. ఇక్కడ మంగళవారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. ఇక భిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించిన వెంటనే రంగుల గోపురం వద్ద వళ్ళి దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి ఆలయం ఉంది. అలాగే ప్రత్యేకంగా కుమారస్వామి తిప్పపై సుబ్రమణ్యం స్వామి వెలసి ఉన్నారు.



## ఈతకు వెళ్లి గల్లంతైన విద్యార్థుల మృతదేహాలు లభ్యం

**సంగం (నెల్లూరు), మే13, ప్రభాతవార్త :** సంగం మండలం కనిగిరి ప్రధాన కాలువలో గల్లంతైన ఇద్దరు అన్నదమ్ముల మృతదేహాలు లభ్యమైయ్యాయి. చందు, నందు మృతదేహాల వద్ద తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కోవూరు మండలం చిన్నపడుగుపాడు ఎన్‌టిఎస్ సమీపంలో నివాసం ఉంటున్న బంగా గోవిందయ్య, శేషమ్మ బెలుదారి పనిచేస్తు జీవనం సాగిస్తు కుమా రులను చదివించుకుంటున్నారు. ఈ ఇద్దరు పిల్లల అమ్మమ్మ వాళ్ళ ఇల్లు సంగంలో ఉండగా అక్కడకు వెళ్ళారు. ఈతకని కాలువలోన దిగి గల్లంతైయ్యారు. పెద్దకుమారుడు చందు 10 వతరగతికవ వస్తాడు, చిన్నకుమారాడు వెం కట నందకిషోర్ 8వ తరగతికి వస్తాడు ఈ ఇద్దరు చిన్నారులు ఇలా మృతి చెందడంతో ప్రతి ఒక్కరు కన్నీటి పర్యంతమైయ్యారు.

## ఉద్యాన సాగుకు మరింత ప్రోత్సాహం

### ఐదేళ్లలో సాగు రెట్టింపునకు ప్రణాళికలు

### 11 ప్రాధాన్య పంటలు

### 24 క్లస్టర్లుగా అభివృద్ధి

### హార్టికల్చర్ సమీక్షలో సీఎం చంద్రబాబు



**విజయవాడ మే 13,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి, కృష్ణా డెల్టా మినహా రాష్ట్రంలో మిగిలిన అన్ని ప్రాంతాల్లోనూ హార్టికల్చర్ సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని... రైతుకు ఎకరాకు ఏడాదికి కనీసం లక్ష రూపాయలు ఆదాయం ఆర్జించడమే లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం సచివాలయంలో హార్టికల్చర్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. మిరప, అరటి, మామిడి, ఆయిల్ పామ్, కోకో, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి, కాఫీ, కొబ్బరి, టొమాటో, ఉల్లి.. ఈ 11 ప్రాధాన్య పంటలతో రాష్ట్రంలో 24 క్లస్టర్లు ఏర్పాటు చేసి రైతులకు తోడ్పాటు అందించాలని చెప్పారు.

**లక్ష ఎకరాల్లో కోకో సాగుకు చర్యలు:** ప్రస్తుతం రాష్ట్రంలో 18.23 లక్షల హెక్టార్లలో ఉన్న ఉద్యానవన సాగును, వచ్చే ఐదేళ్లలో రెట్టింపు చేయాలి. ఆయిల్ పామ్, కోకో, కొబ్బరి పంటల డిమాండ్ దృష్ట్యా రైతులకు ఈ పంటల సాగు విషయంలో అవగాహన కల్పించాలి. ప్రపంచంలో కోకో సాగులో 1 శాతం కన్నా తక్కువగా మన దేశంలో సాగు అవుతోంది. ప్రపంచ మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకునేలా లక్ష ఎకరాల్లో కోకో సాగు చేసేలా చూడాలి. కోకో పంట కోసిన తర్వాత నాణ్యత విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకునేలా శిక్షణ ఇవ్వాలి. అలాగే వీటికి అనుబంధంగా చిన్నతరహాలో ప్రాసెసింగ్ యూనిట్లు రైతులే నెలకొల్పేలా చేస్తే మరింత ఆదాయానికి అవకాశం ఉంటుంది. రైతులు పండించే పంటలకు అధిక విలువ తీసుకురా వడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

**మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత :** మైక్రో ఇరిగేషన్‌కు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీని రాష్ట్రంలో రైతులు వినియోగించుకునేలా చూడాలి. ఎస్సీ, ఎస్టీ, చిన్న రైతులకు డ్రిప్ ఇరిగేషన్‌లో ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే ఇప్పటికే రైతులు ఏర్పాటు చేసుకున్న డ్రిప్ ఇరిగేషన్‌కు ఆటోమేషన్ పరికరాలు అమర్చాలి. దీని ద్వారా నీరు, ఎరువులు ఆదా అవుతాయనే విషయం రైతులకు తెలియ జేయాలి అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ఫ్రూట్ కవర్ల పంపిణీతో ఉత్తమ ఫలితాలు :** మరోవైపు ఉద్యానవనరంగానికి ఉన్న అవకాశాలను వివరిస్తూ ప్రతి నెలా అన్ని జిల్లాల్లో కాంక్లేవ్‌లు నిర్వహిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అలాగే 10 వేల హెక్టార్లలో పండ్ల సాగు చేస్తున్న రైతులకు రూ.32 కోట్ల వ్యయంతో ఫ్రూట్ కవర్లు సబ్సిడీపై అందించామని, దీంతో రైతులకు రూ.120 కోట్లు అదనం గా ఆదాయం వచ్చిందని వివరించారు. ఈ సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు, అగ్రికల్చర్ మిషన్ కార్పొరేషన్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## మరో 16 ఆలయాల్లో అన్నప్రసాదం

### సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆలయాల అభివృద్ధి

### ప్రముఖ ఆలయాల్లో సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

### రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రంలో మరో 16 ప్రముఖ ఆలయాల్లో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఇటీవల దేవాదాయశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశం వివరాలు, సీఎం ఆదేశాల మేరకు దేవాదాయ శాఖలో అమలు చేస్తున్న కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఆలయాల్లో అన్న ప్రసాదం పూర్తి స్థాయిలో జరగాలని, రోజువారీగా మెనూ తయారు చేయాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు వండాలని, భక్తులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రధానమైన ఏడు ఆలయాలలో అన్న ప్రసాదం వితరణ ఇప్పటికే జరుగుతుందని, మరో 16 ప్రముఖ దేవాలయాలలో కూడా అన్న ప్రసాదం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి చెప్పారు. అన్న ప్రసాదం వితరణ కోసం ఎంత ఖర్చువుతుందనే వివరాలు సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఒకటి రెండు రోజులు మాత్రమే తెరిచే ఆలయాలు కొన్ని ఉన్నాయని, అందులో కందుకూరు సమీపంలోని మాలకొండ లక్ష్మీ నరసింహ ఆలయం ఒకటిగా మంత్రి చెప్పారు. మాలకొండలో ఇప్పటికే ప్రతి శనివారం అన్నదానం అందిస్తున్నప్పటికి ఇక నుంచి ఒక ప్రత్యేక కార్యక్రమంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందిస్తామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ప్రధానంగా నాలుగు రకాల దేవాలయాలు ఉన్నాయని, ఆలయాలకు వచ్చేటువంటి వార్షిక ఆదాయమును బట్టి ఆలయాలు విడివిడిగా విభజించడం జరిగిందన్నారు. 6ఏ కేటగిరిలో ఉన్న 169 ఆలయాల్లో ఆ ఆలయాల్లో ఉన్నటువంటి ఆదాయ వనరులను బట్టి, కొంచెం ఆదాయం వనరులు అధికంగా ఉన్న 22 ఆలయాల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. భక్తుల భద్రత కోసం ప్రముఖ ఆలయాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఖచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఆనం చెప్పారు. అలాగే శ్రీశైలం దేవస్థాన అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. శ్రీశైలంలో అటవీశాఖకు, దేవాదాయ శాఖకు మధ్య భూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి అతి త్వరలో సమావేశం ఏర్పాటు చేయబోతున్నారన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం శ్రీశైలం దేవస్థానాన్ని తీర్చిదిద్దనున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రముఖ ఆలయాలు, శైవ క్షేత్రాలతో పాటు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

## పెంచలకోనలో శ్రీవారికి వైభవంగా వసంతోత్సవాలు

### చక్రతళ్వార్‌కు చక్రస్నానం

### స్వామి వారి మూలమూర్తికి అభిషేకం



**రాపూరు (నెల్లూరు), మే13, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా మంగళవారం స్వామి వారికి వసంతోత్సవాలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి,అమ్మవార్లకు వసంతోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఉపకమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చకులు గుండ్లూరు శశి స్వామి, ఇతర అర్చక స్వాములు, భక్తులు,సేవా కమిటీ సభ్యులు ఒకరిపై ఒకరు రంగురంగుల వసంతాలను చల్లుకొన్నారు. ఛైర్మన్,ఇఓ, అర్చకులు గిరిజన మేళాలు వాయిస్తూ ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను,స్వామి వారి చక్రతళ్వార్‌ను స్వామి వారి ఉద్యానవన మండపంలోకి తీసుకోని వచ్చి అక్కడ స్వామి అమ్మవార్లకు, పలు రకాలైన అభిషేకాలు, కళశాభిషేకాలు నిర్వహించారు. తదుపరి స్వామి వారి పుష్కరిణిలో స్వామి వారి చక్రతళ్వార్‌కు పూజలు నిర్వహించి చక్రస్నానం నిర్వహించారు. స్వామి వారి చక్రతాళ్వార్‌తో పాటు ఛైర్మన్,ఇఓ,అర్చక స్వాములు,సేవా కమిటీ సభ్యులు, భక్తులు గోవింద నామస్మరణలు చేస్తూ చక్రస్నానాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ప్రధాన ఆలయంలో స్వామి వారి మూలమూర్తికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సతీమణి సింధు, సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,అనిత దంపతులు, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, దేవాదాయ శాఖ ఇఓ నూతలపాటి శ్రీధర్ నాయుడు, సేవా కమిటీ సభ్యులు, పీర్ల సోమయ్య,పెమ్మసాని సుగుణమ్మ,మేడికొండ పద్మా మోహన్ చౌదరి,స్నేహ దంపతులు,టిడిపి నాయకుడు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, తదితరులున్నారు. స్వామి వారి పూజా, కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో తిరుమల వేదపాఠశాల పంచరాత్ర ఆగమ పండితులు రామానుజాచార్యులు పర్యవేక్షణలో అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి,మోక్షజ్ఞ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

### 6 కిలోల గంజాయి స్వాధీనం




**నెల్లూరు క్రైమ్, మే 13, ప్రభాతవార్త :** రైళ్లలో మాదకద్రవ్యాలు రవాణా చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించి తరచూ తనిఖీలు చేపడుతున్నట్లు నెల్లూరు రైల్వే డిఎస్పి జి. మురళీధర్ తెలిపారు. ఈ క్రమంలోనే పూరి నుండి చెన్నై వెళ్లే రైలులో ఇద్దరు వ్యక్తులు గంజాయిని తరలిస్తుండగా రైల్వే పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను మంగళవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రైల్వే డిఎస్పి వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు గంజాయి ఇతర మాదకద్రవ్యాల రవాణా నిరోధించే చర్యల్లో భాగంగా గుంతకల్లు రైల్వే ఎస్పి ఆదేశాల మేరకు నెల్లూరు రైల్వే డిఎస్పి పర్యవేక్షణలో జి అర్ పి సీఐ ఎ.సుధాకర్ నేతృత్వంలో రైల్వే పోలీస్ సిబ్బంది ఒరిస్సా వైపు నుండి చెన్నై వైపు వెళ్లే రైళ్లలో తరచూ తనిఖీలు చేపట్టడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి పూరి చెన్నై రైలులో జనరల్ కోచ్‌లో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కేరళ రాష్ట్రం ఎర్నాకులంకు చెందిన మహమ్మద్ ఉబాయిస్, పి ఏ సాదిక్ అనే వ్యక్తుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనబడడంతో వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేశారు. అందులో ప్యాకింగ్ చేసి ఉన్న సుమారు 6 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా ఏజెన్సీ ప్రాంతంలో కొనుగోలు చేసి కేరళకు తీసుకు వెళ్తున్నట్లు నిర్ధారించుకున్న రైల్వే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ రైల్వే సీఐ సుధాకర్, ఎస్సై హరిచందన, కానిస్టేబుల్ రవి, వెంకటేశ్వర్లు, మణికంఠలను గుంతకల్లు రైల్వే ఎస్పి అభినందించినట్లు డిఎస్పి తెలిపారు.

## వ్యవసాయ కూలీల మృతిపై మాజీ సీఎం జగన్ దిగ్భ్రాంతి

**విజయవాడ మే 13 ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా వినుకొండ మండలం శివాపురం వద్ద బొలెరో ట్రక్ లారీ ఢీ కొన్న ఘటనలో నలుగురు వ్యవసాయకూలీలు దుర్మరణం చెందడంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులంతా ప్రకాశం జిల్లాకు చెందిన వ్యవసాయ కూలీలుగా గుర్తించారు. వారంతా మృత్యువాత పడటంపై తీవ్రవిచారం వ్యక్తం చేశారు. ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకర మన్నారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యంఅందించాలని మృతులకుటుంబాలను ఆదుకోవాలన్నారు.

## పోర్ట్ ఆధారిత ఎకానమీ: సీఎం చంద్రబాబు

### దుగ్గరాజపట్నంలో రూ.3,500 కోట్లతో నౌకా నిర్మాణ కేంద్ర ప్రభుత్వ పోర్టులు,

### షిప్పింగ్, వాటర్ వేస్ శాఖ అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

**విజయవాడ, మే 13,ప్రభాతవార్తప్రతినిధి :** సుదీర్ఘ సముద్ర తీరం ద్వారా రాష్ట్రంలో పోర్ట్ ఆధారిత ఎకానమీని సాధించేందుకు ప్రణాళికతో పని చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో 1000 కి.మీ పైగా ఉన్న సముద్ర తీరాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుని మారిటైం ప్రాజెక్టులు నెలకొల్పుతామని సీఎం అన్నారు. రాష్ట్రంలో తీర ప్రాంతాల్లో చేపట్టే ప్రాజెక్టులు, పోర్టులపై సీఎం సచివాలయంలో సమీక్ష చేశారు. కేంద్ర ప్రభుత్వ పోర్ట్స్, షిప్పింగ్, వాటర్ వేస్ శాఖ సెక్రటరీ టి.కె. రామచంద్రన్ తో పాటు పలువురు కేంద్ర రాష్ట్ర అధికారులతో సీఎం రివ్యూ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పోర్టులు, కొత్తగా నిర్మాణం అవుతున్న పోర్టుల స్థితిగతుల పై చర్చించారు. తీర ప్రాంతంలో ప్రతి 50 కి.మీ ఒక పోర్ట్ లేదా ఒక ఫిషింగ్ హార్బర్ నిర్మించాలనే ఆలోచనతో తాము ఉన్నామని సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వ అధికారులకు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో నెల్లూరు జిల్లా దుగరాజపట్నంలో పోర్ట్, ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు నాడు కేంద్రం అంగీకరించింది. కొత్త జిల్లా ఏర్పాటుతో తిరుపతి జిల్లా పరిధిలోకి వచ్చిన దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు అంశంపై వారితో చర్చించారు. ఇనిషియల్ ఫీజిబులిటీ రిపోర్ట్ ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 2 వేల ఎకరాల్లో షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయించారు. దుగరాజపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మతుల క్లస్టర్, గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్‌తో కలిపి అభివృద్ధి చేస్తారు. 4 డ్రై డాక్‌లు, అవుట్ ఫిటింగ్ జెట్టీలు, షిప్ లిఫ్ట్ సౌకర్యం కలిగిన నౌకా నిర్మాణ కేంద్రం ఇక్కడ వస్తుంది. షిప్ బిల్డింగ్ పరిశ్రమకు 1000 ఎకరాలు, అనుబంధ పరిశ్రమలకు మరో 1000 ఎకరాలు భూమి అవసరం ఉంటుంది. ఈ ప్రాజెక్టు చేపట్టడానికి కేంద్రం దాదాపు రూ.3,500 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపడుతుంది. భూసేకరణతో పాటు పరిశ్రమకు అనువైన ప్రాంతంగా దీన్ని తీర్చిదిద్దుతారు. తరువాత స్పెషల్ పర్పస్ వెహికల్ (SPV) ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయి సంస్థలను ఆహ్వానించి ఇక్కడ షిప్ బిల్డింగ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తారు. నౌకా నిర్మాణ కేంద్రం ద్వారా దాదాపు రూ.26వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి. ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30వేల మందికి లబ్ది చేకూరుతుంది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు.

## ఇక యధావిధిగా తిరుమలలో శ్రీవారి ప్రత్యేక దర్శనాలు

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త-వైద్యం :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శనాలను గతంలో ఏ విధంగా అయితే వీఐపీ సిఫార్సు లేఖలను స్వీకరిస్తున్నారో అదే తరహాలో ఇకపై కూడా టీటీడీ వారు ప్రత్యేక లేఖలను స్వీకరించుటకు నిర్ణయం తీసుకున్నారు. తదనుగుణంగా వీఐపీ లేఖలను యధావిధిగా అనుమతించడానికి అవసరమైన చర్యలను చేపడుతున్నామన్నారు. మే 15వ తేదీ నుండి ఏపీ, తెలంగాణ రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సిఫార్సు లేఖలపై ఇకపై బ్రేక్‌దర్శనాలను యధావిధిగా కేటాయిస్తూ పునః ప్రారంభిస్తున్నామని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రంలో అన్ని పోలీసు స్టేషన్‌ల్లో సిసి కెమెరాలు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్లలో సిసి టివి కెమెరాలను సక్రమంగా పనిచేసేందుకు ఒక ప్రణాళిక రూపొందించాలని డిజిపిని హైకోర్టు ఆదేశించింది. సంబంధిత అధికారులను సంప్రదించి పలు అంశాలతో ఒక అథార్టీని ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. సిసి కెమెరాల పనితీరుతోపాటు ఫుటేజ్ స్టోరేజ్ వంటి సమస్యలు వస్తే వాటి వివరాలు ఆ అథార్టీకి సమాచారం చేరేలా ఏర్పాట్లు ఉండాలంది. ఎప్పుడు, ఏ సమయానికి ఫిర్యాదు అందిందో అథార్టీకి సమాచారం ఉండాలంది. సిసి కెమెరాల్లో లోపాలుంటే వాటిని రిపేర్లు చేయించడం, పూర్తిగా పనిచేయకుంటే కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు, ఇవన్నీ నిర్ధిష్ట వ్యవధిలో చేసేలా చర్యలు తీసుకోవాలంది. నిర్ధేశించిన గడువులోగా చేయకపోతే అందుకు ఎవరు బాధ్యుడో కూడా గుర్తించేలా యాంత్రాంగం ఉండాలంది. జిల్లాల వారీ అన్ని సిసి టివి కెమెరాల వస్తు సామగ్రి, ఫుటేజీ స్టోరేజీ వంటివి ఉండేలా చర్యలు తీసుకోవాలంది. ఈ మేరకు ఒక ప్రణాళికను రూపొందించి సమర్పించాలని న్యాయమూర్తులు జస్టిస్ ఆర్ రఘునందన్‌రావు, జస్టిస్ కె మన్మథరావుతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 2015లో వెలువరించిన తీర్పు మేరకు అన్ని పోలీసు స్టేషన్లు, జైళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సి వుందని, అయితే, రాష్ట్రంలో ఏర్పాటు జరగలేదంటూ అడ్వకేట్ తాండవ యోగేష్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. సుప్రీం ఉత్తర్వుల మేరకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని 2019 జులై 15న ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం అమలు చేయలేదని పిటిషనర్ కోర్టుధిక్కార పిటిషన్ వేశారు. తదుపరి విచారణ జూన్ 17కు వాయిదా పడింది.

## ప్రధాన రైల్వేస్టేషన్‌కు అనుగుణంగా
# పలు శాటిలైట్ స్టేషన్లు అభివృద్ధి
### మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక ముందడుగు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రధాన రైల్వేస్టేషన్‌కు అనుగుణంగా పలు శాటిలైట్ స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నారు.దక్షిణభారతంలో అత్యంత రైల్వే జంక్షన్ విజయవాడ ఉంది.అయితే అందుకు తగినట్లు సేష్టన్ కల్పన లేదు.ఈ రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు జరిపే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. స్టేషన్‌లో 10 ప్లాట్ ఫాంలు ఉండగా వీటి పెంపునకు అవకాశాలు లేవు. స్టేషన్ విస్తరణకూ అవకాశాల్లేక తరచూ రైళ్లను శివార్లలోనే గంటల తరబడి నిలిపేస్తున్నారు. అత్యవసర పనులపై వచ్చిన వారికి ఇబ్బందులు తప్పడం లేదు. సమస్యకు పరిష్కారం చూపేలా ప్రధాన స్టేషన్‌కు వచ్చే రైళ్లను శివారు ప్రాంతాల మీదుగా నడిపేందుకు ప్రణాళికలు రూపొందించారు. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ తరహాలో విజయవాడ శివారు ప్రాంతాల్లో శాటిలైట్ రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రైల్వేశాఖ శ్రీకారం చుట్టింది. ఇప్పటికే గుణదల, రామవరప్పాడు శాటిలైట్ స్టేషన్లు నిర్మించగా అదనంగా రాయనపాడునూ శాటిలైట్ స్టేషన్‌గా అభివృద్ధి చేశారు.12 కోట్లకు పైగా వెచ్చించి రాయనపాడు స్టేషన్‌ను అధునాతన హంగులతో తీర్చిదిద్దారు. ఇది ఎయిర్‌పోర్టా లేక రైల్వేస్టేషనా అని ఆశ్చర్యపోయేలా సొబగులు అద్దారు. స్థానిక సంస్క ృతీ సాంప్రదాయాలకు పెద్దపీట వేసేలా కొండపల్లి బొమ్మల చిత్రాలతో స్టేషన్ ముఖద్వారాన్ని ఆకర్షణీయంగా మార్చారు. రాయనపాడును గ్రీన్ ఎనర్జీ స్టేషన్‌గా తీర్చిదిద్దుతున్నారు. మొత్తం సౌర విద్యుత్‌తో లైట్లు వెలిగేలా రూఫ్ టాప్‌పై సోలార్ పలకలు అమర్చారు. రాయనపాడును శాటిలైట్ స్టేషన్‌గా మార్చడంతో ప్రయాణ కష్టాలు తీరతాయని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాయనపాడు మీదుగా ప్రస్తుతం కొన్ని రైళ్లను నడుపుతుండగా భవిష్యత్తులో మరిన్ని సర్వీసులు ఈ రూట్లో మళ్లించి నడిపేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇక విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక ముందడుగు పడింది. చెన్నై,కోల్‌కతా జాతీయ రహదారిపై రద్దీగా ఉండే ప్రాంతంలో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ తయారీకి సలహా సంస్థల నుంచి ఆర్ఎఫ్‌పీ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్)ను ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ ఎంఆర్‌సీఎల్) పిలిచింది. ఎన్‌హెచ్‌ఏఐతో కలిపి మెట్రో రైలు కార్పొరేషన్ నిర్మించనుంది.

ఈ నెల 14వ తేదీ 3 గంటల వరకు బిడ్లు దాఖలు చేసేందుకు గడువు ఇచ్చింది. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లు తెరవనున్నారు. విజయవాడ మెట్రో మొదటి దశను 38.40 కి.మీ వ్యవధితో ఏపీ ఎంఆర్‌సీఎల్ చేపట్టనుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపించింది. మొదటి కారిడార్‌ను గన్నవరం నుంచి పీఎన్‌బీఎస్ వరకు, రెండో కారిడర్‌ను పెనమలూరు నుంచి పీఎన్‌బీఎస్ వరకు నిర్మిస్తారు. విజయవాడ నగరంలో రద్దీని తట్టుకునేలా మహానాడు కూడలి నుంచి నిడమానూరు వరకు జాతీయ రహదారుల సంస్థ భారీ ఫైవంతెనను నిర్మించనుంది. ఇదే మార్గంలో రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు మెట్రో రైలు వెళ్లనుంది. రెండు వంతెనలు వేర్వేరుగా నిర్మించడం వల్ల అదనపు భారం పడనుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఉమ్మడిగా 4.7కి.మీ.పొడవున డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర ్ణయించారు. కింద వాహనాలు వెళ్తాయి. పైన మెట్రో రైళ్ల రాకపోకలు సాగుతుంటాయి. ఈదూరానికి అయ్యే వ్యయాన్ని ఎన్‌హెచ్‌ఏఐ, ఏపీఎం ఆర్‌సీఎల్ భరించనున్నాయి.దీని డీపీఆర్ తయారీ బాధ్యతను మెట్రో రైలు కార్పొరేషన్‌కు వచ్చింది. ఎంపికైన సలహా సంస్థ డీపీఆర్ తయారు చేయాల్సి ఉంది.

# ఎస్సీ కార్పొషన్ సబ్సిడీ రుణాలు దరఖాస్తులో గందరగోళం
### ఐదు రోజులుగా పనిచేయని ఒబిఎంఎంఎస్ వెబ్‌సైట్,10వ తేదీకే ముగిసిన దరఖాస్తు గడువు

**అనంతపురం న్యూటౌన్, మే 13 ప్రభాతవార్త:** ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవడంలో గందరగోళం నెలకొంది. గత ఐదు రోజులుగా ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ పనిచేయకపోవడం లేదు. ఈనెల 10వ తేదీ వరకు దరఖాస్తు గడువు ఉన్నప్పటికీ...రెండు రోజులు ముందు నుండే వెబ్‌సైట్ పనిచేయకపోవడం గమనార్హం. దీంతో ఎస్సీలు దరఖాస్తు గడువు పెంచుతారా? లేదా? అన్నది స్పష్టతలేక గందరగోళానికి గురవుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్‌కు కొత్త కళ వచ్చింది. అందులో భాగంగా ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు 1427 యూనిట్లను మంజూరు చేసింది. ఆ సబ్సిడీ రుణాలకు ఓబిఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాణ డా.బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 నుండి మే10వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఇప్పటి వరకు 8902 దరఖాస్తులు వచ్చాయి. అయితే దరఖాస్తుకు ఇంకా రెండు రోజులు గడువు ఉన్నట్లుగానే ఈనెల 8వ తేదీ నుండి ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ పనిచేయడం లేదని ఎస్సీలు వాపోతున్నారు. ఈ విషయాన్ని ఎస్సీలు ఈడీ దృష్టికి తీసుకెళ్లగా...ఈడీ కూడా ఎండీ, జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. కానీ ఉన్నతాధికారుల నుండి దరఖాస్తుల గడువు పెంచుతారా? లేదా? అన్నది ఎలాంటి స్పష్టత రాలేదని తెలిసింది. **వెబ్‌సైట్ పనిచేయలేదన్న మాట వాస్తవమే : ఎస్సీ కార్పొరేషన్ ఇడిసారయ్య:** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు ఓబిఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం ఏప్రిల్ 14 నుండి మే 10వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఇప్పటి వరకు 8902 దరఖాస్తులు వచ్చాయి. అయితే ఈనెల 8వ తేదీ నుండి వెబ్‌సైట్ పనిచేయలేదని తెలిసింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల తీసుకెళ్ళాము. తదుపరి ఎలాంటి ఆదేశాలు రాలేదు.

# సిబిఎస్ఈ 2025 పదవ తరగతి ఫలితాల్లో ఆల్ ఇండియా టాపర్‌గా శ్రీచైతన్య
### శ్రీచైతన్య స్కూల్ 498 టాప్ మార్కులతో ఆలిండియా నెం.1గా మళ్లీ రికార్డు
### అత్యధిక బ్రాంచీలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** శ్రీచైతన్య స్కూల్ కలిగిన మెజారిటీ రాష్ట్రాలలో స్టేట్ టాప్ మార్కులతో పాటు అత్యధిక యావరేజ్ మరియు పాస్ పర్సంటేజ్‌తో ఆలిండియాలోనే కాదు ఆయా రాష్ట్రాలలో కూడా మేమే నెం.1 గా ఉన్నామని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. అదేవిధంగా టాప్ మార్కులలో గాని, ఉత్తీర్ణత శాతంలోగాని, సగటు మార్కులలోగాని భాతరదేశంలోని మరి ఏ ఇతర విద్యాసంస్థ శ్రీచైతన్య సాధించిన ఫలితాలను సాధించలేకపోయాయని ఆమె తెలిపారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1వ ర్యాంకుతో పాటు 100లోపు ర్యాంకులు 19 మంది శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు సాధించారని ఆమె తెలిపారు.ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సిఐ-ఓఐపియల్, సి-ఐపియల్, యమ్.పి.యల్, సి-బ్యాచ్, యస్-బ్యాచ్, టెక్నో వంటి పటిష్ఠమైన అకడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్ మరియు అంకిత భావంతో పనిచేసే అధ్యాపకుల వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతన్నాయని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఇంతటి అనితర సాధ్యమైన విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల మరో డైరెక్టర్ నాగేంద్ర అభినందనలు తెలిపారు.

## సిబిఎస్ఇ 10,12వ తరగతి ఫలితాల్లో
# నేషనల్ టాపర్‌గా నారాయణ స్కూళ్లు

### 10వ తరగతిలో 500 మార్కులకు 498, 498, 498 వంటి టాప్ మార్కులతో ఆధిపత్యం కొనసాగించిన నారాయణ
### 12వ తరగతిలో 500 మార్కులకు 495, 495, 493, 493 వంటి మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులు
### అత్యధిక బ్రాంచీల్లో 100 శాతం పాస్ పర్సంటేజ్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 13:** సిబియస్ఈ-2025 ఫలితాల్లో మరో మారు నారాయణ జైతయాత్ర కొనసాగింది. అత్యుత్తమ మార్కులతో అగ్రస్థానం కైవసం చేసుకుంది. 10వ తరగతిలో 500 మార్కులకుగాను 498(స్పందన ఎ.ఎం), 498(త్రిష ఘోష్), 498(పార్థ్ బన్సల్), 497(అధిథ్రి ఎన్.)497(యువరాజ్ నితిన్ నాయక్),497 (హరిణి ఎం.)496 (ఎన్.కె.వివేష్),496(దృవిక),496(అన్విలుని యా),496(పునిత్ వర్మ) వంటి టాప్ మార్కులతో సంచలనం సృష్టించారు. 12వ తరగతిలో 500 మార్కులకుగాను 495(ఎస్.వాఖిన్),495(రేయాన్ష్ డి.),493 (ఎ.సాయి రాఘవ కౌషిక్),493(అనీషా దాస్),492, 492,492,491, 491,491, 491, 490,490, 490,490, 490,490 వంటి మార్కులతో నారాయణ విద్యార్థులు తమ హవా కొనసాగించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ డా.పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. 10వ తరగతిలో మొత్తం 17గురు విద్యార్థులు 495పైగా మార్కులను 111 మంది 490పైగా మార్కులను సాధించారు. ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 99.6శాతంగా ఉందన్నారు. అలాగే 12వ తరగతి ఫలితాల్లో ఇద్దరు 495 పైగా మార్కులను,490పై మార్కులను 17 మంది,485 పైగా మార్కులను 51 మంది, 480పైగా మార్కు లను 113 మంది సాధించారు. దాదాపు 41 బ్రాంచీలలో 100శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. పరీక్ష ఏదైనా నారాయణ విజయపరంపర కొనసాగుతోందన్నారు. డైరెక్టర్ సింధూర నారాయణ మాట్లాడుతూ ఈ రికార్డును నారాయణ 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ద్వారా సాధించినట్లు తెలిపారు. శరణి నారాయణ మాట్లాడుతూ ఈ ఫలితాలు నారాయణ పటిష్ట ప్రణాళికకు,ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు.


## సిఎం సర్పంచ్‌ల బిల్లులు
# చెల్లించకుండా కక్ష సాధిస్తున్నారు
### సర్పంచ్‌ల జెఎసి అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త::** సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో కొద్ది కాలంగా పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులు చెల్లించక పోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న సర్పంచ్‌లను,వారి సమస్యలను పట్టించు కోకుండా వారిపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు. సిఎం సర్పంచ్‌ల సమస్యలు పట్టించు కోకుండా పాలన గాలికివదిలేసి అందాల ప్రపంచ సుందరిలతో చుట్టూ తిరుగుతున్నాడని విమర్శించారు. స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించడంలో శ్రద్ధ చూపకపోవడమే కాకుండా అందాల పోటీల కోసం రివ్యూలు చేస్తూ అందాల భామలకు కుక్కలు కనబడకుండా కుక్కలను ఎత్తుకు పోయి చంపుతున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా పాల్పడుతూ అప్పుల బాధలతో చనిపోయిన సర్పంచుల కుటుంబాల కోసం రివ్యూ చేయడానికి కనీస సమయం లేదు కాని, వేలాది మంది పోలీసులను, ప్రభుత్వ అధికారులను నియమించి అందాల ఇబ్బంది కలగకుండా చూస్తున్నాడని ఆయన విమర్శించారు. సర్పం చులు అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు.

# దమ్ముంటే 'స్థానిక' ఎన్నికలు నిర్వహించాలి
### ప్రభుత్వానికి మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి సవాల్

**హైదరాబాద్ (సరూర్‌నగర్), మే 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని మాజీమంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తున్న పాలకులు లోకల్ బాడీ ఎన్నికలకు ఎందుకు పోవడంలేదో ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. జల్‌పల్లి మున్సిపాలిటీలో మంగళవారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై 380 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వతీరుపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజలకు ఎన్నో హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేక ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందనీ ఈ నేపథ్యంలో ప్రజల్లోకి వెళ్లే ధైర్యం లేకనే స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తున్నదని ఆమె ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరా దేవి, జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రామ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ అబ్దుల్లా సాది, మాజీ వైస్‌ఛైర్‌పర్సన్ ఫర్హానా నాజ్, పలువురు మాజీ కార్పొరేటర్లు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, ఎంఐఎం, బిఆర్ఎస్‌లకు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో బ్యాంకు ఖాతా కేసు.. జగిత్యాల జిల్లావాసికి జైలు
### సిఎంఒ ద్వారా ప్రత్యేకశ్రద్ధకు చిన్నారెడ్డి హామీ


ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న మల్లారపు అంజయ్య

**హైదరాబాద్ (బేగంపేట) మే 13, ప్రభాతవార్త:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) దేశంలోని దుబాయ్‌కి బతుకుదెరువు కోసం వెళ్లిన జగిత్యాల జిల్లా వాసి ఒకరు తన బ్యాంకు ఖాతాను ఇతరులు దుర్వినియోగం చేసిన కేసులో జైలుపాలైన సంఘటన ఇటీవల జరిగింది. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు మధుకర్(27) అనే యువ కుడు ఎవరో తన బ్యాంకు ఖాతాను దుర్వినియోగం చేసి లావాదేవీలు జర పడంతో అజ్మాన్‌లోని కోర్టు అతనిపై ప్రయాణ నిషేధం విధించింది. దీంతో మధుకర్ తల్లి దండ్రులు మల్లవ్వ, అంజయ్య మంగళవారం బేగంపేట లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందేలా ఒక వినతిపత్రం చిన్నారెడ్డికి అందజేసారు. ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచన మేరకు ప్రజాభవన్‌కు చేరుకున్న వారికి ఎన్నారై అడ్వైజరీ వైస్‌ఛైర్మన్ మంద భీమ్‌రెడ్డి సహకరించారు. సిఎంఒ ద్వారా ప్రత్యేక శ్రద్ధతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ చిన్నారెడ్డి హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశంలో జైలు పాలైన మధుకర్‌కు కాన్సులర్ (దౌత్య)సహాయంతోపాటు న్యాయవాదిని సమకూర్చి ఉచిత న్యాయసహాయం అందించి ఇండియాకు రప్పించాలని వారు అభ్యర్థించారు. న్యూఢిల్లీలోని భారత విదేశాంగ శాఖతో, దుబాయ్‌లోని భారత రాయబార కార్యాలయంలో సమన్వయంచేసి తన కుమారుడిని ఆదుకోవాలని వారు అందించిన లిఖితపూర్వక ఫిర్యాదులో సిఎంను కోరారు. బాధితులు అందించిన వినతిపత్రం కాపీని తెలంగాణ స్టేట్‌లీగల్ సర్వీసెస్ అథారిటీ (న్యాయ సేవాధికారసంస్థ)కు కూడా పంపారు.

**ప్రజావాణికి అందిన దరఖాస్తులు 287**

ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 287 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 94, విద్యుత్ శాఖకు సంబంధించి 22, రెవెన్యూ శాఖకు సంబంధించి 61, మున్సిపల్ శాఖకు సంబంధించి 18, ప్రవాసీ ప్రజావాణికి 2, ఇందిరమ్మ ఇళ్ల కోసం 50 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 40 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవ రాజన్ దరఖాస్తులు స్వీకరించి, ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

# సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన సేవలు
### విద్యార్థుల ఖాతాల్లోకి కాస్మొటిక్ చార్జీలు
### చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ సాంఘిక, గిరిజన, మైనార్టీ రెసిడెన్షియల్ వసతి గృహాల్లో మెరుగైన సేవలు అందించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె.రామకృష్ణరావు ఆదేశించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, ఇతర మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆ మేరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడా నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్ యూనిఫామ్స్, బెడ్ షీట్లు కార్పెట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లకు సరఫరా చేసే నిత్యావసర వస్తువులు, సరుకుల నాణ్యత విషయంలో రాజీపడొద్దని తేల్చిచెప్పారు. అందుకు తదనుగుణంగా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలి పేర్కొన్నారు. ప్రధానంగా సంక్షేమ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీల చెల్లింపులను త్వరితగతిన విడుదల చేయాలని తెలిపారు. అందుకు అనుగుణంగా కాస్మొటిక్ చార్జీలకు సంబంధించిన సొమ్మును నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్లో జమ చేసేందుకు తగు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని చెప్పారు.

# జూబ్లీహిల్స్‌లో హీరో బెల్లంకొండ శ్రీనివాస్ హల్‌చల్

**హైదరాబాద్ (పంజగుట్ట), మే 13, ప్రభాతవార్త:** సెలబ్రిటీలు అయితే ఏమయినా చేయవచ్చు.. తమను అడిగేవారు లేరనే ధీమాతో ఎలాగైనా ప్రవర్తించవచ్చని కొందరు అనుకుంటూ అభాసుపాలవుతుంటారు. ఈ కోవలోనే సినీహీరో బెల్లంకొండ శ్రీనివాస్ దురుసుగా ప్రవర్తించి అభాసుపాలయ్యాడు. మంగళవారం బెల్లంకొండ శ్రీనివాస్ జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలో తానే స్వయంగా కారు నడుపుకుంటూ వేగంగా రాంగ్‌రూట్‌లో రాసాగాడు. ఇది గమనించి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎదురుగా వచ్చి ఇదేమిటని అడగడంతో కానిస్టేబుల్‌పైకి కూడా కారు దూసుకువచ్చే ప్రయత్నం జరిగింది. వెంటనే తేరుకున్న కానిస్టేబుల్ బెల్లంకొండను ఆపి ఇదేమిటని ప్రశ్నించగా హీరో మొదట దబాయించాడు. తర్వాత కానిస్టేబుల్ గట్టిగా మాట్లాడడంతో అక్కడ నుంచి కారులో జారుకున్నాడు. ఈ దృశ్యాలు రోడ్డు మీద ప్రయాణించేవారు చిత్రీకరిస్తుండడంతో శ్రీనివాస్ అక్కడనుండి వెళ్లిపోయాడు.

# రాష్ట్రంలో బీర్లకు పెరిగిన డిమాండ్
### గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రెట్టింపైన అమ్మకాలు
### కొరతతో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న ఎక్సైజ్‌శాఖ

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండలు మండిపోతుండటంతో మందుబాబులు చల్లని బీర్లను ఆశ్రయిస్తున్నారు.దీంతో బీర్లకు భారీ డిమాండ్ ఏర్పడటంతో వైన్ షాపుల్లో చల్లని బీర్లు దొరకడం గగనమైంది.గత ఏడాదితో పోలిస్తే ఈసారి బీర్ల అమ్మకాలు రెట్టింపు అయ్యాయని ఎక్సైజ్ శాఖ తెలిపింది.హైదరాబాద్,రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల్లో చల్లటి బీర్లకు కొరత ఏర్పడింది.ఏప్రిల్ నెలలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ.3,272.32 కోట్ల ఆదాయం సమకూరింది.గత కొద్ది రోజులుగా ఎండలు మండిపోతున్నాయి.వేసవి తాపానికి జనాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.వేడి నుంచి ఉపశమన పొందేందుకు కొంత మంది చల్లని ప్రదేశాలు, పానీయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇక మందుబాబులయితే.. మండే ఎండల నుంచి తప్పించుకోవడం కోసం చల్లని బీర్లు తాగి చిల్లవుతున్నారు.మిగతా కాలలతో పోలిస్తే.. వేసవిలో బీర్ల వినియోగం అధికంగా ఉంటుంది.ప్రతి ఏటా బీర్లకు డిమాండ్ పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఇక తాజాగా తెలంగాణలో చల్లని బీర్లకు భారీ డిమాండ్ ఏర్పడటంతో.. వైన్ షాపుల్లో సహా..మార్టుల్లో చల్లని బీర్లు దొరకని పరిస్థితి నెలకొంది. మండే ఎండల నుంచి తప్పించుకోవడం కోసం.. మందు బాబులు చల్లని బీర్లను ఆశ్రయిస్తున్నారు.దీంతో గత రెండు నెలలుగా రాష్ట్రంలో బీర్ల అమ్మకాలు అనూహ్యంగా ఎరిగాయి. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈసంవత్సరం బీర్ల అమ్మకాలు రెట్టింపైనట్లు తెలంగాణ ఎక్సైజ్ శాఖ తెలిపింది.సాధారణంగా విస్కీ, బ్రాందీ వంటి లిక్కర్‌ను సేవించే వాళ్ల సైతం ఈ వేసవిలో చిల్ అయ్యేందుకు చల్లటి బీర్లను ఆశ్రయిస్తున్నారని అధికారులు తెలిపారు. దీంతో వీటికి ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో వైన్‌షాపులు సహా మార్టుల్లో చల్లని బీర్లు దొరకని పరిస్థితి నెలకొందంటున్నారు.వేసవి తాపం కారణంగా మందుబాబులు ఎక్కువగా బీర్లకే ఓటేస్తుండటంతో..హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో చల్లటి బీర్లకు కొరత ఏర్పడుతోంది. సాధారణ రోజుల్లో రోజుకు పది నుంచి పదిహేను కాటన్ల బీర్లను మాత్రమే రిఫ్రిజిరేటర్లలో పెట్టేవారు. ప్రస్తుత డిమాండ్ నేపథ్యంలో రోజుకు 30 నుంచి 40 కేసుల బీర్లను రిఫ్రిజిరేటర్లలో నిల్వ చేయాల్సి వస్తోంది అంటున్నారు మద్యం షాపు యజమానులకైనా సరే చిల్డ్ బీరు దొరకడం కష్టమవుతోంది.తెలంగాణ వ్యాప్తంగా ఏప్రిల్‌లో లిక్కర్ అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ.3,272.32 కోట్ల ఆదాయం సమకూరింది.ఈ మొత్తంలో కేవలం గ్రేటర్ జిల్లాల నుంచే రూ.1160 కోట్లకుపైగా ఆదాయం సమకూరడం గమనార్హం. ఈ లెక్కన చూస్తే.. రాష్ట్రంలో మందు బాబులు ఏరేంజ్‌లో తాగుతున్నారో అర్థం అవుతుంది.అదికాక ప్రస్తుతం రాష్ట్రంలో పెళ్లిళ్ల సీజన్ కూడా కొనసాగుతోంది.వివాహ వేడుకలు, రిసెప్షన్ల వంటి శుభకార్యాల్లో బీర్ల వినియోగం భారీగా పెరిగింది.

**ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న ఎక్సైజ్‌శాఖ :** రాష్ట్రంలో బీర్లకు డిమాండ్ పెరిగి కొరత ఏర్పడటంతో ప్రత్యామ్నాయ మార్గాలు ఎక్సైజ్‌శాఖ అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా బ్రీవరీలకు మూడో షిప్ట్‌కు అనుమతి ఇచ్చి ఉత్పత్తిని పెంచడం లేదా డిమాండ్ అధికంగా ఉండే బ్రాండ్లను కర్ణాటక, గోవా, తమిళనాడు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడం లాంటి చర్యలను ఎక్సైజ్ శాఖ చేపడుతోంది.

**ముందస్తు చర్యలకు ఆబ్కారీ శాఖ కసరత్తు**

బీరు ప్రియులు ఎక్కువగా ఇష్టపడే బ్రాండ్‌లలో ప్రధానంగా బడ్‌వైజర్, నాక్‌ఔట్, రాయల్ ఛాలెంజ్, కింగ్‌ఫిషర్, కార్లస్బర్గ్, హైవార్డ్, టుబర్గ్, కరోనా తదితర రకాలు ఎక్కువ అమ్ముడు పోతుంటాయి.రాష్ట్రంలో ఆరు బ్రీవరీ కంపెనీలు ఉన్నాయి. వీటి ద్వారా రోజుకు రెండు లక్షలు మేర బీర్లు ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఉంది.

**గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల వాటా ఎక్కువ**

ప్రతి సంవత్సరం బీర్ల విక్రయింలో గ్రేటర్ హైదరాబాద్‌లోని షాపులే ముందంజలో ఉన్నాయి. 2018- 19 ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 498.69 లక్షల కేసుల బీర్లు అమ్ముడు పోగా 2019- 20 సంవత్సరంలో 492.26 లక్షల కేసులు, 2020- 21 సంవత్సరంలో 273.28 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. 2021-22 సంవత్సరం ఒక్క ఏప్రిల్ నెలలో బీర్లు 26,12,694 కేసులు అమ్ముడుపోయాయని ఎక్సైజ్ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 2022,23 సంవత్సరం జనవరి టు మార్చి నెల మధ్య 1,01,03,633 బీరు కేసులు అమ్ముడు కాగా, ఇక, ఏప్రిల్ టు జూన్ నెలలో 1,54,76,602 బీరు కేసులు, జూలై టు సెప్టెంబర్‌ల మధ్య 99,03,949 కేసులు, అక్టోబం నుంచి డిసెంబర్ నెలాఖరు నాటికి 1,03,45,925 బీరు కేసులు అమ్ముడయ్యాయి.

# బిసి కులాలపై 31లోగా అభ్యంతరాలు
### బిసి కమిషన్ వెల్లడి

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** బీసీ జాబితా నుంచి 2014లో తొలగించిన 26 కులాలను తిరిగి చేర్చాలనే అంశంపై, పలు కులాల పేర్ల మార్పుపై అభ్యంతరాలను ఈ నెల 31లోగా సమర్పించాలని రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో కమిషన్ సభ్యులతో చర్చించి, పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. పిచ్చకుంట్ల, దొమ్మర, వీరముష్టి, బుడబుకల, తమ్మలి, కుమ్మర, రజక, మేర కులాల పేర్ల మార్పుపై ప్రభుత్వానికి నివేదికను సమర్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కాగా 2014లో తెలంగాణ బీసీ జాబితాను రూపొందించే క్రమంలో 26 కులాలను తొలగించారు. వాటజాబితాలో చేర్చే అంశంపై బహిరంగ విచారణతోపాటు వినతులు, అభ్యంతరాలు స్వీకరించాలని కమిషన్ నిర్ణయించింది. ఇందుకు గాను ఈ నెల 15న నోటిఫికేషన్ జారీ చేయాలని, జూన్ 9వ తేదీ,10వ తేదీ,11వ తేదీన బహిరంగ విచారణ జరపనుంది. అలాగే ఈ నెలాఖరు 31 నుంచి జూన్ 13వరకు వినతులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో నీల వెంకటేష్ తదితరులు

# లక్షా 60 వేల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి
### ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 13, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న లక్షా 63వేల బిసి, ఎస్సీ, ఎస్టీ బ్యాగ్‌లాగ్ పోస్టుల భర్తీలో జాప్యం విడనాడాలని, అలాగే వివిధ శాఖల్లో రెండు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను, టీచర్‌పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వాలు నోటిఫికేషన్‌లు విడుదల చేయాలని రాజ్యసభసభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. 8 రోజుల్లో ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోతే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను నియోజక వర్గాల్లో తిరగనీయకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఎపిలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశామని, ఆయన పూర్తిగా స్పందించారని చెప్పారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, ఎపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దశాబ్ద కాలంలో గ్రూప్-1 స్థాయి, గ్రూప్-2 పోస్టులలో ఎంత మంది రిటైర్ అయ్యారో, ఎంతమందికి ప్రమోషన్‌లో ఇచ్చారో లెక్కించి నిరుద్యోగులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిసి నాయకులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, 1998 డిఎస్సీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, సంజీవ్, భైరవ కోన, బాబాయ్య తదితరులు పాల్గొన్నారు.

14-5pg10.qxd:14-5pg10.qxd 01/01/01 6:53 AM Page 1





# వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు జట్టును ప్రకటించిన ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** లార్డ్స్‌లో వచ్చే నెలలో జరగనున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ కోసం ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్లేయర్లను ప్రకటించింది. ఈ టీమ్‌లో బ్యాటర్ సామ్ కోన్స్‌టాస్‌కు స్థానం కల్పించారు. స్పిన్నర్ మాట్ కుహనేమాన్, సౌత్ ఆస్ట్రేలియా స్పీడ్ బౌలర్ బ్రెండన్ డగెట్ కూడా ట్రావెల్ రిజర్వ్ ప్లేయర్ల జాబితాలో ఉన్నారు. మొత్తం 16 మంది సభ్యులు ఉన్న బృందాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా మంగళవారం ప్రకటించింది. లార్డ్స్‌లో జరగనున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లో సౌతాఫ్రికాతో ఆస్ట్రేలియా తలపడుతుంది. ఆ మ్యాచ్ ముగిసిన తర్వాత వెస్టిండీస్ టూర్‌కు ఆసీస్ వెళ్తుంది. అక్కడ జూన్, జూలై నెలల్లో మూడు టెస్టుల మ్యాచ్‌ల సిరీస్ ఉంటుంది. ఆస్ట్రేలియా జట్టుకు ప్యాట్ కమ్మిన్స్ కెప్టెన్‌గా మళ్లీ బాధ్యతలు చేపట్టనున్నాడు. శ్రీలంకతో జరిగిన టూరులో కెప్టెన్సీ నుంచి దూరంగా ఉన్న అతను ఇప్పుడు మళ్లీ ఆ రోల్ పోషించనున్నాడు.

తోటి టెస్టు క్రికెటర్లు జోష్ హేజిల్‌వుడ్, కెమరూన్ గ్రీన్ కూడా మళ్లీ జట్టులో కలవనున్నారు. అయితే తుది జట్టులో స్థానం కోసం గ్రీన్, బూ వెబ్‌స్టర్ మధ్య పోటీ ఉండే అవకాశం ఉన్నది. ప్రస్తుతం హేజిల్‌వుడ్‌కు భుజం నొప్పి ఉన్నా అతను ఫైనల్ వరకు కోలుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా జూన్ 11వ తేదీన టెస్ట్ చాంపియన్షిప్ ఫైనల్ ప్రారంభంకానున్నది.



# ప్రో హాకీ లీగ్‌కు భారత్ మహిళల జట్టు ఖరారు

## కెప్టెన్‌గా సలీమా టెటె

**న్యూఢిల్లీ:** ప్రో హాకీ లీగ్ చివరి అంచె టోర్నమెంట్‌లో పాల్గొనే భారత్ మహిళల జట్టు ఖరారైంది. 24 మంది సభ్యులతో భారత్ జట్టునుప్రకటించారు. ఈటీమ్‌కు జార్ఖండ్‌కు చెందిన మిడ్ ఫీల్డర్ సలీమా టెటె సారథ్యం వహిస్తుంది. పంజాబ్‌కు చెందిన ఫార్వర్డ్ నవ్‌నీత్ కౌర్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ప్రో హాకీ లీగ్ చివరి అంచె మ్యాచ్‌లు యూరోప్‌లోని జర్మనీ, బ్రిటన్, బెల్జియం దేశాల్లో జూన్ 14నుండి 29వరకూ జరుగుతాయి. ఈ టోర్నీలో భారత్ జట్టుమొత్తం 8మ్యాచ్‌లు ఆడుతుంది. భారత్‌జట్టు వరుసగా జూన్14, 15 తేదీల్లో లండన్‌లో ఆస్ట్రేలియాతోను, 17, 18వ తేదీల్లో లండన్‌లో అర్జెంటీనాతో, 21, 22వ తేదీల్లో ఆంట్‌వర్ప్‌లో బెల్జి యంతో, 28, 29 తేదీల్లో బెర్లిన్‌లో చైనా జట్టుతో పోటీపడనుంది. మొత్తం 9జట్లు పోటీపడుతున్న ప్రోహాకీ లీగ్‌లో భారత్ ఇప్పటి వరకూ 8మ్యాచ్‌లు పూర్తిచేసుకుంది. ఇందులో2మ్యాచ్‌ల్లో గెలిచి, మరో 2మ్యాచ్‌లను డ్రా చేసుకోగా, మిగిలిన 4మ్యాచ్‌ల్లో ఓటమి చెందింది. మొత్తం తొమ్మిది పాయింట్లతో భారత్ 6వ స్థానంలో ఉంది. టోర్నీ ముగిశాక చివరిదైన తొమ్మిదో స్థానంలో నిలిచిన జట్టు వచ్చే సీజన్‌లో ప్రో లీగ్ నుండి బయటకు వచ్చి నేషన్స్ కప్‌లో ఆడాల్సి ఉంటుంది. ప్రో లీగ్ విజేత జట్టు తదుపరి ప్రపంచ కప్ టోర్నీకి నేరుగా అర్హత సాధిస్తుంది. భారత్ మహిళల హాకీ జట్టులో సలీమా టెటె (కెప్టెన్), నవ్‌నీత్ కౌర్ (వైస్ కెప్టెన్), సవిత, బిచ్చూదేవి (గోల్ కీపర్లు), సుశీలా చాను, జ్యోతి సుమన్ దేవి, జ్యోతి సింగ్, ఇషిక చౌదరి, జ్యోతి ఛత్రి (డిఫెండర్లు), వైష్ణవి విఠల్ ఫాడ్కే, సుజాత కుజూర్, మనీశా చౌహాన్, నేహా, లాల్‌రెమ్‌సియామి, షర్మిలా దేవి, సునెలితా టొప్పో, మహిమా టెటె (మిడ్ ఫీల్డర్లు), దీపిక, దీపిక సొరెంగ్, బల్జీత్ కౌర్, రుతుజా, బ్యూటీ డుంగ్‌డుంగ్, సాక్షి రాణా (ఫార్వర్డ్లు).





# జూనియర్ నేషనల్స్‌లో.. మెరిసిన తెలంగాణ సెయిలర్స్

## 4 స్వర్ణాలు, రజతం, కాంస్యం

**న్యూఢిల్లీ:** జూనియర్ డబుల్ హ్యాండ్ నేషనల్స్‌లో తెలంగాణకు చెందిన నావికులు విజేతలుగా నిలిచారు. హైదరాబాద్ సెయిలర్స్ కొమరవెల్లి లాహిరి, తనుజా కామేశ్వర్, శ్రావణ్ కత్రావత్, బన్నీ బొంగూర్ రిజ్వాన్ మొహమ్మద్, రవి కుమార్ అద్భుతమైన ప్రదర్శనతో వారి ఔన్నత్యాన్ని మరోసారి గుర్తు చేశారు. దీంతో జాతీయ జూనియర్ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ సెయిలర్స్ నాలుగు స్వర్ణ పతకాలు సహా మొత్తం ఆరు పతకాలతో సత్తా చాటారు. ముంబైలోని మార్వేలో జరిగిన ఈ టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన లాహిరి అండర్ 16 సబ్ జూనియర్ విభాగంలో పసిడి గెలిచింది. అలాగే తెలంగాణకు చెందిన తనూజ, శ్రవణ్ జూనియర్ డబుల్ హ్యాండర్ విభాగాల్లో విజయాలు సాధించారు. అండర్ 15 విభాగంలో బొంగూర్ బన్నీకి పసిడి, రిజ్వాన్ మహ్మద్ రజతం, రవికుమార్ కాంస్యం గెలిచారు. లాహిరి 9 రేసుల్లో అద్భుతమైన రెగట్టాను 4 విజయాలతో మరియు రెండు రెండవ స్థానాలతో 19 పెనాల్టీ పాయింట్లతో 13 పాయింట్ల తిరుగులేని ఆధిక్యంతో 2025 జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే తనుజా, శ్రావణ్ చివరి రోజున రెండు విజయాలతో జూనియర్ డబుల్ హ్యాండర్‌ను గెలుచుకున్నారు. ఇక ఒమన్ మరియు స్లోవేనియాలో జరిగే ఆసియన్స్ మరియు వరల్డ్స్ కు సిద్ధమవుతున్న టాప్ సీడ్‌గా నిలిచిన తమిళనాడుకు చెందిన శ్రేయ కృష్ణ దురదృష్టవశాత్తు రెండు రేసుల్లో అనర్హత ఎదుర్కొని 5వ స్థానానికి పడిపోయింది.


# టీమిండియాలో యంగ్‌స్టర్లు

## ఎలెవెన్‌లో పెద్ద మార్పులు

## భారత్ టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త అధ్యయనం



**న్యూఢిల్లీ:** ఒకరు హిట్ మ్యాన్.. మరొకరు రన్‌మెషిన్.. అయితే ఉన్నట్టుండి రోజుల వ్యవధిలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఇద్దరూ లాంగ్ ఫార్మాట్‌కి వీడ్కోలు పలికారు. గతేడాది టీ20 ప్రపంచకప్ సాధించాక ముందుగా కోహ్లీ, ఆ తర్వాత రోహిత్ పొట్టి ఫార్మాట్‌కి ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించారు. టెస్ట్ క్రికెట్‌లోనూ వీళ్లిద్దరూ దాదాపు ఒకే సమయంలో వీడ్కోలు పలికారు. దీంతో టీమిండియాలో యూత్ కీలక పాత్ర వహించనున్నారు. వచ్చే నెల 20 నుంచి ఇంగ్లండ్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభంకానుంది. ఇంగ్లండ్ సిరీస్‌లో సిరీస్‌లో ఈ ద్వయం లేని లోటు ఏ ఆటగాళ్లతో భర్తీ చేస్తారనే చర్చ మొదలైంది. వీరిద్దరూ గుడ్‌బై చెప్పిన తర్వాత, భారత్ జట్టు ప్లేయింగ్ ఎలెవెన్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకున్నాయి. యషస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రేలి రాహుల్ వంటి యువ ఆటగాళ్లు కీలక పాత్ర పోషించనున్నారు. బౌలింగ్‌లో బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్, జడేజా వంటి ఆటగాళ్లు భారత్‌కు విజయానికి దారి చూపనున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియాలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఇటీవలి ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలు, మూడు అర్ధ శతకాలు సాధించిన జైస్వాల్ ఓపెనర్‌గా దాదాపుగా ఖాయం. అలాగే కెఎల్ రాహుల్ ఆస్ట్రేలియాలోని పర్థ్ టెస్ట్‌లో జైస్వాల్‌తో కలిసి 201 పరుగుల భాగస్వామ్యం అందించి జట్టుకు విజయ బాట పట్టించాడు. ఇంగ్లాండ్‌లో సెంచరీ చేసిన అనుభవం కూడా ఉంది. శుభ్‌మన్ గిల్ నంబర్ 3 స్థానం కోసం ఉత్తమ ఎంపికగా భావిస్తున్నారు. కెప్టెన్‌గా అవకాశం రావొచ్చని అంచనా. గబ్బా టెస్ట్‌లో చేసిన 91 పరుగులు ఇప్పటికీ గుర్తుంటాయి. ఇక ఇంగ్లాండ్‌లో ఎక్కువ అనుభవం ఉన్న అజింక్య రహానే లేదా, ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత ప్రదర్శన చేసిన కరుణ్ నాయర్‌కి అవకాశం ఉండొచ్చు. వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఇంగ్లాండ్‌లో రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు చేసిన అనుభవం ఉన్న పంత్, లోయర్ మిడిల్ ఆర్డర్‌లో కీలకంగా మారతాడు. బౌలింగ్ ఎంపికల విషయానికి వస్తే టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా కూడా ఆడగల యువ ఆటగాడు నితీష్ కుమార్ మధ్య మాద్యం పేస్‌తో ఇంగ్లాండ్‌లో ప్రధాన ఆయుధంగా మారొచ్చు. ఇంగ్లాండ్‌లో సెంచరీ చేయడం, మంచి బ్యాటింగ్ నైపుణ్యం ఉండటం వల్ల రవీంద్ర జడేజా కీలక పాత్ర పోషించవచ్చు. బౌలింగ్‌లో తన సగటు మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. వికెట్లు తీయగల శక్తి ఉన్న ప్రసిద్ధ్ క్రిష్ణ ఈసారి విదేశీ టెస్ట్ సిరీస్‌లో ఔట్‌స్టాండింగ్ ప్రదర్శన ఇవ్వవచ్చు. మహ్మద్ సిరాజ్ 2021లో ఇంగ్లాండ్‌లో 23 వికెట్లు తీయడంతో తన ప్రభావాన్ని ఇప్పటికే చూపించాడు. లైన్, లెంగ్త్ కంట్రోల్‌తో పనిచేసే ఓ హార్డ్ వర్కింగ్ బౌలర్. ఆరోగ్యంగా ఉంటే జస్‌ప్రీత్ బుమ్రా అనేది టీమ్‌కు బ్రహ్మాస్త్రం. స్వింగ్, సీమ్‌తో ఎవరినైనా కష్టపెడగల శక్తి ఉన్న ప్రధాన బౌలర్. ఇటీవల ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌కు వ్యతిరేకంగా మంచి లైన్, లెంగ్త్‌తో ప్రభావం చూపించిన ఆకాశ్ దీప్, మరో అవకాశం కోసం సిద్ధంగా ఉన్నాడు. ఈ జట్టుతో భారత్ టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతోంది.





# ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో రెండో రౌండ్‌లోనే భారత్ ఔట్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత ప్రచారం ముగిసింది. చికాగోలో మంగళవారం జరిగిన ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన ఆటగాళ్ళు రెండవ రౌండ్‌లో వారి వారి సింగిల్స్ మ్యాచ్‌లలో ఓడిపోయారు. మహిళల సింగిల్స్‌లో ఏకైక భారత క్రీడాకారిణి అనాహత్ సింగ్ 1-3 తేడాతో ఈజిప్టుకు చెందిన ఫైరౌజ్ అబోయెల్ఖైర్ చేతిలో ఓడిపోయింది. రెండవ గేమ్ చివరిలో అనాహత్ స్కోర్‌లను సమం చేయగలిగింది కానీ చివరికి రాత్రి 28 నిమిషాల పాటు జరిగిన రెండవ రౌండ్ మ్యాచ్‌లో 7-11, 11-8, 4-11, 31-1 తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. ప్రపంచ ర్యాంక్‌లో 62వ స్థానంలో ఉన్న 17 ఏళ్ల అనాహత్ అంతకుముందు ప్రపంచ 28వ ర్యాంకర్, అమెరికన్ మెరీనా స్టెఫానోనిని తొలి రౌండ్‌లో ఓడించింది. ఇక పురుషుల సింగిల్స్‌లో అభయ్ సింగ్, వీర్ చోత్రాని మరియు రమిత్ టాండన్ కూడా తమ రెండో రౌండ్ మ్యాచ్‌లలో ఓడిపోయి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించారు. సింగ్ ప్రపంచ 13వ ర్యాంకర్, ఈజిప్ట్‌కు చెందిన యూసఫ్ ఇబ్రహీంకు సరితూగలేకపోయాడు, 0-3 (6-11, 6-11, 9-11) తేడాతో ఓడిపోయాడు, అయితే చోత్రాని ఈజిప్ట్‌కు చెందిన టాప్ సీడ్ అలీ ఫరాగ్ చేతిలో 1-3 (11-7, 7-11, 3-11, 10-12) తేడాతో ఓడిపోయాడు. కాగా ఇంగ్లాండ్‌కు చెందిన ఎనిమిదో సీడ్ మార్వాన్ ఎల్షోర్బాగీ చేతిలో 2-3 (9-11, 7-11, 11-5, 11-8, 8-11) తేడాతో ఓడిపోవడంతో టాండన్ గెలుపొందింది. రెండవ రౌండ్ ఫలితాలకు సంబంధించి పురుషుల విభాగంలో అలీ ఫరాగ్ (ఈజీ) బిటి వీర్ చోత్రాణి 7-11, 11-7, 11-3, 12-10, మార్వాన్ ఎల్‌షోర్‌బాగీ (ఇంగ్లండ్) బిటి రమిత్ టాండన్ 11-9, 11-7, 5-11, 8-11, 11-8, యూసఫ్ ఇబ్రహీం (ఈజీ) బిటి అభయ్ సింగ్ 11-6, 11-6, 11-9, మహిళల విభాగంలో ఫైరోజ్ అబోల్‌ఖైర్ (ఈజీ) బిటి అనాహత్ సింగ్ 11-7, 8-11, 11-4, 11-3తో ఓటమి చెందారు.

# వాణిజ్యం

# సెన్సెక్స్, నిఫ్టీలకు భారీ నష్టాలు

**ముంబై, మే 13:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో నిన్న దూసుకెళ్లిన మన సూచీలు.. నేడు భారీ నష్టాలు చవిచూశాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం. ముఖ్యంగా అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1300 పాయింట్ల మేర నష్ట పోగా.. నిఫ్టీ 24,600 స్థాయి దిగువకు చేరింది. సెన్సెక్స్ 82,249.60 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,043.69 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచి చివరికి 1281.68 పాయింట్ల నష్టంతో 81,148.22 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 346.35 పాయింట్ల నష్టంతో 24,578.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.33గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. నాలుగేళ్లలో ఎన్నడూ లేని రీతిలో నిన్న సెన్సెక్స్, నిఫ్టీ దూసుకెళ్లాయి. కానీ, ఎఫ్ఐఐ, డీఐఐలు కలిపి కొనుగోలు చేసింది రూ.2694 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లు మాత్రమే. రిటైల్, హెచ్‌ఎన్ఐల కొనుగోళ్లు జరిపారు. ఈ నేపథ్యంలో నేడు గరిష్ఠాల వద్ద ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది. అమెరికాచైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయంగా పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. కానీ మన మార్కెట్‌కు నెగెటివ్‌గా మారింది. ఆ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగితే భారత్‌కు పరోక్షంగా లాభమన్న అంచనాలు ఇన్నాళ్లు ఉన్నాయి. తాజా పరిణామాలు కొంతమేర దాన్ని నీరుగార్చాయి. భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ 65 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతోంది. చమురు దిగుమ



తులపై ఆధారపడే మన దేశానికి ఇది ప్రతికూల అంశం కావడం కూడా సూచీల నష్టాలకు మరో కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు క్షీణించడంలో భూమిక పోషించాయి. ఐటీ స్టాక్స్‌లోనూ లాభాల స్వీకరణతో టీసీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి.

# ఆపిల్ యూజర్లకు కేంద్రం వార్నింగ్


**వాషింగ్టన్, మే 13:** ఆపిల్ ఐఒఎస్, ఐప్యాడ్ ఒఎస్ సాఫ్ట్‌వేర్లలో అనేక లోపాల గురించి భారత ప్రభుత్వం వినియోగదారులకు హెచ్చరించింది. ఈ లోపాలను ఉపయోగించుకుని సున్నితమైన యూజర్ డేటాను సైబర్ నేరస్థులు యాక్సెస్ చేసే వీలుందని, దాంతో పాటు వారి డివైజ్‌లను పూర్తిగా నిరుపయోగంగా మార్చే అవకాశం ఉందని తెలిపింది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్‌టి-ఇన్) ఈ మేరకు ఆపిల్ డివైజ్ యూజర్లకు హై-ఇంటెన్సిటీ హెచ్చరికలు జారీచేసింది. పాత, కొత్త మోడళ్లతో సహా వివిధ ఆపిల్ పరికరాలపై ఈ లోపాలు ప్రభావం చూపుతాయని సిఇఆర్‌టి-ఇన్ తెలిపింది. ఐఒఎస్ 18.3కు ముందు వెర్షన్లతో పనిచేసే ఐఫోన్లు, మోడల్‌ను బట్టి 17.7.3 లేదా 18.3 కంటే ముందు ఐప్యాడ్ ఒఎస్ వెర్షన్లతో పనిచేసే ఐప్యాడ్లపై ఈ ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఆపిల్ అంతర్గత మెసేజింగ్ ఫ్రేమ్‌వర్క్‌లో కీలకమైన డార్విన్ నోటిఫికేషన్ సిస్టమ్‌లో ప్రధాన లోపాన్ని ఒకటి గుర్తించినట్లు తెలిపింది. దాని ప్రకారం ప్రత్యేక అనుమతులు లేకపోయినా ఏదైనా అప్లికేషన్ సిస్టమ్ స్థాయి నోటిఫికేషన్లను పంపేందుకు అది



అనుమతిస్తుంది. దీన్ని దుర్వినియోగం చేసే డివైజ్ క్రాష్ అయ్యే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ లోపాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని సిఇఆర్‌టి-ఇన్ హెచ్చరించింది. హ్యాకర్లు వ్యక్తిగత, ఆర్థిక సమాచారంతో సహా గోప్యమైన డేటాను దొంగిలంచే అవకాశం ఉంది. ఇంటర్నెల్ భద్రతా యంత్రాంగాలను ఇది కట్టడి చేయవచ్చు. ఈసమస్యను పరిష్కారంగా ఆపిల్ లోపాలను సరిదిద్దడానికి సెక్యూరిటీ అప్‌డేట్లను విడుదల చేసింది. యూజర్లందరూ తమ డివైజ్‌లను వెంటనే లేటెస్ట్ వెర్షన్‌కు అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. లేటెస్ట్‌గా అందుబాటులో ఉన్న ఐఒఎస్, ఐప్యాడ్ ఒఎస్ వెర్షన్‌కు అప్‌డేట్ అవ్వాలని తెలిపింది.

# త్వరలో హైపర్‌లూప్ రైలు..

**ముంబై, మే 13:** భారతదేశంలో మొట్ట మొదటి హైపర్‌లూప్ ప్రాజెక్ట్ ముంబై - పూణే మధ్య ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ దూరం 34 గంటల్లో చేరుకుంటుంది. అయితే హైపర్‌లూప్ ద్వారా ఈ ప్రయాణం కేవలం 25 నిమిషాల్లో పూర్తవు తుంది. నివేదిక ప్రకారం, 24 నుండి 28 మంది ప్రయాణికులు ఒక పాడ్‌లో కూర్చోవచ్చు. హార్డ్ హైపర్ లూప్ మొదటి విజయవంతమైన పరీక్ష 2019లో జరిగింది. హైపర్‌లూప్ అనేది ఒక హైస్పీడ్ రైలు. ఇది ఒక ట్యూబ్‌లోని వాక్యూమ్‌లో నడుస్తుంది. దీని గరిష్ట వేగం గంటకు వెయ్యి కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఇందులో పాడ్‌లు వాక్యూమ్ ట్యూబ్ లోపల అయస్కాంత సాంకేతికతతో నడుస్తాయి. ఈ వ్యవస్థలో శక్తి వినియోగం చాలా తక్కువగా ఉంటుంది. అలాగే ఇది దాదాపు జీరో పోల్యూ షన్‌ను ఉత్పత్తి చేస్తుం ది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం శ్రీలో ఒక వీడియోను షేర్ చేస్తూ, హైపర్ లూప్ ప్రయాణ మార్గాల్లో ఆధునిక మార్పులను ప్రోత్సహించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఐఐటీ మద్రాస్‌కు రెండు సార్లు ఒక్కొక్కరికి ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ఇచ్చామని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి మూడవసారి ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ



హైపర్‌లూప్ ప్రారంభంతో 300 కిలోమీటర్ల ప్రయాణాన్ని కేవలం 30 నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చు అని అన్నారు. స్పానిష్ కంపెనీ గెల్రాస్ హైపర్‌లూప్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. యూరోపియన్ నగరాలను గంటకు 1000 కి.మీ వేగంతో అనుసంధానించడం దీని లక్ష్యం. బెంగళూరుచెన్నై మధ్య హైపర్‌లూప్ రైలును నడపడానికి రైల్వేలు ఒక ప్రణాళికపై పని చేస్తున్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ, ఐఐటీ మద్రాస్ ఈ సాంకేతికతపై పరిశోధనలు చేస్తున్నాయి. ఈ దూరాన్ని కేవలం 30 నుండి 40 నిమిషాల్లోనే అధిగమించవచ్చు.

# పదేళ్ల తర్వాత గూగుల్ లోగో మార్పులు

**న్యూఢిల్లీ, మే 13:** గూగుల్ దాదాపు దశాబ్దకాలం తర్వాత తన ఐకానిక్ లోగోలో మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. గూగుల్ లోగో 'జీ'ను కొత్త డిజైన్‌తో పునరుద్ధరిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు కొత్త లోగో వెర్షన్‌ను ఆవిష్కరించింది. ఇది ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నీలం రంగుల్లో బ్లాక్‌లకు బదులుగా ఒకే రంగులో ఫ్లూయిడ్ గ్రేడియంట్ విధానాన్ని అనుసరించింది. 2015 నుంచి 'జీ' లోగోను కంపెనీ మార్పు చేయలేదు. కొన్నేళ్లుగా ఫ్లాట్‌గా బ్లాక్‌ల్లో రంగులకు బదులుగా జీ లోగో ఇప్పుడు నాలుగు రంగులను మిళితం చేసే గ్రేడియంట్‌ను కలిగి ఉంది. ఇది ఐకాన్‌కు మరింత ఆధునికత, డైనమిక్ రూపాన్ని ఇస్తుంది. అన్ని విభాగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకోవాలనే గూగుల్ ఉద్దేశానికి ఇది ఒక చిహ్నంగా పని చేస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఎఐ జనరేటివ్ అసిస్టెంట్ గూగుల్ జెమిని బ్రాండింగ్‌కు అనుగుణంగా ఈ పరిణామం చోటు చేసుకున్నట్లు తెలిపారు. గూగుల్ సెర్చ్ యాప్ ద్వారా ముందుగా ఐఎవ్‌స్, పిక్సెల్ యూజర్లకు కొత్త జీ లోగో అందుబాటులోకి రానుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. గూగుల్ యాప్ బీటా వెర్షన్ 16.18 ద్వారా కొన్ని ఆండ్రాయిడ్ డివైజ్‌ల్లో కూడా దీన్ని ఉపయోగించనున్నట్లు చెప్పారు. గూగుల్ ఇంకా దీని విడుదల తేదీని తెలియచేయలేదు. అయితే రాబోయే కొన్ని వారాల్లో కొత్త లోగో మరిన్ని డివైజ్‌ల్లో అందుబాటులో ఉంటుందని తెలిసింది.

# అమెరికా వస్తువులపై భారత్ టారిఫ్‌లు!

**వాషింగ్టన్, మే 13:** అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించ నున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థకు వెల్లడించింది. ముఖ్యంగా భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రత్యేకమైన అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి.. దిగుమతి సుంకాలను పెంచను న్నట్లు దీనిలో వెల్లడించింది. అమెరికా విధించిన టారిఫ్‌ల కారణంగా.. 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతు లపై ప్రతికూల ప్రభావం పడనుంది. అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని భారత్ తప్పు పట్టిన విషయం తెలిసిందే. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు. క్రూడ్ స్టీల్ తయారీలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ రంగంపై ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం పడనుంది. ఈనేపథ్యంలో భారత్ ప్రపంచ వాణిజ్యసంస్థ వద్ద ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించడంతో ఇరుదేశాల మధ్య వాణిజ్య ఘర్షణ పెరుగుతోందనడానికి సంకేతంగా నిలిచింది. సరికొత్త వాణిజ్య ఒప్పందానికి న్యూఢిల్లీ వాషింగ్టన్ అత్యంత సమీపంలోకి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటు చేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించేందుకు భారత్ చాలా రాయితీలను ఈ డీల్ ద్వారా ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది.



# స్విగ్గీ, పేటీఎం షేర్లు డౌన్..

**ముంబై, మే 13:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ షేర్లు మంగళవారం క్షీణించాయి. ఆరు నెలల లాకిన్ పీరియడ్ నేటితో ముగిసిన నేపథ్యంలో ఇవి ఒత్తిడికి గురయ్యాయి. దీంతో స్విగ్గీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 7శాతం క్షీణించాయి. మార్కెట్ ప్రారంభంలోనే స్విగ్గీ షేర్లు 5 శాతం నష్టంతో రూ.305 వద్ద ప్రారంభమయ్యాయి. లిస్టింగ్ తర్వాత నమోదైన రూ.617 మార్క్ నుంచి స్విగ్గీ క్రమంగా పతనవుతోంది. ప్రస్తుతం పోస్ట్ లిస్టింగ్ గరిష్ఠ స్థాయి నుంచి సగానికి పైగా కుంగింది. ఉదయం 10:20 గంటల సమయంలో స్విగ్గీ షేర్లు 5.40 శాతం నష్టంతో రూ.303 వద్ద ట్రేడవుతున్నాయి. ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ పేటీఎం మాతృ సంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ షేర్లు నేడు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో ఏకంగా 5 శాతానికి పైగా షేర్లు కుంగాయి. పేటీఎం బ్రాండ్‌పై సేవలందించే వన్97 కమ్యూని కేషన్స్‌లో 4 వాటాను రూ.2,066 కోట్లకు ఆర్థిక సేవల సంస్థ యాంట్ గ్రూప్ విక్రయించనుందని వార్తలు వచ్చిన నేపథ్యంలో షేర్లపై ఒత్తిడి పెరిగింది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో బ్లాక్ డీల్ ద్వారా షేర్లను విక్రయించనుందని తెలుస్తోంది. దీని ఫ్లోర్ ప్రైజ్ రూ.809.75గా నిర్ణయించినట్లు సమాచారం.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14